విషయ సూచిక


పేజీ

1 ... సమాధానములు

2 స్వల్పవ్యవధి ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు .. 120

3. సంతాప ప్రతిపాదనలు

(1) ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు
శ్రీ వి. వెంకటరెడ్డి మృతిపట్ల సంతాపము. . 124

(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ నందివాడ
సత్యనారాయణరావు మృతిపట్ల సంతాపము. .. 124

4 వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన:
-వైద్య విద్యార్థి శ్రీ పి. అనుమృతరెడ్డి బదిలీ
గురించి. .. 125

5. సభా కార్యక్రమము. .. 143

6. 1989-80 మరియు 1980-81 సంవత్సరములకు
అధిక గ్రాంట్లకొరకు అభ్యర్థన. .. 155
(సమర్పించబడినవి).


(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది,
1992.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటరామరెడ్డి |
| | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| | : | శ్రీ కె. కళావెంకటరావు |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : | శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి.వి. రామారావు |
| | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| ఛీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

7· 1990–91 సంవత్సరానికి బడ్జెటు గ్రాంట్లకొరకు
అభ్యర్థన .. 157
అభ్యర్థన నెం· XLI పరిశ్రమలు
అభ్యర్థన నెం· XLII గన్నులు, ఖనిజములు·
అభ్యర్థన నెం· XXIII కార్మిక, ఉపాధి కల్పన·
అభ్యర్థన నెం· XL గ్రామీణ చిన్నపరిశ్రమలు·
(ప్రతిపాదించబడినవి)·
8· సభా సమక్షములో ఉంచిన పత్రములు· 159
9· సభా సమక్షములో ఉంచిన నివేదిక· :
–వెనుకబడిన తరగతుల సంక్షేమసమితి (1989–90)
నివేదిక· .. 160
10· రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు
వచ్చిన విషయము:
"వర్తకులు అక్రమ కొనుగోలు కేంద్రాలను
నెలకొల్పుట వలన అనకాపల్లి బెల్లం మార్కెటుకు
25 కోట్ల రూపాయల నష్టాన్ని గురించి· .. 160
11· సభా కార్యక్రమము· .. 163
12· రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు
వచ్చిన విషయము:
–వర్తకులు అక్రమ కొనుగోలు కేంద్రాలను
నెలకొల్పుట వలన అనకాపల్లి బెల్లం మార్కెటుకు
28 కోట్ల రూపాయల నష్టాన్ని గురించి· .. 163
13· సభా కార్యక్రమము· .. 175
14· 1990–91 సంవత్సరానికి గ్రాంట్లకొరకు అభ్యర్థన: .. 177
(1) అభ్యర్థన నెం· XII పోలీసు పరిపాలన
(2) అభ్యర్థన నెం· XIII జైళ్ల పరిపాలన
(3) అభ్యర్థన నెం· XVI అగ్నిమాపక సేవలు
(4) అభ్యర్థన నెం· XIV స్టేషనరీ, ముద్రణాశాఖ
(5) అభ్యర్థన నెం· X ట్రెజరీ లెక్కల మరియు ఇతర
కోశ సంబంధ సేవలు·
(6) అభ్యర్థన నెం· XVII పింఛనులు
(7) అభ్యర్థన నెం· L ప్రభుత్వోద్యోగులకు ఋణములు
మరియు ఇతర వివిధ ఋణములు·
(8) అభ్యర్థన నెం· III న్యాయపాలన

(కొనసాగుతున్నది)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(రెండవ సమావేశము : ఇరవై ఆరవరోజు)

సోమవారం, ఏప్రిల్ 23, 1990.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### REMOVAL OF BUS SHELTERS IN TWIN CITIES UNDER ROAD WIDENING SCHEME

132-

*454-Q.- Sarvasri T. Purushothama Rao (Varangal), M. Narasimha Reddy (Shyampet), J. Janardhan Reddy (Mehabubabad), G. Chinna Reddy (Vanaparthy) and S. Chandrasekhar (Paleru):- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that almost all the bus shelters are removed in twin cities of Hyderabad and Secunderabad in road widening;

(b) whether it is also a fact that the public are facing a lot of inconvenience during rainy and summer seasons for want of shelters; and

(c) the amount ear marked for constructing bus shelters in twin cities of Hyderabad and Secunderabad during the last 2 years and the amount spent therefrom?

The Minister for Transport (Sri G.V. Sudhakara Rao):-(a) During road widening at different places in the Twin Cities a total of 16 passenger shelters were removed temporarily but were reconstructed after completion of road widening work.

(b) A.P.S.R.T.C. is well aware of the inconvenience to the passengers and has been paying special attention, for provision of passenger amenities in the Twin Cities and as on date there are 360 shelters as a Measure of convenience for the travelling public.

* An asterisk before the name indicates confirmation by the Member.

(c) The expenditure on construction of bus shelters is given below:

(Rs. In Lakhs)

| Year | Budget Provision | Expenditure |
|---|---|---|
| 1988-89 | 5.00 | 4.29 |
| 1989-90 | 4.00 | 5.53 |

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు 16 బస్సు షెల్టర్సు మాత్రమే తొలగించినారు అని చెప్పినారు. సరే 16 తీసివేసినా గాని ఇంకా చాల బస్సు షెల్టర్సు ప్రజా సౌకర్యంకోసం అవసరం ఉంది మీకు డబ్బు ఇబ్బంది ఉన్న, డబ్బు తగినంతగా లేనప్పుడు ప్రయివేటు ఎడ్వర్‌టైజింగు ఏజన్సీలచేత కట్టించడంవల్ల ఇబ్బంది ఏమి ఉంది? There are much more bus shelters which are necessary for the public convenience. Some private advertisement agencies are coming forward for construction of bus shelters. To my knowledge, there are so many people who are ready to construct bus shelters. మంత్రివర్యులు దానికి సమాధానం చెబుతారా?

శ్రీ జి.వి.సుధాకరరావు:- ఈ శ్రద్ధ ప్రభుత్వానికి కూడ ఉంది. అయితే దీనిలో కూడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా బస్సు షెల్టర్లు కట్టిన వారు దానిని ఎడ్వర్‌టైజుమెంటుకి ఉపయోగించుకోవాలని అంటారు. మరి వారు ఏది ఎడ్వర్‌టైజ్ చేస్తారో, ఆ లీజు ఎంతవరకు ఉంది అనేది ఉంది. రెండవది; హైదరాబాదు, సికిందరాబాదు రోడ్డు విస్తీర్ణంలోకి పోయినంతవరకు అక్కడ వర్తకులు, షాప్‌కీపర్సు, వెండార్సు అభ్యంతరాలు చెప్పడం జరుగుతుంది. ఈ విధంగా డబ్బు లేకుండా మాత్రమే కాకుండా ఏదో ఇబ్బందులు ఉంటాయి. విశాలమైన స్థలాలు బస్సు షెల్టర్లు కట్టేందుకు లేవు. ఇవి అన్ని దృష్టిలో పెట్టుకుని గౌరవనీయ సభ్యులు సలహా ఇస్తే బాగుంటుంది.

డా. జి. చిన్నారెడ్డి:- ప్రయివేటు వాళ్ళు ఎడ్వర్‌టైజుమెంటు చేసుకోవడానికి బస్సు షెల్టర్సు కట్టడానికి ముందుకు వస్తే వారి సహాయం తీసుకోవాలి. తరువాత వేసవి వచ్చింది. బస్సు షెల్టర్లలో మంచినీళ్ళు ఏర్పాటుచేసే ప్రయత్నం ఏదైనా చేపడతారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:- బస్సు షెల్టర్లు కట్టడానికి డబ్బులేక కాదు. దానికి వేరే ఆటంకాలు ఉన్నాయి; స్థలము ఒక సమస్య ఉంది అని చెప్పడం జరిగింది. ఇక బస్సు షెల్టర్లలేని చోట నీళ్ళు పెట్టాలి అంటే ఎట్లా సాధ్యం అవుతుంది అది ఆలోచిస్తాము.

శ్రీ టి. బాల్‌రెడ్డి (కార్వాన్):- ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ప్రజాసేవయే మా కర్తవ్యం అంటారు. ప్రజలు డిమాండు చేస్తున్నారు. ఎండాకాలం గాని, వర్షాకాలంగాని చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రజలు విజ్ఞప్తులు మంత్రిగారికి ఆర్.టి.సి. సంస్థకు కూడ పంపడం జరిగింది. ఎన్ని విజ్ఞప్తులు వచ్చినాయి? బస్సు షెల్టర్లు అక్కడక్కడ ఆక్రమించుకోవడం జరిగింది, వాటిని తొలగించడానికి చర్య తీసుకున్నారా? చౌరస్తాల దగ్గర బస్సు షెల్టర్లు పెట్టమని అడగడం జరుగుతోంది. రోడ్డు వైడెనింగు అప్పుడు ఉన్నవి తీసివేస్తున్నారు. వాటిని ఎప్పుడు కడతారు? ఎన్ని అసలు మనకు డిమాండు ఉన్నది?

శ్రీ జి.వి. సుధాకరరావు:– ఇదివరకే మనవి చేశాను. ఎక్కడైతే రోడ్డు విస్తరణ చేయబడతాయో తక్షణమే ఆ బస్సు స్టేషనులు మరల పునర్నిర్మాణం చేయబడతాయి. వారు చెప్పిన పిటిషన్నుగాని అప్లికేషన్ను కాని నా దగ్గరకు రాలేదు. కాని ఒక ప్రయివేటు కంట్రాక్టరు మాత్రం వచ్చి మేము బస్సు షెల్టర్ కడతాము, ఎడ్వర్‌టైజుమెంటు లీజు అవి అన్ని కావాలి అన్నారు. సంస్థతో మాట్లాడుకోమన్నాను. వారు సంస్థవారు ఏమి ఆలోచించినారో వారి విచారణలోపల ఏమి జరిగిందో నాకు తెలియదు.

శ్రీ యం. పెద్ద రత్తయ్య (ప్రత్తిపాడు):– గ్రామీణ ప్రాంతంలో బస్సు షెల్టర్సు నిర్మించే విషయంలో కొన్ని గైడ్ లైన్సు ఉన్నాయి. పంచాయతీవారు ఎంత కడితే ఆర్.టి.సి.వారు అంత కడతాము అంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది ట్విన్ సిటీస్ గురించి.

శ్రీ యం. పెద్ద రత్తయ్య:– అట్లా కాకుండా మొత్తం ఆర్.టి.సి.వారే భరించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:– కేవలం చిన్న గ్రామాలే కాదు, రోడ్డు వెంబడి కూడ ఎక్కడైతే ప్రయాణీకులు ఉంటారో అక్కడ బస్సు షెల్టరు అవసరం ఉంది. గ్రామాలలో చెట్లు అయినా ఉంటాయి. రోడ్డు వెంబడి ఏమీ లేకుండా ఉంటుంది. ఎవరినీ సగము డబ్బు ఇవ్వమని అడగడం లేదు. వాళ్లే వచ్చి మేము సగము డబ్బు ఇస్తామంటారు. కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు వచ్చి మేము కడతాము అంటే కట్టమని అంటున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– జంటనగరాలలో ఎన్ని బస్సు షెల్టర్సు అవసరమో ఏమైనా సర్వే చేశారా? అయితే ఎన్ని నిర్మించడానికి నిర్ణయం చేశారు? బస్సు డ్రైవర్సు రోడ్డు ప్రక్కన ఆపకుండా రోడ్డు మధ్యన ఆపుతున్నారు. ట్రాఫిక్ జామ్ అవుతున్నది. అట్లా ఆపవద్దని రోడ్డు ప్రక్కన ఆపమని ఇన్‌స్ట్రక్షన్సు ఇస్తారా? దగ్గరలో ఆపమని ఆర్డర్సు ఇస్తారా?

శ్రీ జి.వి. సుధాకరరావు:– సర్వే చేసే సమస్య లేదు. ఎక్కడ బస్సు ఆగుతుందో అక్కడ ప్రయాణీకులు ఉంటారు. ఎక్కడ ప్రయాణీకులు ఉంటారో అక్కడ షెల్టరు అవసరం. ఎన్ని కావాలి అనేది సమస్యకాదు. ఎక్కడ బస్సు ఆగుతుందో అక్కడ బస్సు షెల్టరు అవసరమని మా ఉద్దేశం. రెండవది బస్సులను షెల్టర్ల దగ్గర ఆపమని. బస్సులు రోడ్డు మీదనే కాకుండా ఇప్పుడు సెక్రెటేరియట్ దగ్గర ఉన్నట్లుగా కొంత లోపలికి పోయి ఆపడానికి అవకాశం స్థలం ఉంటే బాగుంటుంది. కాని ఎక్కడా అటువంటి స్థలాలు లభ్యము అవడంలేదు. ఇకపోతే బస్సుస్టేజి దగ్గర ఎవరూ కార్లు అవి ఆపి ఆటంకము చేయకుండా పోలీసు వారు చూసుకోవాలి. అదికొంత జరుగుతున్నది. కొంత ఇబ్బంది ఉంది. అయినా దానిని గురించి ఆర్.టి.సి. తీసుకోవలసిన చర్య ఏదీలేదు. పోలీసువారి సహాయముతో జరుగుతుంది. కారులు ఆపకూడదని వారు కూడ బోర్డులు పెట్టడం ఉంటుంది. అయినా కూడ ఓనర్సు ఆపుతూనే ఉంటారు. ఇబ్బందులు జరుగుతూ ఉన్నాయి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ప్రయివేటు ఎడ్వర్‌టైజుమెంటు ఏజన్సీ ముందుకు వచ్చి నప్పుడు ఇవ్వవచ్చును కదా. ఎన్‌క్రోచ్‌మెంట్లు లేకుండా చూడవలసిన బాధ్యత రోడ్సు అండ్ బిల్డింగ్సు వారుగాని ఆర్.టి.సి. గాని అసలు అవి రాకుండా చూసుకునే బాధ్యత డిపార్టుమెంటుది కదా?

శ్రీ జి. వి. సుధాకరరావు:– ఎవరైనా ప్రయివేటు సంస్థవారు కడతాము అంటేవారు తీసుకువస్తే వారిముందే సంప్రదించవడం జరుగుతుంది. హైదరాబాదు లోపల ఎన్‌క్రోచ్‌మెంట్సు కేవలం ఆర్. టి. సి. వారి బాధ్యతకాదు. ఇది ఆర్. టి. సి. వారి స్థలము ఎన్‌క్రోచ్‌మెంటు చేయకూడదు అని ఏమీ లేదు. అవి వస్తూనే ఉంటాయి.

## వక్ఫ్ ఆస్తులు అమ్మకము

133–

*162–సర్వశ్రీ సి. హెచ్. జయరాం బాబు (గుంటూరు-II), కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), కె. వి. నర్సిరెడ్డి (గురజాల):– వక్ఫ్ మరియు ఉర్దూ అకాడమి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహమ్మదీయుల వక్ఫ్ ఆస్తులను బహిరంగ వేలము ద్వారా అమ్మే ప్రతిపాదన ఏదేని కలదా;

(ఆ) సరియైన ఆదాయము వక్ఫ్ ఆస్తులపై లభించని విషయము కూడా వాస్తవమేనా?

వక్ఫ్‌శాఖమంత్రి (శ్రీ మహమ్మద్ జానీ):– (అ) వక్ఫ్ ఆస్తులను బహిరంగవేలము ద్వారా అమ్మే ప్రతిపాదన ఏది లేదండి.

(ఆ) వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయం వాస్తవంగా తక్కువగా ఉన్నది.

40 శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి (కర్నూలు):– అధ్యక్షా, వక్ఫ్ ఆస్తులను అమ్మే ప్రతిపాదన లేదు అంటున్నారు. గతములో కొన్ని ప్రాంతాలలో అమ్మారు. ఎక్కడెక్కడ అక్షన్‌వేసి అమ్మారు? అక్షన్‌వారికి, అమ్మేవారికి, ప్రభుత్వానికి వక్ఫ్ బోర్డుకి ఎంత రాబడి వచ్చింది? అంతేకాకుండా పెద్ద పంకలూరు, గుంటూరు జిల్లాలో వక్ఫ్ ప్రాపర్టీని ఇల్లీగల్‌గా అక్షన్ చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంది? ఇప్పుడు వక్ఫ్ ప్రాపర్టీస్‌ని అక్కడ ఉన్నటువంటి వక్ఫ్ బోర్డు డిస్ట్రిక్టు ప్రెసిడెంటు బినామీ నేమ్సుతో వక్ఫ్ ప్రాపర్టీస్‌ని 99 సంవత్సరాల లీజు తీసుకుని ప్రాపర్టీస్ కబ్జాచేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? జనరల్‌గా గవర్నమెంటు ప్రాపర్టీ కేవలం 3 సంవత్సరాలకు 5 సంవత్సరాలకు ఎండోమెంటు ప్రాపర్టీ రెన్యూవల్ అయ్యేటప్పుడు మరి వక్ఫ్‌బోర్డు ప్రాపర్టీని 90 సంవత్సరాలకు లీజు ఇవ్వడంలో ఉద్దేశం ఏమిటి? ఆ విధంగా లాంగ్ టరమ్ లీజెస్‌ను రద్దుచేసి ఎగెయిన్ ఆన్ పార్ విత్ ఎండోమెంట్సు మాదిరి 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు వరకే పరిమితంచేసి చేస్తారా; లీజు ఇచ్చే పద్ధతి?

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, ఇప్పుడు వేలము ద్వారా ఎక్కడా అమ్మే ప్రతిపాదన లేదు అని మాత్రం నేను చెప్పాను; నా సమాధానంలో. అయితే కొన్నిచోట్ల ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు అమ్మడానికి మంచిది అని భావించినప్పుడు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినమాట వాస్తవం. కావాలంటే ఆ వివరాలు నేను సభముందు పెడతాను. గుంటూరులో జున్నూరుపేట

దర్గాకి సంబంధించిన ఎకరాలు 14.42 సెంట్లు భూమిని 1984లో ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా అమ్మడం అనేది జరిగింది. అలాగే బారేమాంపంజా ఆశిర్‌ఖాన్ గుంటూరుకి సంబంధించిన ఎకరాలు 26.24 సెంట్లు భూమిని 1985లో అమ్మడం అనేది జరిగింది. కృష్ణా జిల్లా భవానీపురంలోని అజరత్‌గారి సయీద్ దర్గాకి సంబంధించిన 15 ఎకరాలు ఒకసారి, 20 ఎకరాలు ఒకసారి జి.ఓ.ఎం.ఎస్.నెం. 1272, 8–11–85 ద్వారా అమ్మడం అనేది జరిగింది. అలాగే కొండపల్లి కృష్ణా జిల్లాకి సంబంధించిన అజరత్ గారి సయ్యద్ దర్గా యొక్క 14 ఎకరాల 35 సెంట్లు భూమిని జి.ఓ.ఎం.ఎస్.నెం. 1379, 18–12–85 ద్వారా అమ్మడం అనేది జరిగింది. ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోని ఆసిఫ్‌ఖానాకి సంబంధించిన 20 ఎకరాల 68 సెంట్లు భూమిని జి.ఓ.ఎం.ఎస్.నెం. 31, 10–1–1986 ద్వారా అమ్మడం అనేది జరిగింది. కృష్ణాజిల్లా గొల్లపూడిలోని హుస్సేని పంజా ఆశిష్‌ఖానాకి సంబంధించిన 4 ఎకరాల 62 సెంట్లు భూమిని జి.ఓ.ఎం.ఎస్.నెం. 1177, తేదీ 12–7–1984 ద్వారా అమ్మడం అనేది జరిగింది. అలాగే ఇంకా రెండు మూడుచోట్ల మరి 1988, 1987 సంవత్సరాలలో ఈ వక్ఫ్‌కి సంబంధించిన ఆస్తులను వక్ఫ్‌బోర్డు యొక్క సిఫార్సుమేరకు ప్రభుత్వం జి.ఓ. ద్వారా అమ్మడానికి పర్మిషన్ ప్రభుత్వం ఇచ్చింది. పెద్ద పలకలూరు గురించి అడగడం జరిగింది. పెద్ద పలకలూరుకి సంబంధించిన 13 ఎకరాల చిల్లర భూమిని సి.హెచ్. సుబ్బారావు అనే టెనెంటుకి ప్రభుత్వ ఉత్తరువుల ద్వారా అమ్మమని చెప్పి వక్ఫ్‌బోర్డు యొక్క సిఫార్సుమేరకు ప్రభుత్వం ముందు అనుమతించడం అనేది జరిగింది. అయితే ఆ ట్రాన్సాక్షను తప్పు అని చెప్పిన తరువాత ఆనాటి ముఖ్య మంత్రిగారు ఈ జి.ఓ.ని రద్దుచేసి మరి ఎవరైతే రిజిస్ట్రేషన్ చేశారో వాళ్లని సస్పెండు చేయండి బాధ్యులైన ఆఫీసర్లను అని ఆర్డరు చేయడం జరిగింది. అందులో అర్బన్ సీలింగు పర్మిషన్ ఆఫీసరుని సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్) :– ఇంత పెద్ద ఆన్సరు. రిటెన్‌గా ఇస్తే మంచిది.

శ్రీ మహమ్మద్ జాని:– అడిగింది పెద్ద ప్రశ్న. నేనేమి చేయను. సీలింగు ఆఫీసరుని సస్పెండు చేయడం అనేది జరిగింది. అధ్యక్షా, సెక్షన్ ఆఫీసరుని ఎవరైతే రెవెన్యూ వక్ఫ్‌కి ఉన్నాడో, సెక్రటేరియట్‌లో ఆయనని కూడ సస్పెండు చేయడం జరిగింది. రిజిస్టర్ చేసిన సబ్‌రిజిస్ట్రార్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇది జరిగిన తరువాత మరల ప్రభుత్వానికి అర్జీపెట్టడం ముఖ్యమంత్రిగారు అడ్వకేట్ జనరల్ యొక్క ఒపీనియన్ అడగడం ఆనాటి ముఖ్యమంత్రిగారు ఆ తరువాత ఒ.ఓ.ఎం.ఎస్.నెం. 907 ఏదయితే ఈ అసూర్‌ఖానాకు సంబంధించిన భూమి విక్రయం అది సరయిందని చెప్పి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంకా ఈ సంస్థ అట్లానే పెండింగులో ఉంది. తరువాత 99 సంవత్సరాల లీజ్ అనేది వక్ఫ్ ఏక్ట్ ప్రకారంగా ఇల్లీగల్ లీజ్ అవుతుంది. చాలాచోట్ల 99 సంవత్సరాల లీజ్‌కి ముతవల్లీలు ఇస్తున్నారో దానిని తిరిగి తీసుకోవడం కోసం వక్ఫ్‌బోర్డు చట్టప్రకారంగా చర్యలుతీసుకుంటుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్) :– గత ప్రభుత్వ హయాములో అల్ప 8.50 సంఖ్యాక వర్గాలవారి హక్కులు, వారి యొక్క మత సంబంధమైన ఆస్తులను రక్షించాలని ఉ. ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. రూ. 25 లక్షలు కూడా అప్పుడు తాత్కాలికంగా వెంటనే మంజూచేసి వక్ఫ్‌బోర్డు ఆస్తులను అన్నిటిని ఒక చట్టముతో

పరిరక్షించాలనే నిర్ణయం కూడా తీసుకోబడిందని ఈ సభలోను, ఎన్నోచోట్ల చెప్పడం జరిగింది. కాబట్టి, గౌరవనీయులైన మంత్రిగారు ఈనాడు వారి యొక్క మతపరమైన విలువైన ఆస్తుల వివరాల పట్టికను ప్రభుత్వ ఖర్చుతో ముద్రించి ప్రకటిస్తారా? (2) ఆనాడు వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అక్కడే పేద ముస్లిమ్ సోదరులు అందరు రక్షించుకొనేటటువంటి పద్ధతిలో వారికి ఇళ్ళు కట్టించాలి. అదేవిధంగా విలువైన ఆస్తులు ఈనాడు ఉన్నాయి కాబట్టి వాటిని బిజినెస్ కాంప్లెక్స్‌గా కొంతభాగం వినియోగించుకొని, కొంతభాగం ఆడబిడ్డలకు, ముస్లిమ్ చిరంజీవులు అందరికి విద్యకోసం కేటాయించాలని సూచనప్రాయంగా ఆనాడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరి దాని విషయములో, ముఖ్యంగా మంత్రిగారికి – వారు అన్ని విషయాలు తెలిసినవారు. ముస్లిమ్ సోదరుల అవసరాలు గుర్తించి, వక్ఫ్ ఆస్తులు ఈనాడు కాలమార్పిడివల్ల ప్రతి పట్టణం లోను కేంద్రముగా ఉన్నాయి కాబట్టి....

(ఇంటరప్షన్స్)

This is the only question I am putting.

Sri P. Janardhan Reddy (Khairatabad):- It is a lecture, Sir.

Sri N.T. Rama Rao:- You do not talk. Please listen to what I say.

Mr. Deputy Speaker:- Please do not disturb. Please continue.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఈ వక్ఫ్ ఆస్తులను అన్నిటిని అల్పసంఖ్యాక వర్గాల సోదరుల అభ్యున్నతి కోసంవారు పర్యవేక్షిస్తూ వాటిని డెవలప్‌చేస్తారా అని రెండవ ప్రశ్నగా వారిని తమరి ద్వారా నేను అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ జాని:- గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు అడిగిన మొదటి ప్రశ్నకు వారు రూ. 20 లక్షలు గతములో ఈ బరియల్ గ్రౌండ్స్ కోసం – సంరక్షణ కోసం, పాడుపడిన మసీదుల కోసం కేటాయించి ఇచ్చిన మాట వాస్తవం. అయితే ఇప్పటివరకు ఒక్కపైసా కూడా ఖర్చుకాలేదు, వారు ఖర్చు చేయలేదు. (2) వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసమే కాకుండా సర్వేకోసం కొంత డబ్బులు కేటాయించడం అనేది జరిగింది. సర్వే ఉస్మానియా యూనివర్శిటీ ద్వారా జరుగుతున్నది. మొదటి రిపోర్టు మాకు ఇవ్వడం జరిగింది. అందుకనే కొన్నిరోజుల క్రితం సమాధానం చెపుతూ చెప్పాను. దాదాపు 32 వేల వక్ఫ్ ఆస్తుల సర్వే కూడా జరిగింది. అది ప్రింటయి మొదటి కాపీవచ్చింది. మిగతావి కూడా వచ్చిన తరువాత ఈ సభముందు పెడతానని చెప్పడం జరిగింది. ఇక వక్ఫ్ ఆస్తుల సంపూర్ణ పరిరక్షణ కోసం చట్టం అవశ్యకత ఉంది. దాని కోసం ప్రభుత్వం సంపూర్ణమైన మార్పులు వక్ఫ్ చట్టములో తీసుకురావడం కోసం కార్యక్రమం తీసుకుంటుంది. త్వరలో ఆ చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. అది కాకపోతే మాత్రం వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ అనేది చాలా కష్టమైన మాట. ఆ మేరకు ప్రభుత్వం కొత్త చట్టం తేవడానికి ప్రయత్నం చేస్తుంది. అలాగే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది.

రాష్ట్రములోని వక్ఫ్ ఆస్థుల పరిరక్షణ కొరకు వక్ఫ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనేదానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది· క్యాబినెట్ అప్రూవల్ అయినది· దానికి కోటి రూపాయలు ప్రభుత్వం కేటాయించడం కూడా జరిగిందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సపూర్):– మెదక్ జిల్లాలో ఈ వక్ఫ్‌బోర్డు భూములు సుమారుగా 100, 150 సంవత్సరాల నుంచి పేద, బలహీనవర్గాలు – 5 ఎకరాలలోపు ఉన్నవారి అధీనములో ఉన్నాయి· బావులు త్రవ్వారు, సేద్యం చేస్తున్నారు· అటువంటి భూములను ఈ చట్టములో మార్పులు తీసుకువచ్చి వారందరికి పట్టాలు ఇచ్చేటందుకు చర్యలు తీసుకుంటారా? ఈ మధ్యలో వక్ఫ్‌బోర్డు బ్రోకర్స్ వేల ఎకరాలు అన్యాక్రాంతం చేశారు· పేదవారికి, బలహీనవర్గాల వారికి, ఇతరులకు విక్రయించడం జరిగింది మెదక్ జిల్లాలో· ఇటువంటి భూములు ఎవరి అధీనములో ఉన్నాయో వారికి పట్టాలు ఇచ్చేటందుకు నామమాత్రపు మార్కెట్ ధరప్పైన ఇచ్చినట్లయితే బాగుంటుంది కాబట్టి ప్రభుత్వం పునరాలోచించి ఈ నిర్మాణాత్మకమైన చర్యతీసుకొనేటందుకు మంత్రిగారు ముందుకు వస్తారా?

శ్రీ మహమ్మద్ జాని:– వక్ఫ్‌కి సంబంధించినది ఒక్క అంగుళం కూడా ఎవరికీ అన్యాక్రాంతం చేసే ప్రశ్నలేదు· తిరిగి స్వాధీనం చేసుకోడానికి మేము ప్రయత్నం చేస్తాము· విఠల్‌రెడ్డిగారు పట్టాలు ఇస్తారా అన్నారు· వక్ఫ్ ఆస్థులు పరిరక్షణ, తిరిగి స్వాధీనం చేసుకోవాలి తప్ప పట్టాలు ఇచ్చే విధానం లేదని మనవిచేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ సజెషన్‌కి ఎగ్రీకావడంలేదు·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– గవర్నమెంట్ భూమి కావచ్చు· సుమారు 100 సంవత్సరాల నుండి పేదవారి అధీనములో భూములు ఉన్నాయి· తెలంగాణా టెనన్సీ ఆక్టు ప్రకారం వారు రక్షిత కౌలుదారులుగా పరిగణించబడుతున్నారు·· కాబట్టి నామమాత్రపు మార్కెట్ రేటుకు పేదవారికి ఇచ్చేటందుకు ప్రభుత్వం పునరాలోచనచేసి వారికి భూములు ఇచ్చేటందుకు చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇంక వదిలేయండి·

శ్రీ మహమ్మద్ జాని:– విఠల్‌రెడ్డిగారు కనుక రేటు ఇప్పిస్తామని చెపితే వక్ఫ్‌బోర్డు వారు రికమెండ్‌చేసి ప్రభుత్వానికి పంపించినట్లయితే ఆలోచన చేస్తాము·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– ఈ వక్ఫ్‌బోర్డు భూములు జంట నగరాలలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి? మంత్రిగారు ఇంతకుముందు మాట్లాడుతూ 99 సంవత్సరాల లీజ్ ఉన్నవారికి క్యాన్సిల్ చేస్తామని చెప్పడం జరిగింది· మరి చట్టం తీసుకువస్తానన్నారు· ఆ చట్టాన్ని ఈ సెషన్‌లోనే తీసుకువస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను·

శ్రీ మహమ్మద్ జాని:– చాలా పెద్ద విషయం – జంటనగరాలలో ఆస్థుల వివరాలు రెడీగా ఉన్నాయి, చెప్పమంటే చెపుతాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వివరణలు వద్దులెండి.

శ్రీ మహమ్మద్ జాని:– చట్టం ఇప్పుడు తయారుచేస్తున్నారు. నెక్స్ట సెషన్‌కి తప్పకుండా దీనిని ప్రవేశపెడతామని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ (కామారెడ్డి):– అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్.సి., ఎస్.టి., బి.సి., స్టూడెంట్స్‌కు ప్రతి తాలూకాలోను, మండలంలోను హాస్టల్స్ ఉన్నాయి. మరి అలాగే వక్ఫ్ ప్రాపర్టీ ప్రతి తాలూకాలోను, మండలంలోను, జిల్లాలలోను కోట్ల రూపాయల విలువ కలిగింది ఉంది. మైనారిటీ స్టూడెంట్స్‌కి కూడా వారిలాగ హాస్టల్స్ కట్టిస్తారా? రెండు, ఇప్పుడు మన గౌరవనీయ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు వక్ఫ్ డెవలప్‌మెంట్ గురించి ఒక కోటి రూపాయలు ప్రకటించారు. మరి ఈ ఒక కోటి రూపాయలతో మైనారిటీ స్టూడెంట్స్‌కి హాస్టల్స్ కట్టిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ మహమ్మద్ జాని:– హాస్టల్ కట్టించడానికి వక్ఫ్‌కు సంబంధంలేదు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారు హాస్టల్ కట్టించడానికి ముందుకు వస్తే, ఏవిధంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.,లకు కట్టిస్తున్నారో అదేవిధంగా ముస్లిమ్స్‌కు కట్టించడానికి ముందుకు వస్తే మా స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి.

**మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వపు అనుమతి**

134–

*552–సర్వశ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి), ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):– మార్కెటింగ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వొట్టిగడ, వెంగళరాయసాగర్ మరియు ముడ్డువలస అనబడే మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము ఆమోదించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో; ప్రభుత్వము తదుపరి చర్యగా తగినన్ని నిధులు కేటాయించడానికి సదరు పథకాలను ప్రారంభించడానికి తీసుకోనున్న చర్య ఏమి?

చిన్నతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ యం. వెంకటేశ్వరరావు):– (అ) వెంగళరాయ సాగరం ప్రాజెక్టు, ముద్దువలస ప్రాజెక్టులకు భారత ప్రభుత్వ కేంద్ర జలసంఘం ఆమోదం తెలియజేసింది. వొట్టిగడ్డ రిజర్వాయరు ప్రాజెక్టు ఇప్పటికే పూర్తయింది.

(ఆ) ముద్దువలస, వెంగళరాయసాగరం ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది. వాటి పనులు కొనసాగుతున్నాయి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ముద్దువలస, వెంగళరాయసాగర్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించి ఎన్ని సంవత్సరాలు అయింది? వాటిని పూర్తిచేయడానికి ఇంకా ఎన్ని

సంవత్సరాలు పడుతుంది? వాటిని ప్రారంభించినప్పుడు వాటి ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత? ఈరోజు పూర్తిచేయాలంటే ఇంకా ఎంత డబ్బు అవసరం? వెంగళరావుగారు శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టు ఇందరు ముఖ్యమంత్రులు మారినా ఈనాటికీ పూర్తికాలేదు. ఈ ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తిచేయగలుగుతారో స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– 4.5 కిలోమీటర్ల పొడవుగల ఎర్త్‌డామ్ పూర్తి అయింది. స్వర్ణముఖిపై రెగ్యులేటర్ పూర్తిచేయడం జరిగింది. కుడి, ఎడమ హెడ్ స్లూయిసెస్ నిర్మాణం పూర్తి అయింది. గోముఖి నదిపై స్పిల్‌వే రెగ్యులేటర్ పని జరుగుతోంది. మొత్తం 18.5 కిలోమీటర్ల కాలువ పని పూర్తిచేయడం జరుగుతోంది.

Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):– He has not answered the question. He is giving another story.

Mr. Deputy Speaker:– The Minister may please reply to the point. ప్రాజెక్టువారీ ఎస్టిమేట్ ఎంత అని అడుగుతున్నారు.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– దీనిని ప్రారంభించింది 1978లో. 1994–95 సంవత్సరం నాటికి పని పూర్తవుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఎన్ని సంవత్సరాల క్రితం పని మొదలుపెట్టారు, ఎప్పుడు పూర్తిచేస్తారు, అది ప్రారంభించినప్పుడు ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత, ఈరోజు పని పూర్తి చేయాలంటే ఎంత డబ్బు ఖర్చు పెట్టవలసి ఉంటుంది, ఇంతవరకు ఎంత డబ్బు ఖర్చు పెట్టారు?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– 1978లో ప్రారంభించబడిందని చెప్పడం జరిగింది. 1994–95 నాటికి పూర్తి అయి ఇరిగేషన్ అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒరిజినల్ ఎస్టిమేట్ ఎంత? ఇప్పటివరకు ఎంత ఎస్కలేట్ అయింది?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– ఈ ప్రాజెక్టు క్రింద మొత్తం 14 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనిని పోస్ట్‌పోన్ చేయాలా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– ఆయన దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు, రెండు ప్రశ్నలు అయ్యాక తీసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఈ వట్టిగడ్డ, వెంగళరాయసాగర్, మద్దివలస గతంలో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని సంవత్సరాలుగా పెండింగులో పెట్టింది? మనం పంపించిన తరువాత కేంద్రంలో ఎన్ని సంవత్సరాలుగా పెండింగులో ఉంది? ఎప్పుడు క్లియరెన్స్ ఇచ్చారు? ఇప్పుడు మొట్టమొదటిసారిగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చాక క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. గతంలో ఎన్ని సంవత్సరాలుగా

పెండింగులో ఉందని అడుగుతున్నాను. అదేవిధంగా వట్టిగడ్డ, వెంగళరాయసాగర్ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయడానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుంది. ఇది విజయనగరం, శ్రీకాకుళం మొదలైన వెనుకబడిన జిల్లాలకు సంబంధించిన సమస్య. కాబట్టి ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారు? ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టులను కంప్లీట్ చేయబోతున్నారు? అట్లాగే క్లియరెన్స్ కొరకు కేంద్రంలో ఇంకా ఎన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయి. ఈ సమాచారం మీ దగ్గర ఉందా? ఇక మూడవది...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఈ మూడింటికి రిప్లయి వస్తే గగనమే...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇది మరీ అన్యాయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎందుకంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు వాస్ట్ సబ్జక్టు, అందువల్ల సప్లిమెంటరీస్‌కు రిప్లయి ఇవ్వడం కష్టం.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– చంద్రబాబునాయుడుగారు సపరేట్ క్వశ్చన్ వేస్తే రిప్లయి ఇవ్వడం జరుగుతుంది. కేంద్ర జలసంఘం ఆమోదించిన ప్రకారం 21.5.81 నాటికి 24 కోట్లు. వారు ఇప్పుడు అడిగింది సపరేట్ క్వశ్చన్ వేస్తే తరువాత చెపుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సెంట్రల్ గవర్నమెంట్‌కి క్లియరెన్స్‌కు ఎప్పుడు పంపించారు, క్లియరెన్స్ ఎప్పుడు వచ్చింది? ఇది క్లియర్ క్వశ్చన్, మెయిన్ క్వశ్చన్స్‌కు సంబంధించిందే. దానికి కూడా మీరు సమాధానం చెప్పలేకపోతే కష్టం. దీనిని పోస్ట్‌పోన్ అయినా చేయండి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– చెప్పలేకపోయే ప్రశ్నలేదు. 29–12–89.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కేంద్రానికి ఎప్పుడు పంపించారు, ఆమోదం ఎప్పుడు వచ్చింది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వొట్టిగడ్డ, వెంగళరాయసాగర్, మద్దివలస వంటి మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన విషయం నిజమేనా? అని అడిగాం.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– పూర్తి వివరాలు 30వ తారీఖునాడు తెప్పించి సభ ముందు పెడతాను. మీ అసలు ప్రశ్నకు రిప్లయి వచ్చింది.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) ప్రశ్న ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించిందా అన్నది. ఆమోదం లభించింది అన్నారు. తరువాత వివరాలు సభముందు పెడతామన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అవి ఎంత కాలంగా పెండింగులో ఉన్నాయి అంటే సమాధానం ఉండదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆన్సర్ ఇవ్వడం మంచిదే. రిలెవెంట్ కాదు అని అనడం లేదు. అయితే ఆ పర్టిక్యులర్స్ లేవు కాబట్టి తరువాత ఫర్నిష్ చేస్తామన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారి సమాధానంలో అర్థం ఉందా?

శ్రీ ఎన్.టి. రామారావు:- సభ్యులంతా క్లియర్‌గా అడిగారు. మద్దివలస, వెంగళరాయసాగర్ ప్రాజెక్టులకు గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు అనుమతి ఇవ్వలేదు. నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వం ఇచ్చింది. అవి ఎప్పుడు పూర్తి అవుతాయి, ఎంత డబ్బు ఖర్చు అవుతుంది అనేది చెప్పకపోతే ఎట్లా?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- 1984-85లో... కాదు, 1994-95 సంవత్సరానికి పూర్తి చేస్తామన్నాము.

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- I have also given the Question. My name is not there. The basic problem is that the Minister does not have the information at all. In such a case you may postpone the question. The Minister may get full information, and then reply.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేస్తే మళ్ళీ రిప్లయి రావడానికి టైం ఉండదు.

Sri P. Ashok Gajapathi Raju:- In that case, let the Minister reply.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంతకాలంనుంచి పెండింగులో ఉంది అన్న ప్రశ్నకు సమాధానం లేదు. అసలు ప్రశ్నే అది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రశ్న అది కాదు, ఆమోదం లభించిందా లేదా అన్నది ప్రశ్న, ఆమోదం లభించింది. ఎంతకాలం పెండింగులో ఉంది, ఎందుకు పెండింగులో ఉంది ఇదంతా రిలెవెంట్ కాదు మన ప్రశ్నకు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎన్ని సంవత్సరాలుగా పెండింగులో ఉందో చెప్పాలి. అసలు క్వశ్చన్ వేసిన మెయిన్ సర్వస్ అది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి):- ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం కోసం ఎప్పుడు పంపించబడింది? వాళ్ళ ఆమోదం ఎప్పుడు లభించింది?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- ఆ డేట్ తరువాత ఇవ్వడం జరుగుతుంది. అయితే వారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను. వారు అడిగిన ప్రశ్నలో జల సంఘం ఆమోదానికి ఎప్పుడు పంపించడం జరిగింది అన్న అంశంలేదు.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, my supplementary is an important one. The Minister is expected to do homework and answer all the suppplementaries satisfactorily.

శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- నేను ఏమీ చెప్పడం లేదు, మినిష్టరుగారు జవాబు చెపుతున్నారు. There is a slip of tongue It should not be taken on the tip of tongue.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అసలు సమాధానమే చెప్పలేదు, స్లిప్ ఆఫ్ టంగ్ అంటారేమిటి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- 1985 అన్నారు. Slip of tongue is one thing. The Minister is ready to answer. I request the Members to please hear him.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- మాకు చాలా సంతోషం. మంత్రిగారు ఏమి చెప్పారంటే 1984-85లో పూర్తి చేస్తామని - టైమ్ తీసుకోమనండి, మాకు ఏమి అభ్యంతరం లేదు. మంత్రిగారు వెనుకకువెళ్ళున్నారు. కాని, అక్కడ ఉన్న ప్రజలకు అభ్యంతరం ఉన్నది. అక్కడున్న ప్రజలకు, ఎం.ఎల్.ఏ.లకు, ప్రజాప్రతినిధులకు అభ్యంతరం ఉన్నది. ఇంకా వంద సంవత్సరాలు తీసుకుంటారాయని అభ్యంతరం ఉన్నది. అది వేరే ప్రశ్న - కాని మంత్రిగారు కూడా ప్రతిపాదన ఎప్పుడు పంపించారు? ఎప్పుడు క్లియరెన్సు వచ్చింది? ఆ రోజు ఎస్టిమేట్ ఎంత; ఎంత ఎస్టిమేట్ ఎన్హాన్స్ అయింది? మినిమమ్ నాలెడ్జి లేకుండా మంత్రులు సభకువస్తే క్వశ్చన్ వేయడం ఎందుకు? ఇక్కడికి రావడం ఎందుకు? ఈ సభయొక్క ఇంత టైమ్ వేస్టు చేయడం ఎందుకు? ఎప్పుడు పంపించారు? ఎప్పుడు వచ్చింది? ఆ రోజు కాస్టు ఎంత? ఈ రోజు కాస్టు ఎంత ఉందో చెప్పలేని పరిస్థితుల్లో మంత్రులు ఉంటే మేము సిగ్గు పడుతున్నాము. మంత్రులు ఏమనుకుంటున్నారో తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రులు రావడానికి సిగ్గు పడాల్సింది.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- కేంద్రప్రభుత్వం నుంచి 1989 డిసెంబరులో క్లియరెన్సు వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎప్పుడు అప్లయి చేశారు? వారి ఆఫీసర్స్ దగ్గర కూడా ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఆ పర్టికులర్స్ రేపు ఇస్తాను... పోస్టు పోన్ చేయండి?....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- పోస్టుపోన్ చేయడానికి టైమ్ లేదండి?....

(శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ డి. శివరామరాజు నిలిచి వున్నారు)

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు మంత్రిగారు జవాబు చెప్పుతామన్నారు. వారిని చెప్పనేడ్తుండి?.. గౌరవసభ్యులు ప్రశ్నవేశారు - జవాబు చెప్పారు. సప్లిమెంటరీకి వారి దగ్గర ఇన్ఫర్మేషన్ ఉన్నంతవరకు చెప్పారు. దానిలోపల

వారు ఏమంటున్నారంటే, ఎప్పుడు పర్మిషన్ వచ్చిందని అడుగుతున్నారు. ఎప్పుడు శాంక్షన్ వచ్చిందో చెప్పారు. ఎప్పుడు డిస్పాచ్ అయిందంటే ఇన్ఫర్మేషన్ ఇస్తాను అంటున్నారు. తమరు తృప్తి చెందకపోతే, if you are not satisfied, and if you would like to have the Minister to get some more information, what is there? We have no objection.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పోస్టుపోన్ చేయండి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ చూడండి?...

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– 1980లో పంపించడం జరిగింది.... 1989లో క్లియరెన్సు వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– 1980లో సెంట్రల్ గవర్నమెంటుకు పంపించినప్పుడు ఎస్టిమేట్స్ ఎంత?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అది సెపరేట్ క్వశ్చన్....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రిలవెంటు క్వశ్చన్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్లియరెన్సు వచ్చిందా అంటే వచ్చిందని చెప్పారు... ఎప్పుడుపంపించారో చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మా ఉద్దేశ్యం ఏమిటంటే...

శ్రీ ఎం.వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, రూ. 24 కోట్లు కేంద్రజల సంఘం ప్రాజెక్టు అంచనాల ప్రకారం ఉన్నది. 21–8–80న పంపించడం జరిగింది. 29–12–89న క్లియరెన్సు వచ్చింది. సవరించిన అంచనాల ప్రకారం రూ. 24 కోట్లు ఎస్టిమేటు ఉన్నది.

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:– ఒక్కొక్క సభ్యుణ్ణి అడగమనండి, నలుగురు లేచి అడగడమేమిటి? దిస్ యీజ్ వాట్‌ది మెథడ్...

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:– సభ్యులకు అడగడానికి హక్కు ఉన్నది. ఒక్కరు అడగండి. నలుగురు లేచి అడగడం ఏమిటి? వాట్ యీజ్ దిస్....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మంత్రిగారు మొట్టమొదటగా ఎప్పుడు ఈ ప్రపోజల్స్‌ను సెంట్రల్ గవర్నమెంటుకు పంపించారు? అప్పుడు దాని ఎస్టిమేట్స్ ఎంత? ఇప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఎంత? అని క్లియర్‌గా అడిగాము. దానికి సంబంధించి చెప్పాల్సిందిగా కోరుతున్నాము. అదేవిధంగా ఇంద్రావతి ప్రాజెక్టుకు....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– లేదండి.. మూడింటికి సంబంధించి రిప్లయి చెప్పారు. 1980లో పంపించారు; 1989 డిసెంబరులో క్లియరెన్సు వచ్చింది. 24 కోట్ల రివైజ్డ్ ఎస్టిమేట్ చేయడం జరిగింది. రిప్లయి చెప్పారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎక్కడ అధ్యక్షా, చెప్పలేదు......

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– మొదటి అంచనా రూ. 8 కోట్ల 65 లక్షలు; మళ్లీ సవరించిన అంచనాల ప్రకారం రూ. 24 కోట్లు ఉంది. 1989లో క్లియరెన్సు వచ్చింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రూ. 16 కోట్లు పెరిగింది.....

(ఇంటరప్షన్)

శ్రీ పి. శ్రీరామమూర్తి (అముదాలవలస):– క్వశ్చన్‌లోనే ఉన్నది వెంగళరాయసాగర్ అని వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 1976లో యీ ప్రాజెక్టుకు గ్రాంటు వచ్చింది. అప్పటికి 24 కోట్లు. మజ్జివలస ప్రాజెక్టుకు 40 కోట్లుకు పెరిగింది. మొన్నకూడా యీ క్వశ్చన్ వచ్చింది. బడ్జెట్ డిమాండులో క్లియర్‌గా వ్రాసి చూపించారు. 1.75 కోట్లు మజ్జివలస రిజర్వాయర్‌కు గ్రాంటు ఇచ్చారు. గత సారి కూడా యీ శాసన సభలో యీ ప్రశ్న వచ్చింది. మజ్జివలస రిజర్వాయరుకు 13 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. మిగతా 24 కోట్లు ఖర్చు చేయవలసి ఉంటుందని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఎప్పుడు పూర్తి చేస్తారు?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– 1994-95లో పూర్తి అవుతుందని చెప్పారు. నో ఫర్‌దర్ రిప్లయి యీజ్ నెసెసరీ....

## గోదావరి నదిపై కరీంనగర్ జిల్లాలోని ఓబులాపూర్‌వద్ద వంతెన నిర్మాణము

32–

*289– శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లాలోని ఓబులాపూర్ గ్రామాన్ని అదిలాబాదు జిల్లా, ఖానాపూర్ మండలములోని బదన్ కేర్తి గ్రామాన్ని కలుపుతూ గోదావరి నదిపై వంతెనను నిర్మించే ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, సదరు పనిని త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రభుత్వము తీసుకొన్న చర్యలేమి?

రోడ్లు, భవనాలుశాఖమంత్రి (శ్రీనల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):– (అ) లేదండీ. సి.ఆర్.ఎఫ్. కార్యక్రమం క్రింద రూ. 8.00 కోట్ల వ్యయంతో ఈ వంతెన పని ఆమోదించే నిమిత్తం 14-3-1990 డి.ఓ. లేఖ ద్వారా కేంద్రప్రభుత్వ ఉపరితల రవాణాశాఖ మంత్రిని ఇటీవల కోరడమయింది.

(ఆ) కేంద్రప్రభుత్వం నుండి సమాధానం అందినమీదట తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ ప్రాజెక్టు ట్రైబల్ జిల్లా అయిన అదిలాబాదుకు కరీంనగర్‌కు మధ్య గోదావరి నదిప్పైన ప్రతిపాదించబడింది. గత 5 సంవత్సరాల నుంచి చాలాసార్లు అన్ని డిపార్టుమెంట్లు చాలా ప్రయత్నాలుచేసి విఫలం అయ్యాయి. మంత్రిగారు దయతో రాష్ట్ర ప్రభుత్వపరంగా కేంద్రప్రభుత్వానికి సెంట్రల్ రోడ్సు ఫండ్సు క్రింద ఆమోదంకోసం దీని ప్రతిపాదనలు పంపాలని, అదే విధంగా కేంద్రప్రభుత్వంలో కూడా మాట్లాడి చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. ట్రైబల్స్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– గౌరవనీయ సభ్యులు కోరిన మీదటనే, అంతకు ముందు ఒకసారి రూరల్ డెవలప్‌మెంటు, గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు రిజెక్టు చేసినా ఇప్పుడు సర్‌ఫేస్ ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు, శ్రీ ఉన్నికృష్ణన్‌గారికి నేను డి.వో. లెటర్ మార్చి 14వ తేదీన వ్రాసాను. రూ. 8.00 కోట్ల వ్యయంతో సెంట్రల్ రోడ్సు ఫండ్సు క్రింద ఆమోదించాలని కోరడంజరిగింది. అంతకు ముందు కూడా చాలా ప్రతిపాదనలు పోయిన ప్రభుత్వం, యీ ప్రభుత్వం పంపించాము. అంతేకాకుండా, దీన్ని ప్రత్యేకంగా, చూడాలని కోరుతూ మళ్లీ ఒక రెమ్మైండరు పంపుతున్నాము. మంత్లీ వన్స్ లేదా మంత్లీ ట్వయిస్‌గాని రిమ్మైండర్స్ పంపిస్తున్నాము. ఈ రాష్ట్రప్రభుత్వ కృషిలో లోపం లేకుండా 9.20
ప్రయత్నంచేయడం జరుగుతుంది. అక్కడ కూడా గౌరవసభ్యులు – పార్లమెంటు సభ్యుల ఉ.
ద్వారా కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి ఇది సఫలీకృతం కావడానికి ప్రతిపక్ష నాయకులు కూడా ప్రయత్నించాలని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

## పండ్లతోటల నర్సరీల ప్రమాణాలను నిర్ణయించడానికి శాసనం

163–

*644– సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), సిహెచ్.విద్యాసాగరరావు, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూరు), వి. జయపాల్ (పరకాల):– వ్యవసాయశాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పండ్ల తోటల నర్సరీల ప్రమాణాలను నిర్ణయించడానిక్కై ఒక శాసనాన్ని తెచ్చే ప్రతిపాదన ఏమైనా వున్నదా;

(ఆ) నాణ్యతా ప్రమాణాలను నిర్ణయించడం ద్వారా మహారాష్ట్ర రాష్ట్రం అధిక దిగుబడిని పొందిన విషయం ప్రభుత్వానికి విదితమేనా?

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– (అ) ఏమీలేదు.

(ఆ) తెలుసును.

శ్రీ బి.బాల్‌రెడ్డి:– పండ్లతోటల నర్సరీల ప్రమాణాలను నిర్ణయించడానికి గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం ఏమయినా ఖర్చు పెట్టిందా? ఎక్కడెక్కడ ఖర్చు పెట్టింది? దానివలన రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ఏమయినా శ్రద్ధ తీసుకొన్నదా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఖర్చు పెట్టిన వివరాలు నా దగ్గరలేవు. 20 ప్రభుత్వ హార్టీకల్చర్ నర్సరీలు వున్నాయి. అవి 16 జిల్లాల్లో స్ప్రెడ్ అయివున్నాయి. తెలంగాణా

ఏరియాలలో అన్ని ప్రాంతాలలో, వికారాబాద్‌లోను వున్నాయి. వాటి ద్వారా గత సంవత్సరం 3,60,000 మొక్కలను పెంచడం జరిగింది. ఈ సంవత్సరం దానిని 5,00,000లకు పెంచడానికి చర్యలు తీసుకొంటున్నాము.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:– స్టాండర్డ్ ఆఫ్ క్వాలిటీలను నిర్ణయించడంవలన ఎంతోమంది రైతులు బెస్ట్ క్వాలిటీ నర్సరీల ద్వారా ఆర్థికంగా లాభంపొందే అవకాశాలు ఎన్నో వున్నాయి. అయితే వీటిని ఒక శాసనం ద్వారా తెస్తే బాగుంటుంది. ఇప్పుడు మహారాష్ట్ర రైతులు ఏ విధంగా లాభం పొందుతున్నారో ఆ విధంగా మన ఆంధ్ర రాష్ట్ర రైతులు కూడా లాభం పొందడానికి హార్టీకల్చర్ నర్సరీలలో స్టాండర్డ్ క్వాలిటీ మొక్కలను పెంచడానికి ఈ ప్రభుత్వం శాసనం చేయడానికి రెడీగా వుందంటున్నారు. ఎంత త్వరగా శాసనం తీసుకువస్తారు? దానివలన రైతులకు ఎంత త్వరగా లాభం చేకూరుస్తారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఈ చట్టం ముసాయిదాను లా డిపార్టుమెంటుకు పంపడం జరిగింది. అక్కడ నుంచి వచ్చిన తరువాత – బహుశ నెక్స్ట్ సెషన్‌లో తీసుకురావచ్చు. ఇప్పుడు తీసుకురాలేమని అనుకొంటున్నాను. గత సంవత్సరం ఎంత ఖర్చు పెట్టారని, ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టారని బాల్‌రెడ్డిగారు అడిగారు. గత సంవత్సరం రూ. 18 లక్షలు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ. 25 లక్షలు ఖర్చుపెట్టడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు):– అధ్యక్షా, పండ్లతోటల అభివృద్ధికి కేటాయింపులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గించిన మాట వాస్తవమేనా? హరిజనులకు, గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఏమిటి? హరిజనులకు ఇచ్చే రాయతీలలో సస్య రక్షణా పరికరాలకు ఈ సంవత్సరం మొత్తం కేటాయింపులు మానివేసిన మాట వాస్తవమేనా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్‌మీద అంత ప్రశ్న వేస్తే నేను చెప్పలేను. ఇప్పుడు ఇది నర్సరీల గురించి వేసిన ప్రశ్న.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– హరిజనులకు ఇచ్చే సస్య రక్షణా పరికరాలను పూర్తిగా తగ్గించినమాట వాస్తవమేనా అని అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నర్సరీల ప్రమాణాలను నిర్ణయించడానికి...

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– నర్సరీలకు కూడా కొన్ని రాయతీలు ఇస్తున్నారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాయతీలు వేరు, స్టాండర్డ్ ఆఫ్ నర్సరీలు వేరు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– ఇచ్చే రాయితీలు ఏమిటని అడుగుతూ వున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏదో మంత్రిగారు చెబితే చెప్పవచ్చు కానీ అది ఇక్కడ రిలవెంట్ కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ప్రధానంగా కరువుకు గురి అయ్యే జిల్లాలలో వికారాబాద్‌లో మాత్రం పెట్టారు. ఈ జిల్లాలలో ఎక్కువగా పండ్లతోటలు పెట్టడం దృష్ట్యా, ఈ నోషల్

ఫారెస్ట్రీకి కూడా కలిపి కొంత గవర్నమెంట్ డబ్బు – ఎందుకంటే అడవికి అడవి పెరుగుతుంది. దీనివలన ఆదాయానికి ఆదాయం వస్తుంది. అందుకని రైతాంగాన్ని ప్రోత్సహించడానికి ఈ రెండు స్కీములను జతచేసి తరచుగా కరువుకు గురిఅయ్యే మహబూబ్‌నగర్, నల్గొండ, రాయలసీమ ప్రాంతాలలో ప్రత్యేకంగా నర్సరీలను ఏర్పాటు చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? మామిడి లాంటి మొక్కలు చాలా ఉపయోగంగా వుంటాయి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– వారు చెప్పిన సలహాను పరిశీలిస్తాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):– ఈ తోటలు పెంచడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటామంటున్నారు. సంతోషమే. కానీ దీనికి సంబంధించిన పండ్లకు సరైన మార్కెట్ ధర రావడంలేదు. కాశ్మీర్, సిమ్లాలలో యాపిల్స్‌కొరకు వాళ్ళు కోల్డ్ స్టోరేజ్‌ని బాగా డెవలప్ చేస్తున్నారు. అలాగే మనం కూడా కోల్డ్ స్టోరేజ్‌ని డెవలప్ చేయడానికి ఏదయినా ఒక స్కీమును రీఇన్‌స్టేట్ చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఇంతకు మునుపే ఈ హౌస్‌లో చెప్పడం జరిగింది. నా బడ్జెట్ రిప్లయ్‌లో కూడా చెప్పాను. మళ్లీ చెబుతున్నాను. సుమారు రూ. 13 కోట్లతో 'డచ్'వారి సహాయంతో ఆరు కోల్డ్ స్టోరేజ్‌లను డెవలప్ చేయాలని, దానికి తిరిగి హైదరాబాద్‌లో లింకేజ్ ఏర్పాటు చేయాలని ఒక ప్రపోజల్ కేంద్ర ప్రభుత్వం దగ్గర వున్నది. గతంలో కూడా చెప్పాను. నల్గొండ వగైరా జిల్లాల్లో కూడా ఈ పండ్ల తోటలు, కూరగాయలు పెంచడానికి రైతులకు సహాయం చేయడానికి ఆ స్కీములలో ప్రొవిజన్ వుంది.

Sri A. Subhash Chandra Bose (Bhimavaram):- Sir, I have to say that the best quality nurseries are not available in the State. We have to accept it and as to who is responsible is not our relevant Question now. Is there any proposal since it is not available in the Government nurseries to give incentives for the private nurseries to keep up the quality and quantity?

Sri N. Janaradhana Reddy:- Sir, we are bringing an Enactment to have private nurseries effectively and properly organised to give quality seedlings. For that we do not have any incentives. It is their duty - because when the Government buy, that will be the incentive for them.

Sri M. Narasimha Reddy:- Sir, In Medak District there is a lot of demand for Mango; goa; and palm. Is there any scheme with the Government to supply good and quality plants i.e., nursery plants to the investors?

Sri N. Janaradhana Reddy:- Sir, I am not able to understand the question. What is the question please?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– సంగారెడ్డిలో ఒక రీసర్చ్ స్టేషన్ వున్నది. వాళ్ళు మామిడి మొక్కలను సప్లయి చేస్తున్నారు కానీ డిమాండుకు తక్కువగా వున్నది. ప్రయివేట్ నర్సరీలు చాలా వెలిసాయి. కానీ వాళ్ళు క్వాలిటీ నర్సరీస్‌కు సప్లయి చేయడం లేదు గనుక వాటిప్తై ఒక విధమ్తైన ఆంక్షలు విధించి – best quality and best variety seedlings can be supplied by the Government. Is the Government having plan to supply to these nurseries in Medak District?

Sri N. Janardhana Reddy:- Sir, in my answer itself it is there to control.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– మెదక్‌కు ప్రయారిటీ ఇస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– ఆల్‌రెడీ సంగారెడ్డిలో వున్నది. మెదక్ గురించి కూడా ప్లాన్ చేస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇప్పుడు ఈ శాసనంలేదని చెప్పారు. శాసనం లేనప్పుడు ఈ ప్రయివేట్ నర్సరీలను రన్ చేస్తున్న వారిప్తైన డిపార్ట్‌మెంట్ కంట్రోల్ ఏమయినా వున్నదా? అది ఏ విధంగా వున్నది? రెండవది వారు ఇష్టం వచ్చిన రేట్లకు ఈ మొక్కలను అమ్ముతున్నారు. ఈ రేట్లను నిర్ణయించే విధానాన్ని అవలంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

Sri N. Janardhana Reddy:- Sir, we have to get the proposals. In Medak District also we are planning another nursery.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఇప్పుడు మొత్తంమీద హార్టికల్చర్ నర్సరీలకు చాలా డిమాండ్ వున్నది. మన రాష్ట్రంలోనే గాకుండా వేరే రాష్ట్రాల నుంచి కూడా సీడ్స్ తెచ్చుకొంటున్నారు. కొన్ని ఎవైలబుల్‌గా లేవు. కాబట్టి మంత్రిగారిని కోరేది ఏమిటంటే జిల్లాకు ఒకటి చొప్పున గవర్నమెంట్ నర్సరీలు వుండేట్లు చేయగలిగితే బాగావుంటుంది. ఎంకరేజ్‌చేయాలి. ఇంతకు మునుపు చెప్పినట్లుగా ప్రయివేట్ నర్సరీలను కూడా ఎంకరేజ్ చేస్తూ గవర్నమెంట్ కంట్రోల్‌లో పెట్టుకొని, అవసరం అయితే వాళ్ళకు సర్టిఫికేట్స్ ఇష్యూ చేయడం కానీ, సూపర్‌వైజ్ చేయడం కానీ, క్వాలిటీ నిర్ణయించడంలో కానీ ప్రభుత్వం చర్య తీసుకొంటుందా?

Sri N. Janardhana Reddy:- Sir, we do not have any control as it is on private nurseries. That is why we are bringing Enactment for registration and then certain conditions and other things. Then, we can think of fixing the rates also. Sir, it is only a suggestion. That is why say, it is not a question.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— సజెషన్ కాదు. జిల్లాకు ఒక నర్సరీ ప్రారంభిస్తారా? మంత్రిగారు తప్పించుకోవాలని చూస్తున్నారు. ప్రయివేట్ నర్సరీలను కూడా సూపర్‌వైజ్ చేసి, సర్టిఫైచేసి, కరెక్ట్‌గా లైసెన్సు ఇచ్చి, క్వాలిటీ మెయిన్‌టెయిన్ చేస్తారా?

Sri N. Janardhana Reddy:- Sir, we want to increase the number of nurseries and we want control over the quality, I told. There is nothing to answer. ఆయనవద్ద నుంచి తప్పించుకోవడం కాదు. ఆయనే నా నుంచి తప్పించుకోవాలి.

### భూమి సారవంతత ఆధారంగా భూమి శిస్తు వసూలు

164—

*456—సర్వశ్రీ టి. పురుషోత్తమరావు, ఎం. నరసింహారెడ్డి, జె. జనార్ధనరెడ్డి, జి. చిన్నారెడ్డి, ఎస్. చంద్రశేఖర్:— రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భూమి సారవంతత ఆధారంగా భూమి శిస్తు స్వరూప నిర్మాణాన్ని తిరిగి రూపొందించే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, తలపెట్టిన మార్పు వివరాలెవ్వి?

రెవెన్యూశాఖమంత్రి (శ్రీ డి.కె.సమరసింహారెడ్డి):— (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— ఒన్ సప్లిమెంటరీ ఓన్లీ.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:— డ్రై ఎసెస్‌మెంట్ లేదు కనుక లేదనే సమాధానం ఇస్తారని నాకు తెలుసు. తెలంగాణా ప్రాంతానికి సంబంధించే, దీనికి అనుబంధ ప్రశ్న అడుగుతున్నాను. ఆనవారీ, తరంవారీ. గతంలో చాలా సంవత్సరాల క్రిందట చేసినవి. అప్పటికీ, ఇప్పటికీ టెక్స్చర్ ఛేంజ్ అయింది. సీలింగ్ యాక్ట్‌లో దీనిని ముందు పెట్టుకుని, ల్యాండ్ ఫెర్టిలిటీని ఛేంజ్ చేశారు. రేగడి భూములకు వాటర్ రిటెన్టివిటీ క్వాలిటీ ఎక్కువగా ఉంటుంది. చల్కాభూములకు తక్కువగా ఉంటుంది. ముందు ముందు ఫర్దర్‌గా డ్రైల్యాండ్ ఎసెస్‌మెంట్ చేసినప్పుడు ఆలోచించండి. ల్యాండ్ ఉన్న దానికోసం, ల్యాండ్ ఫర్టిలిటీనిబట్టి క్రొత్తగా రెవెన్యూ ఎసెస్‌మెంట్ కాకున్నా కానీ ల్యాండ్ క్వాలిటీనిబట్టి చేయడానికి వీలుంటుందా?

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:— ఆనవారీ, తరంవారీ అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. That is now confined only to the extent of computation of holding limits under the Land Ceiling Act. So far as the tax structure is concerned, that has absolutely no application at all.

డా. జి. చిన్నారెడ్డి:— ల్యాండ్ సెస్ లేదన్నారు. గత ప్రభుత్వం ల్యాండ్ సెస్ తీసివేస్తూ, వాటర్ సెస్ విధించి పోయింది. వాటర్ సెస్ ఒక పంటకు భూసారంపైన భూమి

శిస్తు యొక్క స్వరూపము, నిర్మాణము మార్చుతాము అన్నారు. ఒక పంట వచ్చే పొలానికి రూ. 60 ఉంటే, వాటర్ సెస్ రూ. 120 చేశారు. రెండు పంటలు వచ్చే పొలానికి రూ. 120 అయితే రూ. 240 చేశారు. రెట్టింపు చేశారు. ల్యాండ్ సెస్ తీసేసి, వాటర్ సెస్ ద్వారా డబ్బు రైతు నుంచి గుంజాలని చూస్తున్నారా? దీనిని తగ్గించే ప్రతిపాదన ఉందా?

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- మొన్న నేను ప్రతిపక్ష నాయకులందరితో ఈ సమస్య చర్చించాను. There have been three enactments - enactments of 1975, 1986 and 1988. We are thinking of bringing in a comprehensive legislation. I will make an announcement during the course of sitting of this House.

## కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధి

165-

*1293-సర్వశ్రీ పి. రామయ్య (నిడుమోలు), కె. రాములు (ఇబ్రహీంపట్నం), డి.రాజగోపాల్ (అచంట), బి. వెంకటేశ్వరరావు (మధిర):- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణపట్నం సమీపానగల ఓడరేవును అభివృద్ధిచేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) పై ఓడరేవును ఐదవ ప్రణాళికా కాలంలోనే అభివృద్ధి చేయవలసిందిగా కేంద్ర బృందం సూచించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖామంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):-
(అ) అవునండి.

(ఆ) లేందడీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. రామయ్య:- ప్రతిపాదన ఉందన్నారు. దాని వివరాలేమిటి? అభివృద్ధి చేసే నిమిత్తం ఎంత కేటాయించారు? దీనిని 8వ ప్రణాళికలో చేర్చారా? లేదా? ఒక రిక్వెస్ట్. ఇది ఎక్కడో తూర్పు తీరంలో ఒక మూలగా ఉందని నిర్లక్ష్యం చూపుతున్నట్లుగా ఉంది. అట్లాకాక, ఇది రాష్ట్ర సమగ్రతకు ఒక భాగంగా చూడవలసిన అవసరం ఉంది. ఇది ప్రగతికి మూలమైన రేవు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ రేవును అభివృద్ధి చేస్తే కొన్ని వేల మందికి వృత్తులు, ఉప వృత్తులు పొందే అవకాశం ఉంటుంది. వ్యాపారంలోనూ, హార్బర్‌గానూ అభివృద్ధి చెందుతుంది. ఇన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యం చూపినట్లు స్పష్టం అవుతోంది. బకింగ్‌హాం కెనాల్ నిర్మించి 100 సంవత్సరాలయింది. దీనిని నిర్మించిన రస్సెల్ అనే ప్రఖ్యాత ఇంజనీర్ శిమనాశిరంతే ఇది స్వతసిద్ధంగా ఏర్పడిందని, కండలేరు ముఖద్వారంగా ఉందని, దీనిని అభివృద్ధి చేయడం అవసరం అని అన్నారు. దీనికి కావలసింది కాస్త చిత్తశుద్ధి, సంకల్పము. ఆ రిపోర్టు ఒకసారి పరిశీలించండి. ప్రభుత్వంవద్ద ఉందా? 1897వ సంవత్సరంలో సబ్మిట్ చేశారు. 1978లో కేంద్ర పరిశీలక

బృందం వచ్చి మన రాష్ట్ర అధికారులను కలిసింది· వారు ఇద్దరూ ఉమ్మడిగా స్టడీ చేశారు· వారు ఒక రిపోర్టు ఇచ్చారు· 5వ ప్రణాళికలోనే చేర్చవలసిన అవసరం ఉందని వారన్నారు· రిపోర్టులేదని, ఆలోచనలేదని మంత్రిగారు చెబితే ఎట్లా? ఆ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఎసెట్‌గా ఉన్న దీనిని గుర్తించవలసిన అవసరం ఉంది· మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– మంత్రిగారి జిల్లాలోనే ఉంది·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– అధ్యక్షా, వారన్నట్లు, ఇది నెల్లూరుజిల్లాలోనే ఉంది· నేను పూర్వం కూడా చూశాను· దీనిమీద ప్రత్యేకమైన శ్రద్ధ నాకూ ఉంది· ఇక్కడగల శాండ్ బార్ అన్‌స్టేబుల్ నేచర్‌గా ఉండి, ఒకవైపు నుంచి మరొక వైపుకు తరచుగా మారుతూ ఉంటుంది· సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చి, పూనే వారిని దీని విషయంలో ఒక నివేదిక అడిగితే, వారు కండలేరు నదీ ముఖద్వారంలో, అంటే సముద్రంలో కలిసే చోట రెండు వైపులా గోడలు కట్టమని చెప్పారు· రివర్ కొన భాగంలో ఒక కిలోమీటరు డ్రెడ్జింగ్ చెయ్యమని చెప్పారు· ఆర్థిక పరిస్థితులవల్ల వెంటనే తీసుకోలేని విషయం యదార్థం· ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ఒక నిర్ణయానికి వచ్చాము, 9 మైనర్ పోర్ట్సను కమర్షియల్ పోర్ట్సగా, ఫిషింగ్ హార్బర్స్‌గా రెండూ కలిపి, ఒక టెక్నో ఎకనమిక్ ఫీజిబిలిటీ రిపోర్టు తయారు చేయమని, ప్రయివేట్ కన్‌సల్టెన్సీ ఏజెన్సీని ఫిక్స్ చేయాలని, ఫైనాన్స్ వారి కన్‌కరెన్స్‌కు పంపాము· బహుశా రిపోర్టు వచ్చి ఉంటుంది· వెంటనే నిర్ణయం తీసుకుని, టెక్నో ఎకనమిక్ ఫీజిబిలిటీ రిపోర్టును తీసుకుని, ఎక్స్‌టర్నల్ ఎయిడ్‌కి రూ· 9 కోట్లకు – కాకినాడకు ఫీడర్స్‌కుగాను పంపించి, దానిని ఏవిధంగా సాధించామో, అట్లాగే కమర్షియల్‌పోర్ట్, ఫిషింగ్ హార్బర్‌గా అభివృద్ధి చేయాలనే దృఢ దీక్షతో ఉన్నాము· వీలయినంత త్వరగా రిపోర్టు తయారు చేయించి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా, ఎక్స్టెర్నల్ ఎయిడ్‌కు పంపి – కాకినాడ పోర్టు ఎ·డి·బి· ద్వారా సాధించామో, దీనిని కూడా సాధించడానికి ప్రయత్నిస్తాము·

శ్రీ వి· రామయ్య:– ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి అన్నా కొంత కావాలి· దానికి ఏమయినా కేటాయించారా? ఎంత కేటాయించారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– పవర్, ఇరిగేషన్ వంటి రంగాలకు ప్రయారిటీ ఇవ్వవలసిన వచ్చింది· సోషల్ వెల్ఫేర్‌కు కూడా ఇవ్వవలసి ఉంది· అందువల్ల రూ· 5 కోట్లు కాకినాడ పోర్టుకు కేటాయించాము· అక్కడికే తగ్గించామనే అనిపిస్తున్నది· ఎ·డి·బి· వారు రియంబర్స్ చేయాలంటే ఎడ్వాన్స్‌గా ముందు మనం పెట్టాలి· రూ· 10 కోట్లు కేటాయించాలనుకుంటే, రూ· 5 కోట్లు మాత్రమే పెట్టగలిగాము· మచిలీపట్నంకు రూ· 15 లక్షలు ఇచ్చాము· శక్తి కొద్దీ ప్రయత్నం చేస్తున్నాము· ముఖ్యమంత్రిగారితో, ఆర్థిక శాఖామంత్రిగారితో చెప్పి, వారి దృష్టికి తెచ్చాము· ఎంతవరకూ సాధ్యం అవుతుందో అంతవరకూ తప్పకుండా ప్రయత్నం చేద్దాము· టెక్నో ఎకనమిక్ రిపోర్టు, ఎక్స్‌టర్నల్ ఎయిడ్ వచ్చేలోగా ఎంతవరకూ చెయ్యగలమో దానికి ప్రయత్నిస్తాము·

## జిల్లా పరిషత్తుల నుంచి స్వాధీనం చేసుకున్న రోడ్లకు నిధుల కేటాయింపు

166–

*581–శ్రీ మాకినేని పెదరత్తయ్య:– రోడ్లు, భవనాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జిల్లా పరిషత్తుల నుంచి స్వాధీనం చేసుకున్న రోడ్లకు నిధుల కేటాయింపుపై గత సంవత్సరం విధించిన నిషేధాన్ని ఎత్తి వేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

(ఆ) అయినచో, ఎప్పటికి నిషేధాన్ని ఎత్తివేసి నిధులను కేటాయించడం జరుగుతుంది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– (అ) జిల్లా పరిషత్తుల నుండి స్వాధీనపరచుకొన్న రోడ్లకు గతసంవత్సరం నిధుల కేటాయింపుపై ఎట్టి నిషేధం విధించలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. పెదత్తయ్య:– అధ్యక్షా, జిల్లాపరిషత్ నుంచి టేకోవర్‌చేసిన రోడ్స్‌కు ప్రత్యేకంగా ఆ రోడ్స్ వరకే రిపైర్స్ కోసం గ్రాంట్స్ ప్రత్యేకంగా కేటాయిస్తారా? 5 సంవత్సరాలు లేదా 10 సంవత్సరాలు అని టైం లిమిట్ పెట్టుకుని, ప్రతి సంవత్సరమూ, కొంత భాగం చొప్పున బి.టి. ఫార్మేషన్‌కు కేటాయిస్తారా? టేకోవర్‌చేసిన లిస్టు పెడతారా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– టైం అయిపోయింది. ఇంకా ఏదయినా అడగాలి అనుకుంటే కలిపి అడగండి. ఇతరులకు అవకాశం ఇస్తే చాలా లేట్ అవుతుంది.

40 శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– లిస్టు కూడా పెట్టమని అడిగారు వారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:– వారు అడిగిన దానికి చెప్పమంటే చెబుతాను. 31–1–1989 నుంచే 31–1–1990వరకూ 6,459 కి.మీ. రోడ్లను పంచాయతీరాజ్ నుంచి రోడ్లు భవనాలశాఖ తీసుకోవడం జరిగింది. కానీ గత సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో జనవరి ఆఖరి వారంలో 31–1–1989న ఇష్యూ చేసిన జి.ఓ. ప్రకారం నైన్త్ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టు వచ్చిన దాని ప్రకారం నిధులు కేటాయించేంతవరకూ కూడా దీనిమీద మెయిన్‌టెనెన్సు టేకప్ చేయవద్దు అని గత ప్రభుత్వంవారు నిర్ణయించారు. ఇప్పుడు మేము నిర్ణయించింది 'విథిన్ ది ఎవైలబుల్ ప్రొవిజన్' అన్నప్పుడు ఇది తీసుకోకపోతే 'మెయిన్‌టెనెన్సు ఆర్ అప్‌గ్రేడింగ్' ఈ రోడ్లు అసలు కనపడకుండా పోతాయి. త్వరలో అదృశ్యమయ్యే ప్రమాదం ఉంది కాబట్టి వీటిని మెయిన్‌టెయిన్ చేయాలి. "విథిన్ ఎవైలబుల్ ప్రొవిజన్" అని నిర్ణయించి రూ. 83 కోట్లు నాన్‌ప్లాన్, రూ. 30 కోట్లు ప్లాన్ ఉంది. ప్లాన్‌లో మాత్రం బ్రిడ్జీలు, కాజ్‌వేస్ తప్ప రోడ్ల మెయిన్‌టెనెన్సు తీసుకోవాలి అనుకోలేదు. నాన్‌ప్లాన్‌లో "విథిన్ ది ఎవైలబుల్ ప్రొవిజన్" టేకోవర్ చేసిన రోడ్లన్నీ కూడా కనీసం మోటారుబుల్ రోడ్స్ వాహనాల ప్రయాణీకానికి ఇబ్బంది లేకుండా ఉండేట్లుగా చేయాలనే, కోరిక తీవ్రంగా ఉంది. నేను కూడా ఒక నోట్ ఇష్యూ చేసాను. ప్రిన్సిపాల్ సెక్రటరీ, టి.ఆర్.అండ్ బి. 'విథిన్ ది ఎవైలబుల్ ప్రొవిజన్' వెంటనే టేకప్

చేయాలనీ ఈ బడ్జెట్ సెషన్ అవుతూనే ఈ రోడ్లు టేకప్ చేయమని ఒక నోట్ పంపించాము. దీనిమీద మా దృష్టి ప్రసరించి బాగు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, ఒక్క సప్లిమెంటరీ....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- 9.30 దాటిపోయింది. 9.40 కూడా దాటిపోతుంది. చాలా మంది సభ్యులకు ఇంటరెస్టు ఉన్న క్వశ్చన్. మినిష్టరుగారు శాటిస్ ఫ్యాక్టరీగా రిప్లయి ఇచ్చారు. వారి దగ్గర ఉన్న సమాచారం, గవర్నమెంటు దగ్గరున్న విషయం పూర్తిగా ఇచ్చారు.

శ్రీ డి. శివరామరాజు:- మాకు అసలు బస్‌లు ఆగిపోయాయి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకేకాదు. మా కానిస్టిట్యూయన్సీలో కూడా ఇబ్బంది ఉంది. అందరికీ ఉంది. చాలామంది సభ్యులకు అదే ప్రాబ్లమ్ ఉంది. The Hon. Minister seems to have thoroughly understood it.

శ్రీ డి. శివరామరాజు:- చాలా ప్రాముఖ్యంగల ప్రశ్న సర్.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతి కాన్‌స్టిట్యుయన్సీలో ఈ ప్రాబ్లెమ్ ఉంది. వదిలేయండి. నాన్ ప్లాన్‌లోనయినా ప్రొవిజన్ ఇచ్చి టేకప్ చేస్తాము అన్నారు.

శ్రీ డి. శివరామరాజు:- నాన్ ప్లాన్‌లో ఉంది రూ. 83 కోట్లు.

Mr. Deputy Speaker:- I hope the Hon. Minister has understood the anxiety of the Hon. Members about the bad condition of roads.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, శివరామరాజుగారు అడగబోయే ప్రశ్న ఊహించి చెప్పమన్నా చెబుతాను. ఎందుకంటే వాళ్ల జిల్లాలో ఓ.ఎస్.జి.సి. వాహనాలు తిరుగుతున్నందువల్ల రోడ్లు పాడైపోయి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. నేను స్వంతంగా చూసి వచ్చాను. వెస్ట్ గోదావరి రోడ్ల పరిస్థితి మేము కూడా అనుకుంటున్నాము. మేము ఓ.ఎన్.జి.సి.కి లెటరు వ్రాసాము. అయ్యా మీ వెహికల్స్ తిరగడంవల్ల మా రోడ్లు దెబ్బ తింటున్నాయి. మీరు కొన్ని రోడ్లు భరించాలి. ఇంప్రూవ్‌మెంట్స్ కానీ, మరమత్తుగానీ మీరే భరించాలి, లేకపోతే మీ వాహనాలు తిరిగినందువల్ల మా రోడ్లు దెబ్బ తింటున్నాయి. అది మేము భరించలేము అని ఓ.ఎన్.జి.సి. దృష్టికి తెచ్చాము. నోట్ ఓ.ఎన్.జి.సి.కి పంపించాము. శివరామరాజుగారు వ్రాసి ఇస్తే, నేను కూడా యూనియన్ మినిస్టరుగారికి వ్రాస్తాను. మేము మళ్లీ కూడా పరిస్యూ చేస్తాను. మేము ఈ నాలుగు నెలల నుంచీ అదే ధ్యాసతో పని చేస్తున్నాము. మార్చి ఆఖరిలో అన్ని జిల్లాలలో కొద్దో గొప్పో రోడ్ల పని చేసాము. కొన్ని ఇంప్రూవ్ చేసాము. కొన్నే టీటింగ్ చేసాము. మెయిన్‌టెనెన్సు బాగా చేయాలనే కోరిక ఉంది.

శ్రీ డి. శివరామరాజు:- జనరల్‌గా చెప్పేసారు. 8 రోజుల నుంచీ బస్‌లేదు. జిల్లా పరిషత్తు యాజమాన్యంలో ఉన్నా బస్సులు తిరిగేవి. వాళ్లకు ఇచ్చేయండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– అక్కడ వదిలేయండి. ప్రతి మెంబరూ అదే రకంగా అడుగుతారు. అదే రకమయిన యాంక్జయిటీ ఉంది అందరికీ. మినిస్టరుగారు టేకప్ చేసారు.

## OVER-CROWDING IN CITY BUSES

167-

*343-Q.- Sarvasri P. Janardhana Reddy, P.Rajam (Narella), and K. Prabhakara Rao:- Will the Minister for Transport be pleased to state:

(a) whether it is a fact that there is over crowding in city bus routes in Hyderabad due to insufficient buses to meet the demand; and

(b) if so, the steps taken by the R.T.C. to reduce over-crowding?

Minister for Transport (Sri G.V. Sudhakar Rao):- (a) At present, the Andhra Pradesh State Road Transport Corporation is operating 1475 Buses on 364 City Routes and 109 Suburban Routes from 15 Depots located at various places in Hyderabad City. These buses are sufficient to meet the traffic demand except during the peak hours. However, during peak hours i.e. from 8-00 a.m. to 11-00 a.m. and from 4-00 p.m. to 7 p.m. There is over-crowding on certain routes as most of the commuters are depending on the services operated by Andhra Pradesh State Road Transport Corporation.

(b) Keeping in view of the growing traffic demand, Andhra Pradesh State Road Transport Corporation has been introducing 100 additional Buses every year.

In addition to this, I would like to mention here that till 1983, we have introduced only 70 buses per year, but from 1985 onwards we have been introducing hundred buses per annum. Moreover, the mobility of vehicle passengers has also changed. In 1983, it was 1.23 lakhs whereas now it is 8.20 lakhs. If we have to reduce the load of passengers to 75, we will require additional 445 buses in the peak period. In the lean hours, only 150 buses will be in operation and 300 buses will be idle. It is estimated that by the end of this century there will be 17 lakh vehicle passengers moving about in Hyderabad and Secunderabad city. In view of the escalating costs, traffic jam, road availability and the road system and all this, we found that Corporation would lose about Rs. five and half crores a year, which is not possible. Therefore, the Government is thinking of light rail transit system as an alternative. With respect to this light rail system, there has already been a question in this House and answer has been given.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, జంటనగరాలలో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉన్న సంగతి మంత్రిగారు ఒప్పుకొన్నారు. ఉదయం 8 గంటల నుంచీ 11 వరకూ,

సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకూ ఎక్కువ మంది ప్రయాణీకులు ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ బస్‌లలో ప్రయాణం చేస్తున్న సంగతి చెప్పడం జరిగింది. 8 నుంచి 11 గంటలవరకూ కర్మాగారానికి వెళ్ళే కార్మికులూ, స్కూల్స్‌కు వెళ్ళే విద్యార్థులూ, ఆఫీసులలో పని చేసే ఉద్యోగస్థులూ ఎంతో మంది ఉన్నారు. ఆ సమయంలోనే చాలా బస్సులు కావలసిన అవసరం ఉంది. మిగతా సమయంలో అంత అవసరం ఉండదు. మిగతా సమయంలో రద్దీ ఎక్కువని చెబుతున్నారు. అదే విధంగా ఆఫీసులూ, స్కూల్సు, ఫ్యాక్టరీలూ వదలిన తరువాత సాయంత్రం 4 గంటలనుంచి 7 గంటలవరకూ రద్దీ ఉండి ఇబ్బంది అవుతోంది. ఎంతమంది ప్రయాణీకులు ఆ సమయంలో బస్‌లలో ప్రయాణం చేయగలుగుతున్నారు, ఎంతమంది మిగిలిపోతున్నారు అన్నది సర్వే చేయించారా? స్త్రీలకు ఉదయం సమయంలో కొన్ని స్పెషల్ బస్‌లున్నాయి. వాటి సంఖ్య పెంచుతారా? ప్రతి సంవత్సరం 100 బస్‌లు ఎక్స్‌ట్రా వేయడం జరుగుతోందని మంత్రిగారు అన్నారు. సంవత్సరానికి ఎన్ని బస్‌లు పాడైపోతున్నాయి? బస్‌లలో ప్రయాణీకుల రద్దీ తగ్గేందుకు ఎన్ని బస్‌లు ఈ సంవత్సరంలో ఇంట్రడ్యూస్ చేస్తున్నారు?

శ్రీ జి. వి. సుధాకరరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది కూడా వాస్తవమే. కానీ నేను ముందుగానే మనవిచేసినట్లు ప్రతి సంవత్సరం 100 బస్సులను యివ్వడం జరుగుతోంది. ఈనాడు బస్సుల సంఖ్య 1475 అంటే 1983లో 500 బస్సులు వుండగా, యిప్పుడు 1475 వున్నాయంటే, బస్సుల సంఖ్య దాదాపు రెండింతలు పెరిగింది. పీక్ అవర్స్‌లో, అంటే ముఖ్యంగా ఫ్యాక్టరీస్, ఆఫీసెస్‌కు **వెళ్ళేవారు, విద్యార్థులు** చాలామంది వుంటారు. బస్సుల రద్దీగా వుంటాయి. తిరిగివచ్చేటప్పుడు బస్సులు చాలావరకు ఖాళీగా రావడం జరుగుతోంది. రెండవది ఏమిటంటే పీక్ అవర్స్ కోసం ఎక్కువ బసెస్‌వేస్తే, మిగతా అవర్స్‌లో ఒట్టిగా తిరిగవలసి వస్తుంది. అందువల్ల కాస్ట్ పెరుగుతుంది. రేట్లు పెంచాలంటే, ఉద్యమాలు బయలుదేరుతాయి. ఇటువంటి యిబ్బందులు వున్నాయి. లేడీస్‌కొరకు కూడా వేరే సీటింగ్ ఏర్పాటు చేస్తున్నాము. వారికి కేటాయించిన సీట్లలో వారు కూర్చోవచ్చు. లేడీస్‌కొరకు ప్రత్యేక బస్సులను వేయాలంటే లేడీ కండక్టర్స్ విషయం ఆలోచించవలసి వుంటుంది, వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని తాత్కాలికంగా లేడీస్‌కొరకు ప్రత్యేక బస్సులను నడపాలనే ప్రతిపాదన మా ముందులేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నా ప్రశ్నకు ఆన్సర్ రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆయన అడిగింది, యిప్పుడు ఎన్ని బస్సులు కావాలో సర్వే చేయించారా అనేది, సంవత్సరానికి వంద బస్సులను పెంచేతే, కండెం అయిన బస్సులు ఎన్ని అనేది.

శ్రీమతి యన్. రాజకుమారి (వినుకొండ):– అధ్యక్షా, ఇది లేడీస్‌కు సంబంధించిన సమస్య. లేడీస్‌కు స్పెషల్ బస్సులు కావాలి. ఈ విషయంలో మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– లేడీస్ స్పెషల్ బస్సులు వేసే విషయం తరువాత చూద్దాము.

శ్రీ జి. వి. సుధాకరరావు:– అధ్యక్షా, ఆమెకు లేడీస్ సమస్య పూర్తిగా అర్థం కానట్లుంది. లేడీస్ కొరకు, వారు ఎక్కడానికి ప్రత్యేక ద్వారం వుంది. దాని ద్వారా వారు

వెళ్ళవచ్చు. ఎన్ని బస్సులు ఏటా తీసివేస్తున్నారు, ఎన్ని బస్సులు ఏటా యిస్తున్నారని శాసనసభ్యులు అడిగారు. ఏటా 150 బస్సులను పెట్టడం జరుగుతోంది. పాత బస్సులను తీసివేసి వాటి స్థానంలో 125 పాత బస్సుల స్థానంలో 150 కొత్తవి, ఈ మాదిరిగా ప్రతి సంవత్సరం 250 బస్సులు మేము యిస్తూ, 1475 బస్సులను నడిపే స్థితికి వచ్చాము.

శ్రీ పి. జానార్ధన్‌రెడ్డి:– బస్సులు ఎన్ని పాడవుతున్నాయో చెప్పమనండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పాత బస్సులను రిప్లేస్ చేస్తూ అదనంగా పెడుతున్నామని మంత్రిగారు చెప్పారు కదా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నాకు రిప్లయ్ రాలేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వచ్చింది. బస్సులు ఎన్ని పాడైపోతున్నాయనేది, ప్యాసింజర్స్ రద్దీ గురించి మీరు ప్రశ్న అడిగారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– క్రొత్తవి వంద బస్సులు యిస్తుంటే, ఎన్ని బస్సులు పాడైపోతున్నాయి?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– పాడైనవి రిప్లేస్ చేయడమే కాకుండా, అదనంగా కూడా యిస్తున్నామని చెప్పారు. పూర్తి ఆన్సర్ వచ్చింది.

శ్రీ జి.వి. సుధాకరరావు:– అధ్యక్షా, 125 పాత బస్సులను రిప్లేస్ చేసి, క్రొత్త బస్సులను పెట్టడం జరుగుతోంది. 125 పాత బస్సుల స్థానంలో 150 క్రొత్త బస్సులు, ఆ మాదిరిగా ప్రతి సంవత్సరము 250 బస్సులు యిస్తున్నట్లుగా చెప్పడం జరిగింది. 100 అని చెప్పింది గత సంవత్సరంవరకు. ఇప్పుడు 150 కి, ఎక్కువ చేశామని చెబుతున్నాము.

## INSURANCE SCHEME FOR RICKSHAW PULLARS

168-

*1247-Q.- Sarvasri P. Nageswara Rao (Khammam), C. Vittal Reddy, Md. Rajab Ali (Sujatanagar), D. China Mallaiah (Indurthi) and K. Bikhsam (Burgum Pahad):- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether there is any proposal to introduce Insurance Scheme for the benefit of Rikshaw Pullars in the State; and

(b) if so, the time by which it will likely to come into force?

Minister for Social Welfare (Dr. J. Geetha Reddy):- (a) Yes Sir.

(b) The Scheme has come into effect from 1-4-1990.

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, మొదటి ప్రశ్నకు మంత్రిగారు 'ఔనండీ' అన్నారు· అందుకు వారికి కృతజ్ఞతలు· ప్రతి రిక్షా కార్మికునికి ఎంత జీవిత భీమా పథకం వర్తింపచేస్తారు? అందుకు కావలసిన నార్మ్స్ ఏమిటి? ఎవరు దీన్ని యింప్లిమెంట్ చేస్తారు?

Dr. J. Geetha Reddy:- Sir, the sum assured under the Insurance Scheme is Rs. 6,000/- per Rickshaw Puller. This is given in the case of accident or death. It is the State Government along with the United India Insurance Company that is taking up the Scheme.

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, పూర్తి సమాధానం రాలేదు·

డాక్టర్ జె· గీతారెడ్డి:– అయిపోయింది కదండీ· ఏప్రిల్ ఒకటి నుండి అమలులోకి వచ్చింది· ఏమయినా స్పెసిఫిక్ కేసెస్ వుంటే, నాకు చెప్పండి·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– రిక్షా కార్మికులకొరకు ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆన్సర్ వచ్చింది· భీమాపథకం ఆల్‌రెడీ యింట్రడ్యూస్ చేయడం జరిగింది· సప్లిమెంటరీ లేదు·

## ప్రయివేటు ముద్రణాలయాలలో జాతీయంచేసిన పాఠ్యపుస్తకాల ముద్రణ

169–

*350– సర్వశ్రీ కె· ప్రభాకరరావు, పి· జనార్ధన్‌రెడ్డి, పి· రాజం, ఎం·వి· మైసూరారెడ్డి (కమలాపురం), జి·ఎస్·ఎస్· శివాజీ (నోంపేట), కె· ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం), ఎ· మాధవరెడ్డి:– మహిళా, శిశుసంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇటీవల కాలాలలో జాతీయంచేసిన అనేక పాఠ్యపుస్తకాలను ప్రయివేటు ముద్రణాలయాలలో ముద్రించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని ముద్రించిన ముద్రణాలయాల పేర్లేవి, సదరు పనికై ఒక్కొక్క ముద్రణాలయానికి చెల్లించిన మొత్తమెంత?

విద్యాశాఖమంత్రి (శ్రీమతి పి· శమంతకమణి):– (అ) ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ముద్రణాలయం సామర్థ్యం తగినంతగా లేనందున జాతీయంచేసిన పాఠ్యపుస్తకాల ముద్రణకు సంబంధించిన కొంత పనిని ప్రయివేటు ముద్రణాలయాలకు అప్పగించడ మయింది·

(ఆ) వివరణను సభాసమక్షంలో ఉంచడమయింది.

Statement showing the names of the Private Presses to whom the printing of Text Books of Classes VII and X was entrusted (Web-Offset) and bills paid during 1989-90.

| Sl. No. | Name of the Press | Name of the Book | No. of copies (in lakhs) | Printing charges paid. | Printing charges involved |
|---|---|---|---|---|---|
| 1. | M/s Charisma Printers, Hyderabad. | VII English Work Book (SL) | 1.60 | 1,43,844.00 | — |
| 2. | M/s Vishalandra Vijayawada | X Hindi Reader (SL)<br>VII English Reader (SL) | 0.70<br>1.10 | 40,657-00<br>92,501-00 | —<br>— |
| 3. | M/s Citizen Press. | VII Maths (TM)<br>X Mathematics (EM) | 1.20<br>0.10 | 1,15,289-00<br>14,379-00 | —<br>— |
| 4. | M/s Praja-shakti, Vijaya-wada | X Telugu Maths<br>X Social Studies (EM) | 0.60<br>0.30 | 91,015-00<br>39,293-00 | —<br>— |
| 5. | M/s Mahesh Process | VII General Science (TM), VII Social Studies (EM) | 1.00<br>0.30 | 1,38,623-00 | — |
| 6. | M/s Munsif Offset | VII Mathematics(TM) | 1.30 | 1,24,317-00 | — |
| 7. | M/s Andhra Patrika, Hyderabad. | X Physical Science (TM), VII English Work Book. | 0.30<br>0.90 | 50,648-57<br>81,581-40 | —<br>— |
| 8. | M/s Andhra Patrika, Vijayawada. | X Social Studies (TM), X Biological Science. | 0.80<br>0.50 | 1,06,866-66<br>35,220-94 | —<br>— |
| 9. | M/s Andhra Bhoomi, Hyderabad. | VII Social Studies (TM) | 1.10 | — | 1,20,200-00 (Approx) |
| 10. | M/s Saiasat Press, Hyderabad. | VII Social Studies (TM) | 1.00 | —<br>— | 1,09,400-00 (Approx) (Bills Awaited) |
| | | | 12.80 | 10,74,235-57 | |

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, ప్రభుత్వ ముద్రణాలయాలకు తగినంత సామర్థ్యంలేదని అంటున్నారు. ఈ ముద్రణాలయాల కెపాసిటీ ఎంత? కెపాసిటీ యుటిలైజేషన్ ఎంత? యాజ్ ఆన్ టుడే మీ దగ్గరున్న మెషనరీ యుటిలైజేషన్ కెపాసిటీ ఎంత? అటువంటి కెపాసిటీ లేనప్పుడు, మీరు యింకెవరికో పంపించినప్పుడు టెండర్స్ కాల్ఫర్ చేశారా? ముద్రణాలయం యొక్క కెపాసిటీని పెంచే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వ దృష్టిలో వున్నదా?

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, మన ముద్రణాలయంయొక్క కెపాసిటీ, సుమారు 2 కోట్ల ప్రతులను ముద్రించగలదు. ప్రైవేటు ప్రెస్‌లకు యివ్వడానికిగల కారణం, పేపర్ కొరత, రోలింగ్ కెపాసిటీ తక్కువ వుండడం. ఒక పేజీ ప్రింట్ చేయడానికి ప్రభుత్వ ముద్రణాలయంలో 3.8 పైసలు ఖర్చుకాగా, ప్రైవేట్ ప్రెస్‌లో 2.4 పైసలు మాత్రమే ఖర్చు అవుతుంది. మన ప్రెస్‌లో ఖర్చు అధికం కావడానికి కారణం ఉద్యోగస్థులకు అధిక జీత భత్యాలను యివ్వడం, వోవర్ హెడ్ ఛార్జెస్, వీటిని మనం ఫేస్ చేయవలసి వుంటుంది. అందువల్ల ప్రైవేటు ప్రెస్‌లకు ముద్రణకు పర్మిషన్ యివ్వడం జరిగింది.

శ్రీ కె. ప్రభాకరరావు:- నేను అడిగింది కెపాసిటీ ఆఫ్ ది ప్రింటింగ్ ప్రెస్ ఎంత అనేది. యుటిలైజేషన్ ఎంత? పర్సెంటేజ్ ఆఫ్ యుటిలైజేషన్ ఎంత? ప్రింట్ చేయడానికి ఎవరికి ఎంత ఖర్చు అవుతుందనేది సమస్య కాదు. మీకు వుండే మెషనరీ కెపాసిటీని ఎన్ని గంటలు ఉపయోగించుకోగలుగుతున్నారు? ఎగ్జాక్ట్ యుటిలైజేషన్ ఎంత? మీ దగ్గర పూర్తిగా, సెంట్ పర్సెంట్ యుటిలైజేషన్ అయి, వర్కులోడ్ వుంటే యితరులకు యివ్వ వచ్చు. ఇతరులకు యిచ్చే సందర్భంలో టెండర్స్‌ను కాల్‌ఫర్ చేశారా? ప్రైవేటు ప్రెస్‌లకు యిచ్చినప్పుడు టెండర్స్‌ను కాల్‌ఫర్ చేయడం జరిగిందా? లేదా?

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, కావలసిన పేపర్స్‌కు టెండర్స్ పిలవడం జరుగుతుంది. మనకు ప్రభుత్వపరంగా ఒక టెక్నికల్ కమిటీ వుంది. వారు వెళ్ళి ప్రెస్‌లను ఎగ్జామిన్‌చేసి, మనకు కావలసిన కెపాసిటీ కలిగిన ప్రైవేటు ప్రెస్‌లను సెలెక్టు చేయడం జరిగింది, కానీ మనం అంటూ టెండర్స్‌ను పిలవడం జరగదు. మనకంటూ కమిటీ వుంది కనుక వారు ఎగ్జామిన్‌చేసి సర్టెన్ ప్రైవేట్ ప్రింటర్స్‌ను సెలెక్టు చేయడం జరుగుతుంది. ప్రత్యేక కెపాసిటీ రెండు కోట్లు అధ్యక్షా.

శ్రీ కె. ప్రభాకరరావు:- 2 కోట్ల కెపాసిటీకిగాను ఎంత ఉపయోగిస్తున్నారు? ఉపయోగించకపోతే, ఉపయోగించకపోవడానికి కారణం ఏమిటి? మ్యాన్ పవర్ లేదా? రెండు కోట్ల ప్రతులను మీరు ఎందుకు ప్రింట్ చేయడం లేదు? ఎందుకు చేయలేకపోతున్నారు? ఉన్నమెషినరీ పాడైపోయిందా? మనుషులు పని చేయలేకపోతున్నారా? లేక ఉద్యోగులు లాలూచీపడి ప్రైవేటు వారికి యిస్తున్నారా? Regarding the Government Printing Press what exactly is the capacity and what exactly is the percentage of your utilisation as on today? రెండు కోట్లకుగాను ఎన్ని చేయగలుగుతున్నారు? చేయలేకపోతే ఎందుకు చేయలేకపోతున్నారు? కావలసిన జీతాలు యిస్తున్నారా? మంత్రిగారు ప్రొడక్షన్ కాస్టు అంటూ ఏదో అంటున్నారు.

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, మన ప్రింటింగ్ ప్రెస్ కెపాసిటీ 2 కోట్లు మాత్రమే. పేపర్‌కొరత వున్నది. పేపర్ సకాలంలోవస్తే తప్పకుండా ప్రింట్ చేయడం జరుగుతుంది. పేపర్ సకాలంలో రానప్పుడు ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్‌లను సెలెక్టు చేయడం జరుగుతుంది.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, ప్రింటింగ్ ప్రెస్ కెపాసిటీ ఎంత? ఎందుకు ఫుల్ కెపాసిటీ యుటిలైజ్ చేయలేకపోతున్నారు?

శ్రీమతి పి· శమంతకమణి:– అధ్యక్షా, 2 కోట్ల ప్రతుల కెపాసిటీ మాత్రమే వుంది· అత్యధిక సంఖ్యలో పుస్తకాలు కావాలి కనుక, ఈ సంవత్సరం దాన్ని పూర్తి చేసుకోవడానికి ప్రైవేట్ ప్రింటర్స్‌కు యివ్వడం జరుగుతోంది·

శ్రీ కె· ప్రభాకరరావు:– అధ్యక్షా, There is the crux of the problem రెండుకోట్ల ప్రతులు ప్రింట్ చేయాలి· ప్రింట్ చేయడానికి ప్రభుత్వానికి కావలసిన కోటా దక్కడం లేదా? ఎన్ని ప్రింట్ చేస్తున్నారు? చేయలేకపోతే ఎలా?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ప్రైవేటు ప్రెస్‌లకు యివ్వవద్దు·

Mr. Deputy Sepeaker:- Time and again, he is coming up with the answer. Please sit.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– తమరు దయతో యింత సమయం యిస్తున్నందుకు థ్యాంక్స్·

శ్రీ కె· ప్రభాకరరావు:– ప్రింటింగ్ ప్రెస్ విషయంలో బిగ్ స్కాండల్ వుంది·

Mr. Deputy Speaker:- It does not pertain to the question Hour. Particulars are not available.

శ్రీమతి పి· శమంతకమణి:– ఈ సంవత్సరానికి మనయొక్క ప్రింటింగ్ ప్రెస్ ఒక కోటి 56 లక్షల టెక్స్ట్ పుస్తకాలను అచ్చు చేయడం జరుగుతుంది అధ్యక్షా· మిగతా ఒక కోటి 56 లక్షల టెక్స్ట్ పుస్తకాలను ప్రైవేటు ముద్రణాలయానికి యివ్వడం జరిగింది· ఎందుకంటే మాకు పేపర్ రావలసింది సకాలంలో రాదు కనుక మేము ముద్రణచేసి మార్కెట్‌కు యివ్వడం చాలా లేటు అవుతుంది అనే వుద్దేశంతో ప్రైవేటు ప్రింటర్సుకు యివ్వడం జరుగుతుంది·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 9·30 దాటింది కనుక క్లారిఫికేషన్‌కు అవకాశంలేదు· వారు ఇదివరకే అడిగారు·

## స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

### తిరుపతి, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం

305–బి

1706–వి· శ్రీ ఎం·వి·మైసూరారెడ్డి:– ఆర్థిక, విద్యుచ్ఛక్తి, ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని కొన్ని పదవులకు ఇంటర్‌వ్యూలు నిర్వహించిన విషయం నిజమేనా?

(ఆ) అయితే, ఏ పదవులకు ఇంటర్‌వ్యూలను నిర్వహించడం జరిగింది?

ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీ కె. రోశయ్య):– (అ) అవునండి.

(ఆ) లెక్చరర్ల పదవులకు.

డాక్టర్ యం.వి.మైసూరారెడ్డి:– అధ్యక్షా, యూనివర్సిటీస్ అటానమస్‌గా వుండాలని, రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా వుండి, మంచి చదువులు చెప్పించాలని, అందరమూ కోరుకొని, అందుకని అటానమస్‌గా వుండాలనుకున్నాము. అటానమస్ అంటే ప్రత్యేక జాగీరు అనుకొని, వైస్ ఛాన్సలర్స్ జాగీర్‌దారుల మాదిరిగా అనుకుంటున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ మహిళా యూనివర్సిటీలో జరిగిన యింటర్‌వ్యూస్ అధ్యక్షా. 7వ ప్రణాళిక క్రింద కొన్ని పోస్టులను, ఫిలప్ చేయవలసిందిగా ప్రభుత్వం పర్మిషన్ యిచ్చింది. దానికి యింటర్‌వ్యూస్ జరిపారు. అందులో ఎన్నో యిర్రెగ్యులారిటీస్ జరిగాయి. 7వ ప్లాన్‌లో లేకపోయినా, వుమెన్స్ స్టడీస్ పోస్టును ఫిలప్ చేయడం జరిగింది. సెరీకల్చర్ విషయంలో ప్రభుత్వం పర్మిషన్ యిచ్చింది. సెరీకల్చర్‌లో రెండుపోస్టులకు ప్రభుత్వం పర్మిషన్ యిస్తే ఎడ్వర్‌టైజ్‌చేసి పిలవలేదు. కమ్యూనికేషన్స్ విషయంలో ఒక పోస్టుకు ప్రభుత్వం పర్మిషన్ యిచ్చింది. సోషల్‌వర్క్ పోస్టు విషయంలో అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చినప్పుడు తెలుగుభాషా పరిజ్ఞానం వున్నవారు మాత్రమే ఈ పోస్టుకు అప్లయ్ చేయాలని కోరడం జరిగింది. తెలుగు మాట్లాడడం కూడా రాని మహిళను ఈ పోస్టుకు సెలెక్టు చేశారు అధ్యక్షా. తెలుగు ట్రాన్స్‌లేషన్ విషయంలో, 30 మంది తెలుగు ట్రాన్స్‌లేషన్‌లోను, లింగ్విస్టిక్స్‌లోను డాక్టరేట్స్ పొందుతే, వారిని సెలెక్టు చేయకుండా, క్రిస్టియన్ సాంగ్సులో డాక్టరేట్ పొందిన మహిళకు యిచ్చారు. ఇంటర్‌వ్యూకు మూడురోజుల ముందు డాక్టరేట్ పొందిన ఆమెను సెలెక్టు చేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఎడ్‌హాక్ బేసిస్‌మీద 5 సంవత్సరాలుగా అదే యూనివర్సిటీలో పని చేస్తూ వుండే వారికి యివ్వకుండా, 5 నెలల క్రిందట పని చేసిన వ్యక్తులకు యిచ్చినట్లు మాకు సమాచారం వచ్చింది. అది వాస్తవమేనా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నాకు ఈ పోస్ట్సు వివరాలు, కాని, వాళ్ల వాళ్ల వ్యక్తిగతమైన క్వాలిఫికేషన్స్, లెస్ క్వాలిఫైడ్ పీపుల్‌ను సెలెక్టు చేశారు, మోర్ క్వాలిఫైడ్ పీపుల్‌ను సెలెక్టు చేయలేదు అనేది కాని, తెలుగు నోయింగ్ పీపుల్‌ను సెలెక్టు చేయలేదు అనేది కాని, ఈ సమాచారం నా దగ్గర రెడీగా లేదు. వారు సమాచారం నాకు యిస్తే, నేను తప్పకుండా వైస్ ఛాన్సలర్‌గారిని ఏమి జరిగిందీ క్లారిఫై చేయవలసిందిగా కోరతాను.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, నేను యిచ్చింది సమాచారమే. ఇవన్నీ వాస్తవాలు, రికార్డెడ్ ఎవిడెన్సుతో నేను చెబుతున్నాను. వీటిమీద విచారణ చేయిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు డిటెయిల్స్ యివ్వండి.

డాక్టర్ యం.వి.మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఒక్కొక్క యిస్యూ రిపీట్ చేస్తూ మంత్రిగారి దృష్టికి తేసుకువచ్చాను. వైస్ ఛాన్సలర్‌గారు ఘోరాలు చేశారు, యూనివర్సిటీ తమ స్వంత జాగీరు అన్నట్లుగా నడుపుకున్నారు. దీనిమీద విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సెలక్షన్ ప్రొసెస్ పూర్తిఅయి, దాన్ని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కూడా అప్రూవ్ చేయడంవరకు జరిగింది. అందరికి లెటర్స్ ఆఫ్ ఎపాయింట్‌మెంట్ యిచ్చారా, లేదా అనేది, ఆ సమాచారం నా దగ్గరలేదు. ఏది ఏమైనప్పటికీ, గౌరవసభ్యులు

బాధ్యతతో చాలా సమాచారం సేకరించి ఈ ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి, మేము వాటిని సీరియస్ ఎలిగేషన్స్‌గా తీసుకుంటున్నాము. మేము ఈ విషయాలు పరిశీలన చేస్తాము. ముందుగా మేము ఎక్స్‌ప్లనేషన్ అడుగుతాము. తరువాత, ఆవిడ ఎక్స్‌ప్లనేషన్ తృప్తికరంగా లేకపోతే, దానిపైన చట్టపరంగా విచారణ చేయించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

---

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర) :– అధ్యక్షా, 7వ ప్రణాళికలో, యూనివర్సిటీ వారు ప్రభుత్వాన్ని ఎన్ని పోస్టులు అడిగారు? ప్రభుత్వంవారు ఎన్ని పోస్టులకు పర్మిషన్ యిచ్చారు? అందులో ఎన్నిపోస్టులు ఫిలప్ చేశారు?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఏడవ ప్లాన్ టోటల్ పోస్టులు ఎన్ని అడిగిందీ సమాచారంలేదు, కాని సంపెర్ ఎబవుట్ 1989లో, అప్పట్లో ప్రభుత్వం కొన్ని ఆరోపణలు వస్తే, ప్లాన్ పోస్టులు ఫిలప్ చేయవద్దని చెప్పి యిన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ప్లాన్ పీరియడ్ అయిపోతున్నది కనుక, ప్లాన్ అసిస్టెన్స్ మనం కోల్పోతాము అనే భావంతో యూనివర్సిటీవారు పదే పదే, బ్యాన్ లిస్ట్ చేయవలసిందిగా అడుగుతూ వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యిటీవల ప్రొఫెసర్ పోస్టు ఒకటి, రీడర్స్ పోస్టులు రెండు, లెక్చరర్స్ పోస్టులు 19, వీటికి బ్యాన్ లిఫ్టుచేసి రిక్రూట్‌మెంట్‌కు పర్మిషన్ యివ్వడం జరిగింది.

10 అయితే దీనిలో అప్పాయింటుమెంట్సు ఎన్ని చేసారనే మాట అడిగారు. ప్రొఫెసర్సులో ఒక పోస్టు ఉంది. ఆ ఒక పోస్టు ఎలిజిబుల్ క్యాండిడేట్సు లేకపోవడంవల్ల ఫిలప్ చేయలేదు. రీడర్స్ పోస్టులు రెండింటికి బ్యాన్ లిఫ్ట్‌చేసి రిక్రూట్‌మెంటు చేసుకోమని చెప్పాము. ఆ రెండింటికీ క్వాలిఫైడ్ క్యాండిడేట్సు లేనందువల్ల ఫిలప్ చేయలేదు. 19 లెక్చరర్ పోస్టులకు పర్మిషను ఇచ్చాము. వాటిలో 14 పోస్టులు మాత్రమే ఫిలప్ చేయడం జరిగింది. దీనిలో హ్యుమానిటీస్, లెక్చరర్ ఇన్ లా ఒక పోస్టు అడ్వర్‌టైజ్ చేసారు, ఆ ఒక్క పోస్టు ఫిలప్ చేయడం జరిగింది. లెక్చరర్ ఇన్ సోషల్‌వర్కు ఒక పోస్టు అడ్వర్‌టైజ్ చేసారు కాని ఇద్దరిని రిక్రూట్ చేయడం జరిగింది. ఈ సమాధానం చూడగానే నాకు కూడా సందేహం కలిగింది. ఒక పోస్టుకు అడ్వర్‌టైజ్‌చేసి ఒకరిని రిక్రూట్ చేయాలి కాని ఇద్దరిని రిక్రూట్ చేయడం ఎలాగ సబబు అనేమాట నాకు కూడా స్ట్రయిక్ అయింది. నేను కూడా వైస్‌ఛాన్సలర్‌ను ఎక్స్‌ప్లనేషను అడుగుతున్నాను. అలాగే లెక్చరర్ ఇన్ ఇంగ్లీషు ఒక పోస్టు అడ్వర్‌టైజ్‌చేసి ఒకపోస్టు ఫిలప్ చేసారు. బి.ఇడి స్పెషల్ ఎడ్యుకేషనులో రెండు పోస్టులు అడ్వర్‌టైజ్‌చేసి ఎవరూ అర్హత కలిగిన క్యాండిడేట్సు లేరనే భావంతో సెలక్టు చేయలేదు. ఉమెన్ డెవలప్‌మెంటు స్టడీస్‌లో రెండు పోస్టులు అడ్వర్‌టైజ్‌చేసి ఆ ఇద్దరినీ సెలక్టు చేసారు. తెలుగు ట్రాన్స్‌లేషనుకు ఒక పోస్టు అడ్వర్‌టైజ్‌చేసి ఒకరిని తీసుకున్నారు. అసిస్టెంటు ఫిజికల్ డైరెక్టరులో ఒక పోస్టుకు అడ్వర్‌టైజ్‌చేసి ఒక పోస్టుకు తీసుకున్నారు. అలాగే లెక్చరర్ ఇన్ కంప్యూటర్ సైన్సులో రెండు పోస్టులకు అడ్వర్‌టైజ్‌చేసి ఇద్దరినీ తీసుకున్నారు. మైక్రో బయాలజీలో రెండు పోస్టులకు అడ్వర్‌టైజ్‌చేసి ఇద్దరిని తీసుకున్నారు. ఎప్పుడు మాదమెటిక్సులో ఒక పోస్టు అడ్వర్‌టైజ్‌చేసి ఒకరిని తీసుకున్నారు. ప్రభుత్వం పర్మిషను ఇచ్చింది 19 పోస్టులకు. కాని రిక్రూట్‌మెంట్ చేసింది 14 మందిని. 14 పోను మిగిలినది ఏమి అయిందనే మాట అడిగినప్పుడు – 1988లో వీటిని ఫిలప్ చేయడం జరిగింది. అందువల్ల మిగిలినటువంటి

వాటిని ఇప్పుడు ఫిలప్ చేసామని అంటున్నారు. ఏమైనా లెక్చరర్ ఇన్ సోషల్ వర్కుకు ఒక పోస్టును అడ్వర్‌టైజ్‌చేసి ఇద్దరిని సెలక్టు చేయడం అనేది ఎలాగ జరిగిందో నేను తెలుసు కొనడానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:– 19 లెక్చరర్ పోస్టులకు 14 పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. ఇంకొక 5 పోస్టులు ఫిలప్ చేయలేదని అన్నారు. ఈ 5 పోస్టులకు ఇంతకు ముందు జరిగినట్లు చెబుతున్నారు. వాటిని వారు అక్రమంగా చేయడానికి అవకాశాలు ఉన్నాయి. గౌరవనీయులైన మంత్రిగారు చెప్పినట్లు ఒక పోస్టుకు బదులు రెండు పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. లేకపోతే అవసరం ఉన్నవి ఫిలప్ చేయకపోవడం జరిగింది. లేకపోతే వారికి కావలసిన వారికి రిజర్వుచేసి పెట్టుకున్నారా? ఈ 5 పోస్టులు. అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, సబ్జెక్టు టు ఫర్దర్ కన్‌ఫర్మేషను ఈ 5 పోస్టులు వేకెంటుగా లేవు. ఇదివరలో – 1988లోనే ఈ 5 పోస్టులకు రెగ్యులర్‌గా అడ్వర్‌టైజ్‌చేసి ప్రొసీజరల్‌గా సెలక్టు చేసాము, 19 ప్లాన్ పోస్టులకు గాను 5 పోతే మిగిలిన 14 పోస్టులు వేకెంటుగా ఉన్నాయి, అందువల్ల ఆ 14 పోస్టులు ఫిలప్ చేసామని చెబుతున్నారు. అయినప్పటికీ ఆ 5 పోస్టులకు ఎప్పుడు జరిగిందీ, ప్రొసీజరల్‌గా, సక్రమంగా ఫాలో అయ్యారా లేదా అనే ఇన్ఫర్మేషను తప్పకుండా ప్రభుత్వం తెప్పిస్తుంది.

డాక్టర్ కె. మదన్‌మోహన్‌రెడ్డి (రాజంపేట):– అధ్యక్షా, బ్యాన్ ఉన్నప్పుడు ఈ 5 పోస్టులు ఎలాగ ఫిలప్ చేస్తారు? ఇరెగ్యులారిటీస్ ఉన్నాయని మినిస్టరుగారు ఒప్పుకున్నప్పుడు మళ్ళీ ఇంటర్‌వ్యూస్ ఎందుకు పిలవకూడదు?

శ్రీ కె. రోశయ్య:– నేను ఇందాకే మనవిచేసాను. 1988 ప్రాంతంలో ఈ 5 పోస్టులకు సెలక్షను చేయడం జరిగిందని టెలిఫోనులో చెప్పారు. అప్పుడు మాత్రం బ్యాన్ లేదు. 1989, తరువాత మిగిలిన పోస్టులకు బ్యాన్ పెట్టడం జరిగింది. ఏమైనప్పటికీ గౌరవసభ్యులు చెప్పినట్లుగా వీటి విషయంలో ఎక్స్‌ప్లనేషను తీసుకొని త్వరగా చూసి అది తృప్తికరంగా లేకపోతే ఒక ఎంక్వయిరీ వేయించడానికి నాకు అభ్యంతరం లేదు. దానిని పరిశీలన చేయిస్తాననేటటువంటి మాటగా నేను హామీ ఇస్తున్నాను.

డాక్టరు ఎమ్. వి. మైసూరారెడ్డి:– మంత్రిగారు చెప్పే సమాధానాలతో ఎన్నో ఇరెగ్యులారిటీస్ జరిగినట్లు తెలుస్తున్నది. 19 పోస్టులకు పర్మిషను ఇస్తే 5 పోస్టులు ముందే ఫిలప్ చేసామని అంటున్నారు. మిగిలిన 14 పోస్టులకు పర్మిషను అడుగుతున్నారని అంటున్నారు. చూస్తే ఇదంతా ఇరెగ్యులారిటీ అనేది కనిపిస్తున్నది. ఇరెగ్యులర్‌గా ఎన్నో పోస్టులకు సెలక్టు చేసారు. ఇప్పుడు పరిశీలనలోకిపోతే ఎన్నో సంవత్సరాలు పడుతుంది. అందుచేత తక్షణం అవి క్యాన్సిల్‌చేసి లేకపోతే ఎబెయన్సులో పెట్టించి విచారణ జరిపిస్తారా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఏమి చేయాలని అన్నా లీగల్‌గా జాగ్రత్తగా ఆలోచించి చేయాలి.

డాక్టరు ఎమ్. వి. మైసూరారెడ్డి:– అపాయింటు చేసేప్పుడు వారు ఇల్లీగల్‌గా చేసివేసారు. వారి జాగీర్దారు మాదిరిగా చేసుకున్నారు. చేసుకొని మళ్ళీ లీగల్‌గా ఆలోచన చేయలేదని అంటే ఎట్లాగ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంటు లీగల్‌గా చర్యలు తీసుకోవాలి కదా?

డాక్టరు ఎం.వి.మైసూరారెడ్డి:– అక్కడ వైస్‌ఛాన్సలర్ అటానమస్, మా జాగీర్దార్– యూనివర్శిటీ అని తీసుకున్నారు. ఇక్కడికి వచ్చేప్పటికి మేము చట్టాలు చూడాలని అంటే అన్యాయం జరుగుతున్నది కదా అధ్యక్షా. న్యాయం జరగవలసిన అవసరం ఉంది కదా. వారి బంధువులను వేసుకుంటామని అంటే ఎలాగ? అంతా ఇరెగ్యులర్‌గా వారికి బుద్ధి పుట్టినటువంటివారిని వేసుకుంటే ఎలాగ?

శ్రీ కె. రోశయ్య:– నేను ఈరోజు టెలిఫోనుమీద ఇన్‌స్ట్రక్షన్సు ఇప్పించి ఈవేళ ఉన్నటువంటి స్టేజిలో ఆపుచేయించి దానిమీద ఒక నివేదిక తెప్పించి చూసి తరువాత అవసరమైన చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు ముగిసినవి.

---

## సంతాప ప్రతిపాదనలు

(1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వి. వెంకటరెడ్డిమృతిపట్ల సంతాపము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వి. వెంకట రెడ్డిగారిమృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైనవారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ వి.వెంకటరెడ్డిగారు కమలాపురం నియోజకవర్గంనుంచి 1962, 1983 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో శాసనసభకు ఎన్నికైనారు. ఆయన గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఏప్రిల్ 17వ తేదీన ప్రొద్దుటూరులోని ఒక ప్రయివేటు నర్సింగు హోంలో మరణించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషములు మౌనం పాటిద్దాము.

(గౌరవ సభ్యులు సంతాపసూచకముగా రెండు నిముషములు నిలబడి మౌనం పాటించారు)

(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నందివాడ సత్యనారాయణరావుగారి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ నందివాడ సత్యనారాయణరావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ నందివాడ సత్యనారాయణరావుగారు 1962వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో రామచంద్రాపురం నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు. ఆయన మితభాషి, సహృదయులు.

ఆయన రామచంద్రాపురం మున్సిపల్ చైర్మన్‌గా కూడా పని చేసారు. ఆయన ఏప్రిల్ 14వ తేదీన గుండెపోటుతో కాకినాడలో మరణించారు. ఆయన వయసు 80 సంవత్సరాలు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషములు మౌనం పాటిద్దాము.

(గౌరవ సభ్యులు సంతాప సూచకముగా రెండు నిముషములు నిలబడి మౌనం పాటించారు)

### వైద్య, ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన

### వైద్య విద్యార్థి శ్రీ పి. అనువ్రతరెడ్డి బదిలీ గురించి

Sri Nallapareddi Srinivasulu Reddy:- Sri P. Anuvrath Reddy, a Medico, Kempagowda Institute of Medical Sciences, Bangalore, has made a request for his transfer from Kempagowda Institutes of Medical Sciences, Bangalore to Osmania Medical College, Hyderabad, on health grounds.

2. Keeping in view the guidelines issued by Government and recommendations of Medical Council of India for effecting transfers of Medicos from one Medical College to another Medical College under another/same University and the following precedent cases and also the fact that the Government are competent to create seats to the extent of 5% of the total seats of a college subject to a maximum of 5 students in any one Medical College in one year-without prior concurrence of the Medical Council of India, the request of Sri P. Anuvrath Reddy was considered on health grounds and orders were issued in G.O.Ms.No.238, HM&FW dated 7-4-1990 for creation of one seat in Osmania Medical College, Hyderabad, as there are no real vacancies:-

| Name of the Student | From | To | G.O.No. and Date |
|---|---|---|---|
| Dr.P. Vinaya kumar, P.G.in M.S. (Genl Surgery) | Bangalore Medical College/ Victoria Hospital, Bangalore. | Osmania Medical College/ Osmania General Hospital, Hyderabad. | G.O.Rt.No.1476 M&H dated 30-8-1985. |
| Sri V. Ramesh Kumar | Raja Muttaiah Dental College Tamilnadu. | Government Dental College and Hospital, Hyderabad. | G.O.Rt.No.2106, M&H, dated 1-12-1983. |
| Sri Manoj Kumar | Government Medical College, Srinagar. (in the vacancy caused) | Gandhi Medical College, Hyderabad. | G.O.Rt.No.1076, M&H, date 3-7-1985. |

| Name of the Student | From | To | G.O.No. and Date |
|---|---|---|---|
| Kumari P.V. Rajyalakshmi | Rangaraya Medical College, Kakinada. | Osmania Medical College, Hyderabad. | G.O.Rt.No.1163, dated 10-7-84 |
| Kumari A. Ramadevi | Kurnool Medical College, Kurnool. | Guntur Medical College, Guntur. | G.O.Rt.No.1199, M&H, dated 17-7-1984 |
| Sri V. Sarath | Rangaraya Medical College, Kakinada. | Guntur Medical College, Guntur. | G.O.Rt.No.1599, dated 18-9-1984 |
| Kumari P. Madhavi | Kurnool Medical College, Kurnool. | Andhra Medical College, Visakhapatnam | G.O.Rt.No.1846, dated 12-11-1984. |
| Kumari A. Suneetha Devi | Sri Venkateswara Medical College, Tirupati | Osmania Medical College, Hyderabad. | G.O.Rt.No.1875, dated 15-11-1984. |

10.20 ఉ. ఇవి ఇంతకు ముందు ప్రభుత్వంలో ప్రిసిడెంట్స్ ఉన్నాయి. ఇందులో మొదటి రెండు ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర యూనివర్శిటీల నుంచి ట్రాన్స్‌ఫర్ చేసినవి. సీట్స్ క్రియేట్‌చేసి కూడాను.

Sri Ch. Vidyasagar Rao:- This is clearly misleading the House. హెల్త్ గ్రౌండ్స్ అన్నారు - మాకు అవకాశం ఇవ్వాలి మాట్లాడటానికి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు ఎంట్రెన్స్ కాకుండా, డొనేషన్ కట్టి వచ్చిన వారేనా చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిమీద చర్చకు అవకాశం ఉండదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము చెప్పిన ఇష్యూమీదనే స్టేట్‌మెంట్ ఇచ్చారు కనుక మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి.

Mr. Deputy Speaker:- If you are not satisfied with the statement, you know, you have got some other means.

(ఇంటరప్షన్స్)

You can come again through some other rule. స్టేట్మెంట్‌మీద చర్చ రూల్స్ ప్రకారం సాధ్యం కాదు.

Sri D.K. Samarasimha Reddy:- May I make a submission Sir? I am not coming in your way (pointing out to Sri Ch. Vidyasagar Rao). నేను చెప్పిన తరువాత మీకు కూడా అవకాశం వస్తుంది. మీరు చెప్పవచ్చు.

(ఇంటరప్షన్స్)

Sir, with your permission, may I make a submission?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సప్లిమెంటరీస్‌కు రూల్స్ ప్రకారం అవకాశంలేదని చెప్పాను.

Sri D.K. Samarasimha Reddy:- Members have raised a question on the Floor of the House the other day.

Sri Mohd. Amanulla Khan (Chandrayanagutta):- This is misleading the House Sir.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మిస్‌లీడ్ చేస్తున్నారు.....

Sri Mohd. Amanulla Khan:- It is not the proper way. This is misleading.

Mr. Deputy Speaker:- You have got ample opportunity to come through other rules. If you are not satisfied with the Statement, you have got so many means.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి: అధ్యక్షా, నాదొక సజెషన్....

(Sri K. Vidhyadhara Rao, Sri N. Chandrababu Naidu and Sri Ch. Vidyasagar Rao stood up and started speaking)

Mr. Deputy Speaker:- You want clarification on that? What the Hon'ble Minister says, we know.

Sri D.K. Samarasimha Reddy:- I would like to appeal to the Hon'ble Members.

Sri Ch. Vidyasagar Rao:- Point of order.

Mr. Deputy Speaker:- Please wait a minute.

Sri Ch. Vidayasagar Rao:- I want a ruling from the Chair.

Sri D.K. Samarasimha Reddy:- After I said, definitely, they would be given opportunity.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రి స్టేట్‌మెంట్‌మీద క్లారిఫికేషన్సుకు అవకాశం ఇవ్వాలని అంటున్నారు. దానికి రూల్స్ పర్మిట్ చేయమని నా అభిప్రాయం చెప్పాను. మంత్రి ఏమి చెపుతారో విని తరువాత మీరు ఏమి చెప్పాలో చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy:- That is what I am saying, Sir.

Mr. Deputy Speaker:- Every member has got the responsibility.

Sri D.K. Samarasimha Reddy:- According to the assurance which has been given to the House, the Hon'ble Minister has risen and made a statement and a copy of which is already circulated. Once the statement is made by the Minister, there are certain courses open to the legislators. I do not want them to be totally satisfied. They have got some other method in raising it. Accordingly they have given 304 already. According to the discretion of the Speaker and as per the rules, it will be considered. But, under the Rule 298, once a statement is made by the Minister, the question of debate will not arise. Sir, on their notice, it is upto you to take a decision. We are not going to hide anything. గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను.- Let us go to the business.

Sri Ch. Vidyasagar Rao:- Since, I requested the Speaker, I must be given an opportunity.

Mr. Deputy Speaker:- You raise the subject during the Zero Hour. You have also given a 304.

Sri Ch. Vidyasagar Rao:- To protect my interests, will you direct the minister to say something?

Mr. Deputy Speaker:- There is no use adjudicating here. You can give another 304. You are not deprived. It is no use adjudicating it in the Assembly.

Sri Ch. Vidyasagar Rao:- Point of order on a matter of urgent public importance.

Mr. Deputy Speaker:- I have been stating that there is no debate on the statement. That is my view of the matter. But, you have got a right to bring it by some other means and by some other rule.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రెండు సెకండ్లు మైక్ ఇవ్వండి, సర్....

Mr. Deputy Speaker:- We must follow the rules.

Sri N. Chandrababu Naidu:- Rule....

Mr. Deputy Speaker:- Please give me the rule position; I will give you the opportunity. You are not in a position to satisfy me with the rule position.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేము అపోజిషన్ పార్టీస్......

Sri D.K. Samarasimha Reddy:- Even opposition also is governed by the rule of law. we are not governed by the Jungle Law.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇంతకుముందు నాకు పర్మిషన్ ఇస్తా మన్నారు.

Mr. Deputy Speaker:- We have also got the precedents and practices. On a statement made by the Minister, there is no opportunity for clarifications or anything.

(Sri Ch. Vidyasagar Rao and Sri A. Madhava Reddy stood up and continued speaking)

Mr. Deputy Speaker:- Nothing will go on record. Negeswara Rao garu, I want you to tell the rule position, whether there is any opportunity for......

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ అనుమతితో ఒక మాట చెబుతాను. There 10-30
are precedents in this House also. కన్వెన్షన్స్ ఉన్నాయి. సి.ఎం.గారు ఉ. మొన్న స్టేటుమెంటు యిచ్చిన తర్వాత కూడా మీరు క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిచ్చినారు. వారు కూడా అంగీకరించినారు. కనుక దయతో మీ యిన్‌హెరెంట్ పవర్స్‌తో క్లారిఫికేషన్స్‌కు అవకాశం యివ్వాలి. Already the matter is raised under 304.304 రెయిజ్ చేసిన దానికి మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. స్టేటుమెంటు రూపేణా రావడంచేత మా హక్కు ప్రెజుడిస్ చేస్తున్నారనే పరిస్థితి యేర్పడు తున్నది. నేను క్లారిఫికేషను అడుగుతున్నాను. ఈ అప్లికేషను ఒకటే పెండింగు ఉన్నదా? యింకా యేమైనా పెండింగు ఉన్నాయా? చెప్పాలి.

Sri Ch. Vidyasagar Rao:- Because I raised it, you do not want to give me an opportunity? Is it justice on the part of the Chair.

Mr. Deputy Speaker:- You could have shown the rule.

Sri Ch. Vidyasagar Rao:- I am prepared to show you the rule.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారికి అవకాశం యిచ్చినాను. ఆయన ఎవ్వేల్ చేసుకున్నారు.

(ఇంటరప్షన్స్)

విద్యాసాగర్‌రావుగారూ, మీరు రూలు ప్రొవిజన్‌మీద చెప్పండి. సబ్జక్ట్‌లోకి పోవద్దు...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులము సభ పొందాతనాన్ని కాపాడవలసిన భారం మా మీద ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అందరిమీద ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను బి.జె.పి. పక్షానికి నాయకుడుని. నేను దాదాపు 15 నిముషములు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు అనవసరంగా......

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది అనవసరం కాదు. నా బాధ చెప్పుకుంటున్నాను. మీరు వినకపోతే వేరే విషయం. మీకే కాదు, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టరుగారికి చెప్పు కుంటున్నాను. మీ దగ్గర మైక్ ఉంది. నేను 15 నిమిషములు మాట్లాడటానికి యీ మైక్ యివ్వకపోతే నాకు గొంతు నెప్పి పెడుతూ ఉంటే మాట్లాడుతున్నాను. ఈ దుస్థితి నాకు పట్టింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 20 మంది మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. 20 మందికి మాట్లాడడానికి అవకాశం యిస్తే సభ యెట్లా నడుస్తుంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను పాయింట్ ఆఫ్ ఆర్డరు అన్నాను. రూలు పొజిషన్ చెబుతాను, నాకు హక్కు ఉంది అన్నాను. నా హక్కు గురించి చెప్పుకునే అవకాశం యివ్వకపోతే యిది మంచి పద్ధతికాదని మనవిచేస్తున్నాను. నా నిరసనను తెలుపుతున్నాను. దీనిలో 1 అండ్ 2 అది యింటర్ స్టేట్ ట్రాన్సఫర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అక్కడే విద్యాసాగర్‌రావుగారూ.....

Sri Ch. Vidyasagar Rao:- Only one and two are inter-State transfers. All the remaining relate to.....

Mr. Deputy Speaker:- You are not able to satisfy me about the rule position. You are going on criticising the statement of the Minister and you are misusing the opportunity given to you.

Sri Ch. Vidyasagar Rao:- I know the rule position. You have got discretionary powers. Do you think it is not an important matter? Which rule you want. I am questioning the Chair.

Mr. Deputy Speaker:- Show me a rule which enables you to ask clarification and bring it into discussion? I want that Rule. There is no such Rule. You are not able to satisfy me on that aspect and you are straight away going to the subject.

Sri Ch. Vidyasagar Rao:- You have got residuary powers. You can use your discretion. It is a fit case wherein you have to use your discretion.

Mr. Deputy Speaker:- They are not to be misused. They have to be used very sparingly.

Sri Ch. Vidyasagar Rao:- When the Government is abusing their powers and misusing their powers, do you want to support it. What are the humanitarian grounds and what are the medical grounds I want to know. Le the State people know హ్యుమనటేరియన్ గ్రౌండ్స్ అంటే అర్థం యేమిటి?

Mr. Deputy Speaker:- I am withdrawing the mike to Mr. Vidyasagar Rao. You have been arguing that I have not given you the mike, but when once I gave it, you are using it for a different purpose. You are misusing the mike. I gave you mike for the purpose of satisfying me about the rule position as to whether a discussion or clarification is possible on the statement made by the Minister, but without touching that, you are discussing the demerits of the statement. I don't permit that at all. We have not come to that stage. You have been telling that I am not giving you the opportunity, but when once I gave it, you are misusing the opportunity for a different purpose. That is not proper, Mr. Vidyasagar Rao.

Sri Ch. Vidyasagar Rao:- I request the Hon. Chair not to repeat such words.

(Repeated interruptions from the Opposition Benches)

Mr. Deputy Speaker:- The Members who are not satisfied with the statement are at liberty to take appropriate course and resort to the Rules which are available to them. There is no question of discussion or clarification on the statement made by the Minister. Rules do not permit it. I request all the Members who are not satisfied to come through proper notice under proper Rules so that they can be considered and discussion can be allowed.

Sri Ch. Vidyasagar Rao:- I want to make one request.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏ విషయం అయితే జీరో అవర్‌లో తీసుకుని రావడం జరిగిందో దానికి మినిష్టరుగారికి జవాబు చెప్పమనడం, స్టేటుమెంటు మీద డిస్కషన్‌కు అవకాశం యిమ్మని అడగడం. After all, this is a matter arising out of zero hour mention. There is a limit for zero hour mention.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

Mr. Deputy Speaker:- I am sorry. If you are not satisfied with the statement, you have so many other methods. You adopt those methods in a lawful manner according to the Rules and bring in for discussion.

Sri Ch. Vidyasagar Rao:- I will satisfy you with regard to the Rules.

Mr. Deputy Speaker:- You are going into the discussion, but not the Rules.

(Interruptions from the Opposition Benches, Most of the Opposition Members were on their legs trying to speak)

Mr. Deputy Speaker:- Nothing will go on record.

శ్రీ. కె. విద్యాధరరావు:- సభా కార్యక్రమాలు సక్రమంగా జరగాలి అంటారు. కానీ మినిష్టరుగారికే మైక్ యిస్తారు. మాకు యివ్వరు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వారు ప్రతిపక్ష ఉపనాయకులు. సభ మౌందాతనాన్ని కాపాడాలి. వారు సంబోధించే పద్ధతి సభా గౌరవానికి తగినట్లుగా లేదు. వారు సభాధ్యక్షుని సంబోధించే పద్ధతి బాగాలేదు. అది పద్ధతి అనుకుంటే మిగిలిన ప్రతిపక్ష నాయకులను కూడా యింటర్‌వీన్ అయి చెప్పమనండి. ఇది సాంప్రదాయమా? సభను నడుపుకునే వ్యవహారం యిదేనా? మిగిలిన ప్రతిపక్ష నాయకులను చెప్పమనండి. అధ్యక్షా, తాము విద్యాసాగర్‌రావుగారితో మాట్లాడుతున్నారు, వారు మీరు మాట్లాడండి. వారేదో మాట్లాడుతున్నారు, మీరు వినండి, అభ్యంతరం లేదు. కాని మధ్యలో మిగిలిన ప్రతిపక్షాలు ఊరికే కూర్చున్నా, ఒక ప్రధాన ప్రతిపక్షం పేరుతో ఉన్నటువంటి వారు సభాధ్యక్షున్ని సంబోధించే పద్ధతి మాత్రం సభా గౌరవానికి అనుగుణంగాలేదు. ఇది సభ మౌందాతనాన్ని దెబ్బతీస్తోంది; అని మేము చెప్పగలము. కాని సభ గౌరవాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. కాబట్టి వారిని సభా గౌరవాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Let the House come to Order. I request all the Members to help me to bring the House into order.

Sri Ch. Vidyasagar Rao:- You are not giving me the mike, but the Minister is given the mike.

(Repeated interruptions from the Opposition)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, మీరు సమరసింహారెడ్డిగారు చెప్పింది వింటున్నారు. మాకు మైకు యివ్వరు.....

Mr. Deputy Speaker:- Don't make false allegations against the Chair. I will have to take action against you Mr. Madhava Reddy. Please mind it. Please be within your limits, otherwise

I will have to take action against you. You are making allegations derogatory to the Chair and also derogatory to the House.

(Sri A. Madhava Reddy rose from his seat and insisted to speak)

Sit down first. I ask you to sit down first. If you don't sit down, I will have to name you. I want all the Members to resume their seats otherwise I will have to name you. I will have to name the persons who are defying the Chair.

(Shoutings from the Opposition)

Don't shout. This House is not for shouting.

(Mr. Deputy Speaker on his legs)

విద్యాధరరావు గారు - జీరో అవర్ తీసుకుని రావడం - ఎట్ రేండమ్ మీ యిష్టము 10·40
వచ్చినట్లు మాట్లాడడం, యిదేమి పద్ధతి. మొదటహౌస్ ఆర్డరులోకి రావాలి. అందరూ ఉ-
లేస్తే ఎట్లాగు?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, తమరు కూర్చుని మాట్లాడండి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- మైక్ యివ్వలేదంటున్నారు. మైకు యివ్వలేదంటే ఎట్లాగండి. మీరు ఇనిసిస్టుచేసి మైకు తీసుకుంటున్నప్పుడు - You are using the mike for a different purpose and misusing the permission given to you. నేను మైకు విద్యాసాగరరావుగారికి యిచ్చినప్పుడు వారు క్లారిఫికేషను అంటే మినిష్టరుగారు స్టేటుమెంటు యిచ్చిన తరువాత క్లారిఫికేషనుకు అవకాశం ఉందా? ఆ విషయాన్ని వదలిపెట్టండి. స్టేటుమెంటు గురించి చర్చించకండి. మీరు స్టేటుమెంటు గురించి చర్చించబోతున్నారు. Is it not misusing the opportunity given to you. Is it not abusing the opportunity given to you. You are time and again behaving in an indisciplined manner and speaking in a derogatory manner against the Chair. It does not become of a main Opposition Party to defy the Chair. I request all the Members to maintain silence and resume their seats.

Sri K. Vidyadhara Rao:- I am citing the rule position.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- దీనిమీద క్లోజ్ చేశాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

Mr. Speaker:- Please speak that aspect only.

Sri Ch. Vidyasagar Rao:- I will show you the Rules.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మీ పేరు ధర్మారావుగారు. మాకు అధర్మం చేయవద్దు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు రూల్ పొజిషను చెప్పి శాటిస్ఫై చేయండి. క్లారిఫికేషనులోకి, డిస్కషన్‌లోకి పోకండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సబ్జెక్టులోకి పోవడంలేదు.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):- శాసనసభ అంటే గౌరవంలేదు. ఛైర్‌ను డిఫై చేస్తున్నారు.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- దామోదరరెడ్డి గారూ, దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను సబ్జెక్టులోకి పోవడం లేదు. తమరు పర్మిషను యిస్తే పోతాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ యిష్టం.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ యిష్టమంటారేమిటి?

Mr. Deputy Speaker:- I have permitted Mr. Vidyasagar Rao.

Sri Ch. Vidyasagar Rao:- You are not supposed to ill-treat me and harass me like this. I am also a Member.

Mr. Deputy Speaker:- I never ill-treated anybody.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు మైక్ యివ్వకపోతే అది ఇల్‌ట్రీట్‌మెంట్ అవునా కాదా? ప్రజాస్వామ్య పద్ధతిలో నా బాధను నేను తెలుపుకోవడంలో... If it is not convincing to the Chair, you have got wide discretion. You can expunge.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి చాలామంది సభ్యులు లేచారు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దమికీలకు, దబాయింపులకు నేను బెదరడం లేదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రూలు ప్రకారం పోదాము. Please show me the rule. Nothing more is needed.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సమయం యిచ్చినప్పుడు ఉపయోగించుకోలేదని అన్నారు. నాగేశ్వరరావుగారికి ముందు యిచ్చి తరువాత నాకు యిచ్చినారు అని మీ మీద ఆపాదించడంలేదు. అనుమానపడుతున్నాను. నాగేశ్వరరావుగారికి యిచ్చిన తరువాత నాకు యిచ్చినారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు పర్పస్‌ను మిస్‌యూజ్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాగేశ్వరరావు గారికి ముందు యిచ్చిన తరువాత నాకు యిచ్చారు అవకాశం. Actually, I have raised this point. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజలందరకూ తెలిసినదే. మాకు అవకాశం యివ్వండి. హ్యూమెనిటేరియన్ గ్రౌండ్స్ అంటే ఏమిటి? What are the ingredients of 'Humanitarian grounds'?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దాంట్లోకి పోవద్దు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకు అయిదు నిముషాలు యివ్వండి. You have the residuary powers and you can suspend the Rules. Rule 319 says "All matters not specifically provided for in these rules and all questions relating to the detailed working of these rules shall be regulated in such manner as the Speaker may, from time to time, direct. You have got wide powers under Rules 317 and 320. You can suspend anything and give me an opportunity. You have got wide powers. Further, Rule 317 says that any Member may, with the consent of the Speaker, move that any rule may be suspended in its application to a particular motion before the House and if the motion is carried the rule in question shall be suspended for the time being. You have got wide discretionary powers.

Mr. Deputy Speaker:- Provided the motion is carried by a majority.

Sri Ch. Vidayasagar Rao:- All this is provided the Hon. Speaker is inclined to permit me. యిది అర్థము చేసుకోండి.

Mr. Deputy Speaker:- Are you satisfied that the majority of the House is supporting your proposition?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హ్యూమనిటేరియన్ గ్రౌండ్స్ అంటే ఏమిటి? Nothing majority.

Mr. Deputy Speaker:- Majority of the House do not accept your proposition.

Sri Ch. Vidyasagar Rao:- You can suspend everything and all Rules contemplated in this Book. You have got wide powers. The Indian Constitution guarantees you those powers. You have to utilise those powers, use your discretion and give me permission. What are the humanitarian grounds?

Mr. Deputy Speaker:- There is an understanding...between us. రూలు పొజిషను తప్ప, గ్రౌండ్సులోకి పోకండి· టైము అండ్ ఎగ్జెన్ చేస్తున్నారు· You should not go into the subject.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీరు పర్మిట్ చేశారు·····

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- పర్మిట్ చేసింది ఎందుకు అంటే మీరు రూలు పొజిషను చెప్పడానికి··· In that way you cannot by-pass the Chair. You are bypassing the Chair time and again.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- దానిని మీరు యిష్టం అన్నారు·

Mr. Deputy Speaker:- You are going into the demerits of the statement, which I have not permitted. On the one hand you are blaming me that I never gave you the mike and on the other hand whenever I gave you mike, indirectly you are entering into the subject and discussing the demerits bypassing the Chair.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- రూలు పొజిషను ఎక్స్‌ప్లయిన్ చేశారు· నేను చెబుతాను·······

శ్రీ కె· విద్యాధరరావు:- యిక ప్రతిపక్షాలుగా ఉండి ఎందుకు? మైకు యివ్వరు· మాట్లాడడానికి మాకు అపర్చ్యునిటీ యివ్వరు· యిదివరలో ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు స్టేటుమెంటు యిచ్చిన తరువాత క్లారిఫికేషన్సుకు అవకాశం యిచ్చారు· వారిని యిప్పుడు ఎందుకు ఎలౌ చేస్తున్నారు·

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎప్పుడూ ప్రతిపక్ష నాయకులకేనా· ఒన్ వే ట్రాఫికేనా ఎప్పుడూ· వారు చెప్పేది కూడా వినాలి· I have heard you sufficiently. Now, I would like to hear the Hon. Minister who made the statement.

శ్రీ యన్· చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రి నక్సలైట్ల సమస్యమీద స్టేటు మెంటు యిచ్చిన తరువాత ఎలౌ చేశారు·

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారూ తమరు కూర్చోండి·

Sri Nallapareddi Srinivasulu Reddy:- Sir, I am quoting the Rules. I am explaining the rule position. Rule 298 is a

mandatory rule. A statement may be made by a Minister on a matter of public importance with the consent of the Speaker and no question shall be asked. It is 'shall'. It is mandatory. The residuary powers come into the picture only when the Rules are silent. Rule 298 is very specific.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ముఖ్యమంత్రిగారు యిదివరకు స్టేటుమెంటు యిచ్చినప్పుడు క్లారిఫికేషన్సుకు అవకాశం యిచ్చారు. యిప్పుడు కూడా అట్లాగే యివ్వండి అవకాశం.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- వారి రూల్సు పొజిషనుకు నేను రిప్లయి యిస్తున్నాను. వారు హొూమన్‌టేరియన్ గ్రౌండ్సు అంటూ - రూలు 317, 319, 320 కోట్ చేశారు. 319, 320 రూల్సు రెసిడ్యుయరీ పవర్సు ఉంటాయి. మాండేటరీ రూల్సు అన్నప్పుడు రెసిడ్యుయరీ పవర్సు ఉండవు. రూలు సస్పెండు చేయాలి. అసెంబ్లీలో రూలు సస్పెండు చేస్తే తప్ప - Rule cannot be suspended by an individual Member or by the Speaker. A motion must be moved and supported by a majority of the Members. మోషన్ మూవ్ చేయాలి. మీరు రూల్‌ను సస్పెండ్ చేయాలంటే 317లో క్లియర్‌గా వుంది. మీరు రూలు 317 క్లియర్‌గా వున్నప్పుడు, రెసిడ్యువల్ పవర్స్ జోలికి పోవడానికి వీలులేదు. స్పెసిఫిక్‌గా వున్నప్పుడు, స్పీకర్ రెసిడ్యువల్ పవర్స్‌ను ఇన్‌వోక్ చేయడానికి వీలులేదు. That is what my submission is.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారు మీరు మ్యాటర్ యొక్క మెరిట్స్, డీమెరిట్స్‌లోకి పోకుండా, రూల్సు పొజిషన్ మీద చెబితే వింటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చదివి వినిపించిన రూల్సు పొజిషన్ ఏదయితే వుందో, no question shall be asked... అని వుంది. కానీ మేము అడిగేది ప్రశ్న కాదు. వివరణ. వివరణకు కూడా లేదని ఎక్కడుందో చదివించమనండి? రెండవది, మైకు మాకు ఇవ్వరు. మీతో ఏమైనా చెబుదామని అనుకుంటే మైకు ఇవ్వకపోతే ఎట్లా? ఇంతకు ముందు ఏమయినా చెప్పుకోవలెనంటే వెంటనే మైకు వచ్చేది. మైకు ఇవ్వకుండా పోవడమనేది ఇప్పటివరకు ఏనాడూ ఏ అసెంబ్లీలో లేదు. ఇటు లేవగానే మైకు ఇచ్చేవారు. మైకు ఇవ్వనందుకు మేము చాలా బాధతో ఈ పద్ధతికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీకిచెందిన గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

Mr. Deputy Speaker:- It is a most uncharitable statement. Mr. Raghava Reddy has taken maximum opportunity. At the same time, you have made uncharitable statement. మోస్టు అన్ ఛారిటబుల్ స్టేట్‌మెంట్ చేశారు రాఘవరెడ్డిగారు. అవతల ఒక మెంబరుకు, మీకు ఐదుగురు, ఆరుగురికి అవకాశమిచ్చాను మాట్లాడటానికి. ఫ్లోర్ లీడర్సుకు ముగ్గురికి, నలుగురికి అవకాశమిచ్చాను. నేనేమీ పక్షపాత వైఖరి చూపలేదు.

(ఇంటిరప్షన్)

Nothing will go on record. We will go to the next item. ఇప్పటి వరకు అర్థగంట టైం వేస్ట్ అయింది. రూల్సుకు విరుద్ధం ఏమీ చేయలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రూలు 318 చూడండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్ని రూల్సు చూచాను. ఏ రూలు చూచినా పవర్స్ లేవు. వున్న రూలును సస్పెండ్‌చేసి, ఎక్స్ట్రార్డినరీ పవర్స్‌ను ఎక్సర్‌సైజ్ చేయడానికి లేదు. మీకు చాలా అవకాశాలున్నాయి. అనేక రూల్సు క్రింద తిరిగి డిస్కస్ చేయవచ్చు. మీరు అన్నది అన్నట్లుగా జరగాలంటే, మీరు కోరినప్పుడే చేయదలచుకుంటే, దానికి, వున్న రూల్సును సస్పెండ్‌చేసి, ఎక్స్ట్రార్డినరీగా చేయాలంటే అది సాధ్యము కాదు. వున్న రూల్సును ఫాలో అవుతాను. ఆ ప్రకారం ఫాలోకండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా.....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావు గారు. మీరు రూల్సు పొజిషన్‌మీద ఫరదర్‌గా ఎన్‌లైటెన్ చేయాలంటే చేయవచ్చు. కానీ, మ్యాటర్ యొక్క మెరిట్స్, డీమెరిట్స్‌లోకి పోవద్దు. మీరు రూల్సు పొజిషన్ అని చెప్పి, మెరిట్స్, డీమెరిట్స్‌లోకి వెళ్లుతున్నారు. That is bye-passing the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు అవకాశము ఇవ్వకుండా, బైపాస్ ది ఛైర్ అవుతుందని అంటే ఎట్లా అధ్యక్షా? అర్థగంట నుండి అరుస్తున్నాను. హార్ట్ ఎటాక్ వచ్చే పరిస్థితికి తీసుకొని వస్తున్నారు. బి.ఎ.సి.లో మీరు, లేవగానే అవకాశమిస్తానని అన్నారు.

The Hon'ble Finance Minister was kind enough and you were also gracious and said that time will be given to the Deputy Leader. You may kindly verify the tape whether you have given me an opportunity. అర్థగంట నుండి అడుగుతున్నాను. ఒక్క అవకాశంకూడా ఇవ్వలేదు. కావాలంటే టేప్ వెరిఫయి చేయండి. రూలు 318 క్రింద గతములో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్స్ప్రిమిస్ట్స్ యాక్టివిటీస్‌మీద స్టేట్‌మెంట్ చేసినప్పుడు, క్లారిఫికేషన్ అడగడానికి, క్వశ్చన్స్ వేయడానికి ఫ్లోర్ లీడర్సుతో ఒక ఒపీనియన్ తీసుకొని వున్నారని అవకాశమిచ్చారు; Suspending all the rules and apply residuary powers. 2వ తేదీననో లేక మూడవ తేదీననో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చేసినప్పుడు ఆనాడు నేను హౌస్‌లో లేను. హౌస్‌లో లేకపోయినాగానీ, పేపరులో చదివాను నేను. మీరు ఆనాడు ఆల్ ఫ్లోర్ లీడర్సుకు క్లారిఫికేషన్ అడగడానికి ఎక్స్ప్రిమిస్ట్స్ యాక్టివిటీస్‌మీద Under the same rules, it is a convention. There has been a precedent. I humbly request you to give me an opportunity to seek certain clarifications which you have previously provided. It is nothing new. If it is new, you must suspend the rules. You have created a convention and there are precedents. When there is precedent, I request you to give us an

opportunity and let the discussion go on. ఇదొక నియంతగా, ఈ విధంగా జరుగుచున్నదనే విషయం ప్రజల దృష్టికి రానీయకూడదని – పాత్రికేయులు అందరూ చూస్తున్నారు; రిపోర్టు చేస్తున్నారు. ఈ సభలో ఏమి జరిగినా ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుచున్నదని, ప్రతిపక్షాలకు కూడా మాట్లాడటానికి అవకాశం కలిగిస్తున్నారనే అభిప్రాయాన్ని కలిగించండి. ఒక ప్రిసిడెంట్ వుంది. రూలు 318 క్రింద మీరు సస్పెండు చేసి, రెసిడ్యువల్ పవర్స్ ప్రకారం తమరు అధికారాలను వినియోగించుకొని, ప్రతిపక్షాల వారికి అందరకూ, గతములో ఇచ్చినట్లుగా క్లారిఫికేషన్స్ అడగడానికి దయచేసి రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- I will give a ruling on this.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు రూల్సు పొజిషన్ వివిధ పార్టీలకు సంబంధించి, ఫ్లోర్ లీడర్స్, ప్రభుత్వము సైడ్ నుండి శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు. రూలు 295 ప్రకారం అయినట్లయితే, మినిష్టరుగారి స్టేట్‌మెంట్‌మీద డిస్కషన్‌కు, క్వశ్చన్స్‌కు, క్లారిఫికేషన్స్‌కు అవకాశం లేకపోయినా, రూలు 317 క్రింద అవకాశమివ్వవచ్చునని విద్యాసాగరరావుగారు చెప్పారు. అదేవిధంగా, విద్యాధరరావుగారు 317 క్రింద 18, 19 క్రింద స్పీకరుగారు పవర్స్‌ను ఎక్సర్‌సైజ్‌చేసి ఇవ్వవచ్చుని, ఇటీవల ముఖ్యమంత్రిగారు నగ్జలైట్స్ ప్రాబ్లంమీద, స్టేట్‌మెంట్‌మీద అటువంటి అవకాశం ఇచ్చారని చెప్పారు. I do follow all the rules. I request all the Members to keep in mind.. ఏ స్టేట్‌మెంట్ మీదనైనా, అటు రూలింగ్ పార్టీ ఒప్పుకుంటే, ఇటు సభ ఏకగ్రీవంగా ఒప్పుకుంటే, ఏ రూలునైనా సస్పెండ్ చేయడానికి ఎక్స్‌ట్రార్డినరీ పవర్స్‌ను యూజ్ చేయవచ్చు. కానీ ఇక్కడ మెజారిటీ సభ్యులు అపోజ్ చేస్తున్నప్పుడు, రూల్స్‌ను సస్పెండ్ చేయడం ధర్మంకాదు.

(ఇంటరప్షన్స్)

ఆ రోజు సి.ఎం.గారు అంగీకరించారని – నన్ను డిస్టర్బ్ చేయవద్దు.

(ఇంటరప్షన్)

నన్నే మాట్లాడనీయకపోతే ఎట్లా? ఆ రోజు సి.ఎం.గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌మీద నేను క్లారిఫికేషన్ ఇస్తాను. మీ అభిప్రాయాలు చెప్పండని సి.ఎం.గారు కోరారు. రూలింగ్ పార్టీ ఆమోదించింది. ఏకగ్రీవంగా సభ ఆమోదించింది కాబట్టి, ఎక్స్‌ట్రార్డినరీ పవర్స్ యూజ్ చేసి, స్పీకర్‌గారు మీకు క్లారిఫికేషన్స్‌కు అవకాశమిచ్చారు. ఈ రోజు ఏకగ్రీవంగా ఒప్పుకోకపోగా, Atleast majority of the Members of the Treasury Benches are clearly opposing it. వారు అపోజ్ చేసినప్పుడు, రూల్సును సస్పెండ్ చేయడానికి నాకు అవకాశం లేదు. రూలు 317లో ఎవరయినా మోషన్ మూవ్‌చేసి, రూల్‌ను సస్పెండ్ చేయమని కోరితే, ఆ మోషన్ పాస్ అయితే, ఆ తరువాత రూలును సస్పెండ్ చేయాలి. వారు మోషన్ మూవ్ చేయలేదు. పాసయ్యే అవకాశంలేదు. అందువల్ల, రూల్‌ను సస్పెండ్ చేసే సందర్భంరాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- రూలు 318లో....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- 318లో మ్యాటర్ స్పెసిఫిక్‌గా లేనప్పుడు యాంబిగ్యువస్‌గా వున్నప్పుడు, ఏదయినా డిస్క్రిషన్ యూజ్ చేయవచ్చునని అన్నారు. కాని ఇక్కడ మ్యాటర్‌లో యాంబిగ్యుయిటీ ఏమీలేదు. క్లియర్‌గా క్వయిట్ స్పెసిఫిక్‌గా వుంది. కనుక ఈ స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్స్‌కు గాని, క్వశ్చన్స్ అడగడానికి గాని వీలులేదు. అందులోనూ, ఈ స్టేట్‌మెంట్ జీరో అవర్‌లో రెయిజ్ చేయగా ఎరైజ్ అయిన మ్యాటర్ అది. The scope is much more narrower. Under these circumstances no rule is useful to me to suspend this and to give an opportunity for clarification against the wishes of the majority of the Members. So, I cannot suspend the rule. I can only understand the anxiety of the Members. They have got several opportunities to bring it for discussion. I request them if they are so much interested, let them come by other means but not to insist on irregular discussion on this subject. I request all the Members to co-operate to conduct the business smoothly.

Sri Ch. Vidyasagar Rao:- Sir, Point of Order. మైకు ఇవ్వండి సార్. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే ఒక సభ్యుడు సభాపతికి ఒక విషయం చెప్పడం కోసం పర్మిషన్ కోరినప్పుడు - మీరు సభాపతి, అందరికి సభాపతి మీరే - ఒక పార్టీకి, పక్షానికీ కాదు. ఆ విషయంమీద ఓటింగ్ జరిపి మరి విద్యాసాగరరావుగారికి పర్మిషన్ ఇవ్వవలెనా, వద్దా అని నిర్ణయం చేయవలసిన అవసరం, అగత్యం, అటువంటి బాధ స్పీకర్‌గారికి లేదు. మరి నేను ఏదైనా ప్రశ్న అడిగితే మీరు వారి సహాయం కాని వారి దయాదాక్షిణ్యంమీద నన్ను అధారపడమని అనడం చాలా తప్పని మనవి చేస్తున్నాను....

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి దయమీద అని నేను ఎప్పుడూ అనలేదు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, you have to protect me. You are the Deputy Speaker to me.

Mr. Deputy Speaker:- You are interpreting something and attributing something to the Chair. I have got my powers. I need not follow any direction from anybody.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కన్‌వెన్షన్స్ ఉన్నాయి. స్పీకర్‌గారి యొక్క నిర్ణయానికి ప్రాధాన్యత ఉంటుంది. ప్రతి విషయానికి - నేను ఒక విషయం తెస్తే ప్రభుత్వం వద్దంటోంది. పాలకపక్ష సభ్యులు దానికి వ్యతిరేకముగా ఉన్నారు. కాబట్టి ఇవ్వరాదండి అంటే ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ కాదు. ప్రజాస్వామిక వ్యవస్థలో మీకు రాజ్యాంగబద్ధముగా ఉన్నటువంటి అధికారాలను ఉపయోగించి నేను ఒక శాసనసభ్యుడిగా ఒక నియోజకవర్గానికే కాదు, ఒక పార్టీని రిప్రజెంట్ చేస్తున్నాను. నేను అటిసీన్ వర్డ్స్, అన్‌పార్లమెంటరీ వర్డ్స్ వాడడంలేదు. నేను ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

ఇదివరకు కన్వెన్షన్స్ ఉన్నాయి. రెండు మూడు క్లారిఫికేషన్స్ అడగడానికి మిమ్ములను సమయం అడుగుతున్నాను. దానితోపాటు 318 రూల్ కోట్ చేశాను. మీరు ఒకసారి మళ్ళీ చదవండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇక అయిపోయింది. మళ్ళీ రిపీట్ చేయకండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభ్యుల పర్మిషన్ అవసరం లేదు. 318కి....

Mr. Deputy Speaker:- It is not the question of permission.

(Interruptions)

Sri Ch. Vidyasagar Rao:- It is not in the rules. If that is the case, స్పీకర్‌యొక్క గౌరవానికి హుందాతనానికి భంగం వాటిల్లే విధంగా మేరు సర్‌కేస్టిక్‌గా......

Mr. Deputy Speaker:- Withdraw the mike from Mr.Ch. Vidyasagar Rao. విషయం ఏమిటి; మీరుచేసే ఆరోపణలు ఏమిటండి? స్పీకర్‌గారి గౌరవానికి తక్కువచేసి చిన్నబుచ్చే మాదిరిగా మాట్లాడుతున్నారు.

Sri Ch. Vidyasagar Rao:- I am confined under the Code of conduct.

Mr. Deputy Speaker:- You have got the right to bring it in another form.

Sri Ch. Vidyasagar Rao:- You have got the mike, whereas I have not. Is it democracy?

Mr. Deputy Speaker:- When all the Members are not willing, I cannot exercise the right.

The matter is closed. Now Zero Hour. Mr. Paladugu Venkat Rao, please mention.

(Sri A. Madhava Reddy, Sri D. Sivaramaraju,
Sri N. Chandrababu Naidu, Sri Ch. Vidyasagar Rao,
Sri B. Bal Reddy were on their legs)

(Interruptions)

Mr. Deputy Speaker:- Please leave the matter there. I have given my ruling.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ రకంగా మా నోరులు మూయలేరు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, we have got the right to explain. Please allow us to explain.

Mr. Deputy Speaker:- I have already given my ruling. There is no question of further discussion. Please co-operate with me. Let us go to the next business.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది అన్యాయం.....

(చేతులు అటూ, ఇటూ తిప్పుతూ మాట్లాడారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారు సభలో వయలెన్స్ చేయడం కాస్త తగ్గించండి. ఆ రకమైన వయలెన్స్ ఎందుకండీ సభలో..... మీ జెస్టిక్యులేషన్స్ తగ్గించండి. You can argue but not show violence.

(ఇంటరప్షన్స్)

Nothing will go on record. A ruling is given. You cannot have your own way. Please co-operate with me. We will go to the next question.

Sri K. Vidyadhar Rao:- We will follow your ruling. Please give us a chance to clarify.

(Interruptions)

Mr. Deputy Speaker:- Nothing will go on record.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):- అధ్యక్షా....

(తెలుగుదేశం సభ్యులు, బి.జె.పి. సభ్యులు ఒకేసారి లేచి నిలుచున్నారు)

Mr. Deputy Speaker:- I request all the Members to co-oprate with me and to bring the House in order.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డిమాండ్స్, డిస్కషన్స్ చాలా ఉన్నాయి. సమయం తక్కువగా ఉంది. దయచేసి ఈ రకంగా సమయం అంతా అవసరమైన విషయాలమీద వ్యర్థం చేయకండి.

శ్రీ సి నర్సిరెడ్డి:- ఎవరికీ అవకాశం ఇవ్వకపోతే సభ ఎట్లా నడుస్తుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనవసరమైన విషయాలమీద అవకాశం ఇవ్వను. రూల్స్‌కి వ్యతిరేకముగా అవకాశం ఇవ్వను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ సభలో మీరా మాట్లాడేవి లేక సభ్యులా?

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇస్తారా!

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ, బి.జె.పి., సి.పి.ఎమ్.కి చెందిన గౌరవ సభ్యులందరూ
ఒకేసారి లేచారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లెజిస్లేచర్ మినిస్టర్‌గారు ఏమిటి ఈ సభ?

Sri D.K. Samarasimha Reddy:- There is an appeal to the Hon'ble Members. I seek the permission of the Hon'ble Deputy Speaker. I appeal to all of you...

(Interruptions)

You do not want to hear even my appeal?

(Interruptions)

Mr. Deputy Speaker:- Now the House is adjourned.

(The House then adjourned at 11-09 a.m.)

సభ తిరిగి ఉదయం 11-50 గం.లకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హెల్త్ మినిష్టరుగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై కొందరు 304 నోటీసు ఇచ్చి వున్నారు. దానిని అడ్మిట్‌చేసి డిస్కషన్‌కు అవకాశం ఇస్తాము. ఇప్పుడు దానిని వదలివేసి తక్కిన ఎజెండా తీసుకొందాం.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ సెషన్‌లోనేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ సెషన్‌లోనే.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు పట్టణవాసులు అన్ని పార్టీలకు చెందిన ప్రముఖులంతా సంతకాలు పెట్టి పంపిన పిటీషన్‌ను తమకు అందజేస్తున్నాను. 26 మంది ఇక్కడికి వచ్చి అందరు మంత్రులను కలుసుకోవాలని ఉన్నారు. దానిలోని సారాంశం ఏమిటంటే నేషనల్ హైవేపై తమ్మిలేరు పైన ఉన్న వంతెన కూలిపోయింది, దానిని కట్టించాలి. చింతలపూడివైపు వెళ్ళేమార్గం పూర్తి పతనావస్థలో ఉంది. వరద దెబ్బలకు అది పాడైపోయింది. వంతెన నిర్మాణం సాగించాలి. మేరిశెట్టివారి పాలెం లింకు రోడ్డు నిర్మాణం ఆపివేశారు. టెండర్స్ కాల్‌ఫర్‌చేసి కేన్సిల్ చేశారు. వాటిని వెంటనే చేపట్టాలి. తమ్మిలేరు పట్టణ పరిసరాలలో 12 చోట్ల గండ్లు పడ్డాయి; మట్టికూడా బాగా దిగపడిపోయింది, గండ్లలోనుంచి నీరు పొంగిపోర్లతోంది. గండ్లను మరమ్మత్తు చేయాలి, ఎత్తును పెంచాలి. జాలిపూడి డ్రెయిన్ మరమ్మతు చాలా తక్కువ డబ్బుతో అవుతుంది, అలాంటివన్నీ పూర్తిచేయాలి. లేనట్లయితే ఏలూరు పట్టణం ముంపుకు గురి అవుతుంది, చాలా ప్రమాదం జరుగుతుంది, నేషనల్ హైవే మీద రాకపోకలు కూడా దెబ్బ తింటాయి. ఇది చాలా తీవ్రమైన సమస్య. కాబట్టి ఈ పిటీషన్‌ను పిటీషన్ కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను.

(ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ పి. వెంకటరావు:- అధ్యక్షా, ఇప్పుడు వ్యవసాయోత్పత్తులు మార్కెట్లోకి వచ్చే మంచి సీజన్. మా ప్రాంతంనుంచి మార్కెట్ కమిటీలద్వారా సుమారు ఏడు, ఎనిమిది వందల లారీల సరుకు హైదరాబాదుకుగానీ, ఇతర ప్రాంతాలకుగానీ వస్తుంది. దీనిలో మార్కెట్ కమిటీవారు సెస్ వసూలు చేస్తున్నారు. అయితే రాష్ట్రమంతటా క్లియర్‌గా లారీకి ఇంత సెస్ అని యూనిఫార్మిటీగా వసూలుచేయడంలేదు. వారి ఇష్టం వచ్చినట్లు డబ్బు

వసూలుచేస్తున్నారు. ఏ ఏ ప్రాంతాలలో ఎంతెంత వసూలుచేస్తున్నారో లారీ నెంబర్లతో సహా, బిల్లులతో సహా, కమిటీలప్రాంతాలతో సహా మీకు వివరాలు ఇస్తున్నాను. సత్తుపల్లి కమిటీలో లారీకి 15, 20 రూపాయల చొప్పున, అలాగే చింతలపూడిలో లారీకి 15, 20 రూపాయల చొప్పున వసూలుచేస్తే తిరువూరు వచ్చేసరికి 40 రూపాయలు, నూజివీడులో 100 రూపాయల చొప్పున వసూలుచేస్తున్నారు. ఈ రకంగా మార్కెట్ కమిటీ అడ్మినిస్ట్రేషన్‌లో డిస్పారిటీ ఎందుకు ఉందో అర్థం కావడంలేదు. రైతులు పండించిన సరుకులను తీసుకువస్తుంటే ఈ రకంగా లారీలను ఆపి వాళ్లను దోచుకొనే పరిస్థితి గౌరవంకాదు. రాష్ట్రమంతటా సెస్ వసూలుచేసే విషయంలో ఒకే రకమైన పద్ధతిని అవలంబించాలని కోరుతున్నాను. ఇక రెండవది ఏమిటంటే హైదరాబాదులోని మార్కెట్ యార్డ్‌కుగాని, విజయవాడ, విశాఖపట్నం మార్కెట్ యార్డ్స్‌కు గాని వచ్చే పండ్లు, కూరగాయలు మొదలైన సరుకులమీద చట్టప్రకారం 4 శాతం కమిషన్ వసూలుచేయవచ్చు. కాని 8 నుంచి 12 శాతంవరకు అనాథరైజ్‌డ్‌గా వసూలుచేయడం సాగుతోంది. ఏదో చిత్తు కాగితంమీద వ్రాసి 4 పర్సెంట్ తీసుకొన్నట్లు వ్రాసి ఇచ్చి 8 నుంచి 12 పర్సెంట్‌దాకా తీసుకొంటున్నారు. దానిమీద చెక్‌లేదు, ఎవరూ మాట్లాడడంలేదు. వెంటనే దీనిని అరికట్టాలని మనవిచేస్తున్నాను. అనవసరంగా రైతులను బజార్లలోకి తెచ్చే ప్రయత్నం చేయకండి. నేను చెప్పిన రెండు అంశాలపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మార్కెటింగ్ శాఖామంత్రి (శ్రీ యం. వెంకటేశ్వరరావు) :—ఆ వివరాలు వెంకట్రావుగారు వ్రాసి ఇస్తే 24 గంటలలో వేరిఫై చేయించి అరికడతాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— సెస్ వసూలులో యూనిఫార్మిటీ తీసుకురావాలన్నారు.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:— తప్పకుండా వేరిఫై చేయిస్తాను.

مسٹر سید سجاد: ۔ جناب ڈپٹی اسپیکر صاحب میونسپل منسٹر کے اوپر چند الیگیشن لگائے گئے تھے ۔ ان کو ہٹا دیا گیا ۔ انکوائری کمیشن قائم کیا گیا تھا اس کمیشن کی رپورٹ کا کیا ہوا ۔

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:— మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టరుగారు లేరు. రేపు ఆయన వచ్చాక చెప్పండి.

శ్రీ సయ్యద్ సజ్జాద్ (ఆసిఫ్‌నగర్):— లా మినిష్టరుగారు ఉన్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— వివరాలు వ్రాసి పంపించమనండి, దానిపై చర్య తీసుకొంటాం.

శ్రీ సయద్ సజ్జాద్— చాలా డిలే చేస్తున్నారు. ఒక టైం లిమిట్ ఫిక్స్ చేయండి. అందులో ఏమి ఉన్నాయో మాకు తెలియాలి కదా. తొందరగా చూడండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— వారు వ్రాసి పంపితే ఎక్స్‌పిడిషస్‌గా చర్య తీసుకొంటాం

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:— వారు చెప్పింది అర్థంకాలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టరుగారి విషయాన్ని ప్రస్తావించారు కదా.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- కేబినెట్‌నుంచి వారిని తొలగించడానికి ఏమి ఎలిగేషన్స్ ఉండినాయో హౌస్‌ముందు పెడతారా లేదా అని అడుగుతున్నాము·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ఆ అంశం వ్రాసి పంపితే చర్య తీసుకొంటాము·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- చెపుతున్నాకదండీ·

رنگاراؤ صاحب ایک ہریجن منسٹر تھے ان پر جو الیگیشن لگائے گئے تھے اس کا کیا ہوا۔ ہاؤز کو معلوم ہونا چاہیئے ۔ ایک ہریجن منسٹر کو نکالنے کی وجہ کیا تھی کیا کوئی ( Politically motivated ) تھا ۔

రంగారావుగారిని కేబినేట్‌నుంచి తీసివేశారు· ఆయనపై ఎలిగేషన్స్ కూడా వచ్చాయి· పూర్తిగా విన్నాక చెప్పండి· వారిని కేబినేట్ నుంచి తీసివేశారు· ఆయననుంచి రిజిగ్నేషన్ తీసుకొన్నారు· పాత అలవాటు ఉంది· ఆయన హరిజన మినిస్టర్· ఆయనపై ఏమైనా ఎలిగేషన్స్ ప్రూవ్ అయినాయా; ప్రూవ్‌కాకపోతే మినిస్ట్రీలోకి తీసుకొంటున్నారా? ఎంక్వయిరీ జరిగిందా మొదలైన విషయాలు హౌస్‌కు తెలపాలి కదా?

శ్రీ డి·కె సమరసింహారెడ్డి:- ఎవరిని ఎవరూ తీయడం జరగలేదు· గౌరవ మంత్రివర్యులు వారిపై వచ్చిన అభియోగాలపై సక్రమంగా విచారణ చేసేదాకా నేను ఉండను అని రాజీనామా చేశారు· విచారణ జరుగుతోంది· విచారణలో ఏమితేలుతుందో చూడాలి· నేను చెప్పేది ఏమీలేదు·

శ్రీ యం· ఓంకార్:- హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ గోడౌన్‌లో జరిగిన కుంభకోణంపై 15 రోజులలోగా రిపోర్టు ఇస్తామని ఈ సభలోనే మార్చి 23న తెలియజేశారు, లేదా హౌస్ కమిటీ అయినా వేస్తామన్నారు· ఈ విషయం ఏమైంది? శాసనసభ సమావేశాలు పూర్తికావస్తున్నాయి కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ మినిస్టరుగారు లేరు· మీరు మెన్షన్ చేశారు కదా·

శ్రీ ఎం· నర్సింహులు (ఆలేరు):- యూనివర్సిటీల్లో హరిజనులు, గిరిజనులు, ఇ బలహీనవర్గాలకు సంబంధించి రూలు ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించడంలేదని, దానిపై 'స్వామి క కమిటీ'ని వేయడం జరిగింది· కమిటీ రిపోర్టును కూడా ప్రభుత్వానికి సబ్‌మిట్ చేసింది· మొన్న నేను అడిగినప్పుడు మంత్రివర్యులు శ్రీ రోశయ్యగారు లేని సందర్భంగా, ఆన్సర్ రాలేదు· అందుకని రిపోర్టును సభలో పెట్టాలని కోరుతున్నాను· దానిపై ఎలాంటి చర్య తీసుకోబోతున్నారో మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను· ఆ రిపోర్టు టేబుల్‌మీద పెట్టాలి?

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, 'స్వామి కమిటీ' రిపోర్టు ఏమిటో నాకు తెలియదు· ఇప్పుడు వారు చెప్తున్న విషయాన్నిబట్టి తెలిసింది· అలాంటిది ఏమైనా ఉంటే ఆ రిపోర్టు ఏమిటి? ఏమేరకు యూనివర్సిటీల్లో కమ్యూనల్ రోస్టర్‌ను ఇంప్లిమెంటు చేశారా, లేదాయని జాగ్రత్తగా చూచి మళ్లీ ఎప్పుడు అయినా సందర్భం వచ్చినప్పుడు చెప్తాను·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, దేవాదాయశాఖామాత్యులు లేరు; కనీసం రెవిన్యూశాఖమాత్యులు అయినా సమాధానంచెప్పాలి. ఎండోమెంటుకు సంబంధించింది. నోట్ చేసుకుంటే బాగుంటుంది. గతంలో మీరు కూడా కన్వీనర్ అయ్యారు. ఇంతకు ముందు భద్రాద్రి సీతారామకళ్యాణం అయిన సందర్భంలో సంవత్సరం వేరుగా పెట్టారు. ప్రమోదూత నామ సంవత్సరానికి బదులు శుక్లనామసంవత్సరం పెట్టారు. కాబట్టి, ఆ పెళ్లి చెల్లదు న్యాయానికి, మళ్లీ పెళ్లి చేయమన్నారు – ఒప్పుకున్నారు. దానికి జవాబు చెప్పలేదు. రెండు పంచాంగాలు ఇచ్చారు – ఒకటి గవర్నమెంటు ఆఫ్ ఇండియావారిది, రెండవది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినది. ఈ పంచాంగంలో పాపం ముఖ్యమంత్రిగారి గురించి ఏమి చెప్పలేదు; వారు ఏదో చేశారు. దేవాదాయశాఖమంత్రి గురించి ఒక్కమాట మాట్లాడలేదు. సింపుల్‌గా టిహెచ్ చేశారు. కానీ, ఆర్. పార్థసారథి, ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ఎండోమెంట్సు డిపార్టు మెంటు, ఎవరు అయితే ఉన్నారో, వారి గురించి వ్రాశారు. 'ద్వైవాంశ సంభూతుడు, నడిచి వచ్చే దేవుడు శ్రీ ఆర్. పార్థసారథి, ఐ.ఎ.ఎస్.' అని వ్రాశారు. ఆ ప్రిన్సిపాల్ సెక్రటరీగారు ఈయన నడిచే దేవుడు అయితే అసలు దేవుడు నడిచే దేవుడు కాడా? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పంచాంగం, రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన పంచాంగానికి పూర్తిగా బేధం ఉన్నది. గతంలో తిథులు మారి మరి అక్కడి ప్రభుత్వం మారిపోయింది. అది వేరే విషయం – ఇప్పుడు ఇచ్చిన రెండు పంచాంగాలు ఒకదానికి ఒకటి పొంతనలేకుండా ఉన్నాయి. వీటిని సమన్వయంచేసి, ఎండోమెంటు డిపార్టుమెంటువారు ఒక పంచాంగాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. మరి భద్రాద్రి సీతారాముని కళ్యాణం సరిదిద్దుకుంటారా ఏమిటి అధ్యక్షా? మళ్లీ కళ్యాణం చేస్తారా? పార్థసారథి – నడిచి వచ్చే దేవుడు ఉన్న కమ్మను తీసేసి కొత్త పంచాంగం ఇవ్వండి? మేము భరించలేకుండా ఉన్నాము.

శ్రీ కె. రోశయ్య:– మాకు ఏదైనా తిథి, నక్షత్రం కావాలంటే నానా అవస్థ పడుతున్నాము. విద్యాసాగరరావుగారికి తిథులు, నక్షత్రాలు తెలుసు. కాబట్టి, దయచేసి ఇవాళ తిథి ఏమిటి? నక్షత్రం ఏమిటో చెప్పితే మేము కార్యక్రమాలు చూసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వారు ఆత్మ శుద్ధితో వస్తే. కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఇచ్చినది చెప్పుతాను. రెండు పంచాంగాలు తెలుసు కాబట్టి. కాని, రోశయ్యగారి బూతు పంచాంగం మాత్రం తెలియదు.

శ్రీ కె. రోశయ్య:– నేను ఆత్మశుద్ధితో వస్తాను కాని, నీవు తిథి, నక్షత్రం మాత్రమే చెప్పాలి. వేరే సలహాచెప్పి మమ్మల్ని ముంచేయకండి?.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– వారు ఎంతో చిత్తశుద్ధితో, రెండు పంచాంగాలను పఠనం చేసినందుకు కృతజ్ఞతలు. ఇంత చిత్తశుద్ధితో పంచాంగ శ్రవణం చేసిన తరువాత దానిలో ఉన్న లోపాలను ఎత్తి చూపినందుకు కృతజ్ఞతలు. వారు నడిచే ద్వైవం, ఇంకేదో ద్వైవం, ఏదో సిద్ధాంతం చెప్పుతున్నారు; పరిశీలనచేసి ఏమి చర్య తీసుకోవాలో చూస్తాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, విజయవాడలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్మికనాయకుడైన కామ్రేడ్ సుధాకరరావుగారిని 20–4–90న 11 గం.ల రాత్రి, సంఘవిద్రోహశక్తులు, గూండాలు, గొడ్డళ్లు, బరిసెలతో, మారణాయుధాలతో

దాడిచేసి క్రూరంగా హత్యచేశారు. ఈ సంఘవిద్రోహక శక్తులను, కిరాయి గూండాలను యీ పోలీసుల అసమర్థతవల్ల ఇంతవరకు అరెస్టు చేయడంలేదు. ఆ సిటీలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ హత్యచేసినవారిని వెంటనే అరెస్టు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని, ఆర్థిక సహాయం కూడా ప్రకటించాలని నేను మీద్వారా హోం మినిష్టరుగారికి మనవిచేస్తున్నాను. నేను 304 కింద ఇచ్చాను. దాన్ని ఎడ్మిట్ చేయండి? సుదీర్ఘంగా చర్చించడానికి అవకాశం ఇవ్వండి. దీనిపై తాత్కాలిక మంత్రిగారు ఏమి చెప్పుతారో దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తాత్కాలికంగా చెప్పుతాను. ఒక మర్డర్ కేసు అయింది; దురదృష్టకరం. అది ఎవరు చేశారనేది ఫస్టు ఇన్ఫర్మేషన్ బట్టి, కేసు రిజిష్టరు అయింది, ఆల్‌రెడీ కేసు ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. ఎక్యూజ్డ్‌ను ఎరెస్టు చేయడంలో ఇంకా గట్టి చర్యతీసుకోవాలని మేము కోరతాము. ఇంకేమైనా అనుమానాలు ఉంటే, వ్రాసి ఇవ్వండి, దానిపై తగువిధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- దయచేసి దాన్ని ఎడ్మిట్ చేయండి? ఇది రాజకీయ హత్య. ఇది సహించడానికి వీలులేదు. మంత్రిగారు అవహేళనగా చెప్పుతున్నారు. అది కూడా ఉంటే చూస్తాను. ఇది సీరియస్ విషయం రాజకీయనాయకుల హత్యలు ఇప్పటినుంచి కాదు, విజయవాడలో చాలాకాలంనుంచి ఒక సంప్రదాయంగా వస్తున్నది. ఈ పద్ధతిని అందరం ఖండించాలి. కాబట్టి, మీరు తీవ్రంగా చర్యతీసుకోవాలి. 304 కింద ఎడ్మిట్ చేయాలి. దీనికి అవకాశం కల్పించాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవ సభ్యులతో సవినయంగా మనవి చేస్తున్నాను. నాకు ఎవరినీ అవహేళన చేయాలని లేదు. నేను అవహేళన చేయలేదు. వారికి ఎందుకు తప్పు అభిప్రాయం జరిగిందో, వారి అభిప్రాయం మార్చుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు నేను చాలా సీరియస్‌గా ఆలోచించేవాణ్ణి, ఈక్వల్‌గా సీరియస్‌గానే చర్య తీసుకోవడం జరుగుతుందని వారితో మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ప్లాన్డ్ మర్డర్స్ జరుగుతున్నాయి, ముఖ్యంగా విజయవాడలో అన్ని పొలిటికల్ పార్టీస్ లీడర్స్ మర్డర్సులో యిన్‌వాల్వ్ అవుతున్నారు. దయచేసి ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మర్డర్స్ జరిగిన తరువాత యఫ్.ఐ.ఆర్. బుక్ చేస్తాము అని, క్యాజువల్ మరణాలలో లాగా చేస్తే లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయలేము. అందులోను విజయవాడ లాంటి నగరంలో పదేపదే జరుగుతున్నాయి. అన్ని పార్టీలవారు చనిపోతున్నారు. మీ మధ్య, మీ యిద్దరి మధ్య వున్నవి మాకు అంటగట్టి మా లీడర్‌ను చంపారు. ప్లాన్డ్ మర్డర్స్ కావాలని చేస్తున్నారు. ప్రికాషనరీ మెజర్స్ తీసుకునే విషయంలో సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మొన్ననే మనవి చేశాము. మేము ఎంతో సీరియస్‌గా చేస్తున్నాము. దానికొరకే ఒక డ్రైవ్ - we have already started

a drive to recover all these illicit weapons. ఎవరెవరయితే ఓపెన్ వెపన్స్‌తో పెరేడ్ చేస్తున్నారో, వారినుండి రికవర్ చేయడానికి డ్రైవ్ స్టార్ట్ చేయడం.... we have been serious at it. అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా పులి మామిడి అనే గ్రామంలో రామచంద్రారెడ్డి అనే ఒక భూస్వామి 5 వేల ఎకరాల భూమి కలిగివున్నారు. అది జాగీర్ గ్రామం. వీరు పట్వారీగా వుండి, జాగీర్దారు పాకిస్తాన్‌కు పారిపోతే, మొత్తం భూమిని తన పేరుమీద నమోదు చేసుకొని, 5 వేల ఎకరాల భూమిని అక్రమంగా కాజేశారు. ల్యాండ్ సీలింగ్ నుండి తప్పించుకోవడానికి అందులో 574 ఎకరాలు ప్రక్కనే వున్న లంబాడీలకు అమ్మారు. 234 ఎకరాలు వుంటే, ఒక దేవుని పేరు పెట్టారు. దేవుడు లేడు. పూజారి హైదరాబాదులో వున్నారు. ఆయన పేరుతో ఈయనే అనుభవిస్తున్నాడు. 837 ఎకరాలు 50-బి క్రింద బినామీగా యితరులపేరుమీద ట్రాన్స్‌ఫర్ చేయించారు. అది బినామీ అని జాయింట్ కలెక్టరు దాన్ని కొట్టివేయడం జరిగింది. అంతేకాకుండా 94 ఎకరాల గవర్నమెంట్ ల్యాండ్ కూడా ఆక్యుపై చేసుకొని వున్నారు. ఇది ఎక్కడి అన్యాయం? అక్రమంగా ఇంత భూమి కలిగివున్నందున, అక్కడి పేదలంతా ఈ విషయంలో ఆందోళన చేయడం, ఆయనకు పని చేయకుండా దాదాపు సోషల్ బాయ్‌కాట్ చేయడం జరిగింది. ఆ పరిస్థితుల్లో ఆయన అక్కడ నుండి వచ్చి హైదరాబాదులో వుంటూ, యిప్పుడు, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాన్ని ఆసరాగా తీసుకొని పోలీసు ఫోర్సును ఉపయోగించి, పేదలను హెరాస్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. దానిమీద వాళ్ళంతా చాలా ఆందోళన చేస్తున్నారు. రెండు వేల ఎకరాల భూమి బినామీగా వున్నట్లుగా కావలసిన ఆధారాలు వున్నాయి. 3 వేల ఎకరాలకు సర్వే నంబర్లేలేకుండా పోయాయి. ఇది పరిస్థితి. ఈ రామచంద్రారెడ్డి గౌరవ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారికి వియ్యంకుడట. ఈయన కుమారునికి వారు తమ కుమార్తెను యిచ్చారట. ఆ పేరుతో ఆయన బెదిరించి సాగించుకునే పని జరుగుతున్నది. ఇప్పటివరకు లేనిది, భూములను సాగు చేస్తున్నటువంటి వారిని పోలీసులను పెట్టి ఎందుకు హెరాస్ చేయడం జరుగుతోంది? ఆ విషయాలన్నీ నిన్న శాసనసభ్యులు వెళ్ళి చూసి వచ్చారు. వారు చెబుతున్న విషయం మీ దృష్టికి తీసుకు రావడం జరుగుతున్నది. రెవిన్యూ మంత్రిగారిని ఈ విషయంలో జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామ జోగయ్య (పాలకొల్లు):- అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు మాట్లాడడానికి అవకాశం లేదండీ.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామ జోగయ్య:- అధ్యక్షా, సి.పి.ఐ.వారికి అవకాశం యిచ్చారు. మాకు యివ్వకూడదా? మాకూ అవకాశం కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ సిహెచ్. వెంకట హరిరామ జోగయ్య:- మాకు ఎందుకు అవకాశం యివ్వకూడదు. ఈ విషయం పేపర్‌లో వచ్చింది. మేము కూడా మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు మంత్రిగారిని రిప్లయ్ చెప్పనివ్వండి. టైమ్ వేస్టు చేయవద్దు. రిప్లయ్ చెప్పవలసింది మంత్రిగారు, మీరు కాదు.

(ఇంటరప్షన్స్)

(శ్రీ సిహెచ్.వి. హరిరామజోగయ్య మాట్లాడుతున్నారు - అనుమతి గాని, మైకు గాని యివ్వబడలేదు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హరిరామజోగయ్యగారూ, దయచేసి కూర్చోండి. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. హరిరామజోగయ్యగారి స్పీచ్‌ని ఎక్స్‌పంజ్ అయినా చేయండి. లేదా డిబేట్‌కు అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావు గారూ, నేను హరిరామజోగయ్యగారికి అవకాశం యివ్వలేదు. వారికి అవకాశం యివ్వలేదు కాబట్టి it has not formed part of the record. I did not say and I did not give him a chance.

Sri K. Vidyadhara Rao:- Sir, If Mr. Hariramajogaiah wants to make it a debate we are ready for it.

( శ్రీ సిహెచ్. వెంకట హరిరామజోగయ్య నిలబడి మాట్లాడుతూనే వున్నారు)

Mr. Deputy Speaker:- You are not entitled to interrupt the debate here.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఇది తెలుగుదేశం తగాదా, కాంగ్రెస్ తగాదా కాదు. అందరికీ సంబంధించిన విషయం.

(Interruptions)

Mr. Deputy Speaker:- You are not entitled to interrupt the debate here.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు ప్రస్తావించిన అంశం విషయంలో తప్పకుండా, దీనిని పరిశీలన చేసి, విచారణచేసి తగు చర్య తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మేము 304 క్రింద నోటీసు యిచ్చాము. అడ్మిట్ చేయాలి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మేము ఆ గ్రామానికి వెళ్ళి వచ్చాము. మేము కూడా 304 క్రింద యిచ్చాము.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు డిబేట్‌లోకి పోవద్దు. 304 అడ్మిట్‌చేసే విషయం తరువాత చూద్దాము. మంత్రిగారిని రిప్లయ్ చెప్పనివ్వండి. రాఘవరెడ్డిగారు ధరోగా డిస్కస్ చేశారు. I cannot assure you now. We will consider about 304.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మేము 304 క్రింద యిచ్చాము. తప్పకుండా అడ్మిట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 విషయం మరోసారి చూద్దాము. ఇప్పుడు 304 కంటే ఎక్కువ పనే చేశారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను మనవి చేశాను. మరలా చెప్పమంటే చెబుతాను. నా మనవి ఒకటే. గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు జీరో అవర్‌లో ఒక ప్రస్తావన చేశారు. తప్పకుండా, దానిలో పరిశీలన చేసి......

(తెలుగుదేశం పార్టీనుండి చాలామంది గౌరవసభ్యులు మాట్లాడనారంభించారు)

(శ్రీ యన్. చంద్రబాబునాయుడు చేతులు ఊపుతూ, ఏమి చర్యలు తీసుకుంటారు అనడం వినిపించింది)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఏమి చర్యలు తీసుకుంటామనేది ఆయన అడిగారు కనుక చెప్పే అగత్యంలేదు. రాఘవరెడ్డిగారు ప్రస్తావించారు. పరిశీలిస్తాము, ఏమి చర్యలు తీసుకోవాలో, తీసుకుంటాము. Sir, I cannot be dictated...that cannot be done here. Sir, they can dictate to somebody but not to me. (indicating to Mr. Chandrababu Naidu) You can do that xxxxxxx but not here...mind you....not here. I know what you are. Sir, I have constrained myself. He cannot behave, as he behaved earlier. He cannot think and hold this House to ransom.... I am seriously telling him. Sir, otherwise he has to face the consequences. I am bound to answer them. There ends the matter. రాఘవరెడ్డిగారు ప్రస్తావించారు. వారికి నేను జవాబు చెప్పాను. ఎవరయినా యింకా ఏదయినా ప్రస్తావిస్తే, నేను మాట్లాడతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము స్పీకర్ గారిని అడిగాము. మిమ్మల్ని అడుగలేదు. మిమ్మల్ని అడిగే ప్రసక్తేలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మిమ్మల్ని అడిగితే వారు చెప్పిపోతారు ఏమిటండీ?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- మేము మిమ్మల్ని అడిగాము. ఆయన ఎవరు మాకు సమాధానం చెప్పడానికి? మేము 304 క్రింద యిచ్చామన్నాము. మంత్రిగారికి...

*** Expunged as ordered by the Chair.

who is he? That is none of his business. He should not dictate here. Who is he Sir?

(Interruptions)
Loud noices - (Bell)

This is the House. Is this democracy Sir?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్, ప్లీజ్, దయచేసి కూర్చోండి· ఈ అంశాన్ని రాఘవరెడ్డిగారు రెయిజ్ చేశారు· మధ్యలో హరరామ జోగయ్యగారు యింటర్‌ఫియర్ అవుతే, నేను కానివ్వలేదు·

(శ్రీ యన్· చంద్రబాబునాయుడు, శ్రీ జి·ముద్దుకృష్ణమనాయుడు తదితర తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు మాట్లాడనారంభించారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చేతులు ఊపడం మానండి చంద్రబాబునాయుడుగారూ

(అధికార పార్టీ, తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య పరస్పర వాదోపవాదాలు)

(ఇంటరప్షన్స్)

చంద్రబాబునాయుడుగారూ, మీరు బెదిరించలేరు ఎవరినీ యిక్కడ· I have to name you Mr. Chandrababu Naidu. చేతులు వూపుతారేమిటండీ· ఎవరిని మీరు బెదిరిస్తారు? మీరు బెదిరింపులు మానుకోవాలి· You must know how to behave in the House. You must know the Parliamentary etiquette please.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, you have to come to our rescue when the Minister threatens us.

Mr. Deputy Speaker:- All of you resume your seats.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ విధంగా ప్రభుత్వం తరఫున శాసనసభా వ్యవహారాల మంత్రిగారు తొందరపడడం మంచిది కాదు· మంచి సాంప్రదాయం కాదు·

(ఇంటరప్షన్స్)

(శ్రీ కె· రాంభూపాల్‌రెడ్డి లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- రాంభూపాల్‌రెడ్డిగారూ, దయచేసి కూర్చోండి· All of you please resume your seats.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మేము 304 క్రింద యిచ్చాము, తమరు అడ్మిట్ చేయండి అని తమరిని అడుగుతూ వుంటే, శాసనసభా వ్యవహారాలమంత్రి తొందరపడి డైరెక్టుగా సభ్యులమీద ఆరోపణ చేయడం వారి ఉన్నతికి, తగిన స్థాయికాదు· దయచేసి, ఈ పద్ధతి మంచిదికాదని వారిని హెచ్చరించకపోతే, శాసనసభ ఈ విధంగా జరగడం అనేది

అసాధ్యం. ఇది మంచి పద్ధతికాదు. 304 క్రింద అడ్మిట్ చేయండని తమరిని అడిగాము. ఆ అవకాశం ప్రతిపక్షాలవారికి వుంది. అది లేదని వారికి అభిప్రాయం కలగడం చాలా దురదృష్టకరమైన విషయం. 304 క్రింద అడ్మిట్ చేయవలసిందిగా తమరికి మనవి చేస్తున్నాను. మా పార్టీ తరఫున అప్పల సూర్యనారాయణగారు మాట్లాడతారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఒక 10 నిముషాల ముందే తమ ఛాంబర్‌లో కూర్చొని చాలాసేపు చర్చించుకొని, సభ నడుపుకునే పద్ధతిని గురించి కూడా ఎవరిమటుకు వారు ఆందోళన వెలిబుచ్చుకొని వెలుపలకు వచ్చాము. గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు ఒక యిస్యూను రెయిజ్ చేశారు. మంత్రిగారు దానికి సమాధానం చెప్పారు. చంద్రబాబు నాయుడుగారు కాన్‌స్టెంట్‌గా తమరు నోటీస్ చేశారో, లేదో... ఆల్‌మోస్ట్ నిల్చొని మాట్లాడుతూ, మాట్లాడుతూ వున్నారు. మనం అనుకున్న మాట ఏమంటే, ఎవరైనా, ఛైర్ పర్మిషన్‌తో, మీ యిష్టం వచ్చినవారు, విత్ పర్మిషన్ లేచి ఏ యిస్యూ అయినా రెయిజ్ చేయడానికి అధికారం వుంది. రూల్స్ ఉన్నాయి. కాదని నేను డిస్ప్యూట్ చేయడం లేదు. కానీ ఇస్యూ రెయిజ్‌చేసే ముందు పద్ధతి ఒకటి ఉంది. అంగీకారమైన పద్ధతిలో, స్పీకర్‌గారి పర్మిషన్‌తోలేచి మాట్లాడాలి. మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అట్లా కాకుండా......

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- హరిరామజోగయ్యగారు ఎట్లా లేచారు?

శ్రీ కె. రోశయ్య:- నేను మనవి చేసేది అదే. వారు మాట్లాడారు. మేము కూర్చున్నాము. నేను రెండు మాటలు మాట్లాడడానికి ప్రయత్నిస్తున్నాను నేను మాట్లాడే అవకాశం ఉండాలి కదా?

(ప్రతిపక్ష సభ్యులలో నుండి ఒక గౌరవసభ్యుడు "ఎంతసేపు మాట్లాడతారు" అని అనడం వినిపించింది)

ఎంతసేపు మాట్లాడతారా? అధ్యక్షా, ఇదేమిటో అర్థంకావడం లేదు. ప్రతిపక్షాలు కంపెనీలాగా గుత్తకు తీసుకున్నట్లు, వారిష్టం వచ్చినట్లు మాట్లాడడం, వారి ఇష్టం వచ్చినట్లు చేసుకోవడం ఏమిటి? దీనికి హద్దూ, అదుపూ ఉంటుంది. పద్ధతి ఉంటుంది. మర్యాద ఉంటుంది. వారు మాట్లాడుతున్నప్పుడు మేము నోరు మూసుకుని కూర్చున్నంత మాత్రాన, మా అసమర్థత అనుకుంటే పొరపాటు. సభను మర్యాదగా నడిపించుకోవాలని, ప్రభుత్వం ఎంత సర్దుబాటు మనస్తత్వంతో ప్రయత్నం చేసుకుంటున్నా, ఆటకాయతనంగా, కవ్వింపుగా మాట్లాడతారా? ఇదా వారి ప్రవర్తన? ఇందుకా వారు ఈ శాసనసభకు వచ్చేది? మన గురించి బయట ప్రజానీకం ఏమనుకుంటారో అనేది ఒక్కసారి వెనక్కి తిరిగి చూడమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):- అధ్యక్షా,....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ సిట్ డవున్.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- ఇది శ్రీకాకుళానికి చెందిన మునిసిపాలిటీ విషయం.....

(ఈ దశలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు తమ స్థానంలో నిలబడి, మాట్లాడే ప్రయత్నం చేస్తుండగా, అధికారపక్ష సభ్యులనుండి తీవ్ర అంతరాయం ఏర్పడి, వారిని కూర్చోమని చెప్పడం జరిగింది)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- "మీరు స్పీకర్స్ కారు. స్పీకర్‌గారు అక్కడున్నారు. మీరు నన్ను డిక్టేట్ చేయ్యలేరు. స్పీకర్‌గారు చెబితేనే వినడం జరుగుతుంది. మీరు కాదు. యూ కాంట్ డిక్టేట్."

(ఇంటరప్షన్స్)

'మీరు కాదు వారిని చెప్పమనండి.'

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి. ప్లీజ్ రెస్యూం యువర్ సీట్స్. అప్పల సూర్యనారాయణగారూ, మీరు చెప్పండి. కంటిన్యూ చెయ్యండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఈ విషయం శ్రీకాకుళం మునిసిపాలిటీకి సంబంధించినది. ప్రస్తుతం సభలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు లేకపోయినా, రెవెన్యూ మంత్రిగారున్నారు కనుక ఈ విషయం తెలియచేస్తున్నాను. 16-4-90, సోమవారం 4 గంటలకు శ్రీకాకుళం మునిసిపాలిటీ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ యాక్ట్‌లో పొందుపరచిన 43 మరియు 74 సెక్షన్స్ క్రింద మూడు స్టాట్యుటరీ కమిటీస్ వేశారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఏ అంశం ఇది? ఇంతవరకూ ఎవరూ రెయిజ్ చెయ్యలేదు. ఆ పార్టీనుంచి వారొక్కరికే అవకాశం ఇచ్చారా? ఇంతవరకూ ఎవరూ చెప్పలేదు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- శ్రీకాకుళం మునిసిపాలిటీ గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంతవరకూ ఎవరికీ అవకాశం ఇవ్వలేదు. వారికే ఇచ్చాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- ప్రై సమావేశాలకు కోరం లేకుండా, ఈ కమిటీస్ వేసిన తరువాత, మునిసిపల్ కమీషనర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చాము. ఈ కోరం విషయంలో ప్రభుత్వం ఒక జి.ఓ. కూడా వచ్చింది. జి.ఓ.ఎం.ఎస్.నెం. 1077, హౌసింగ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, తేదీ 19, సెప్టెంబరు, 1981 ప్రకారం ఇచ్చారు. ఆ జి.వో. ఇంకా అమలులో ఉంది. రూల్ 4(1) క్రింద ఈ విధంగా ఉంది. "No business shall be transacted at the meeting

convened under Rule 3, unless there be atleast half of the total members of the councillors of the Council including ex-officio councillors."శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 32 ఉంది· ఎక్స్ అఫిషియోలు, ఎం·ఎల్·ఏ·; ఎం·పి· కలిపి రెండు, టోటల్ 34 ఉంటే, అక్కడ ఆ రోజు కోరం 16 మాత్రమే ఉంది· ఇటువంటి పరిస్థితిలో సమావేశాన్ని ఏర్పాటుచేసి, ఈ స్టాట్యుటరీ కమిటీస్‌ను ఏర్పాటు చేయడం జరిగింది· కనుక వాటిని రద్దు చెయ్యాలి· కనీసం ఫంక్షనింగ్ ఆఫ్ ది కమిటీస్ అయినా రద్దు చెయ్యాలి· ఇంతకు ముందు నాన్ అఫిషియల్ మండలాధ్యక్షుడుగా ఉండి, వైస్ ప్రెసిడెంట్ తాలూకు ఎన్నికలలో చాలా ఇబ్బందులు జరగడం తెలిసినదే· అటువంటి పరిస్థితులలో నాన్ అఫిషియల్ ఛైర్మన్, ఈ స్టాట్యుటరీ కమిటీస్‌ను చట్ట వ్యతిరేకంగా ఏర్పాటు చేయడం జరిగింది· ఈ కమిటీస్‌ను రద్దు చెయ్యాలి· దానికి సంబంధించి రెవ్యూ కాల్‌ఫర్ చేయాలని కోరుకుంటున్నాను·

Sri D.K. Samarasimha Reddy:- Sir, the Hon'ble Minister is not here. I will inform him. I will look into it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలా బిజినెస్ ఉంది· సి·ఎం·గారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి· ఇండిపెండెంట్స్‌లో నరసింహులుగారు మాట్లాడారు·

(ఇంటరప్షన్స్)

కృష్ణయ్యగారూ, మాట్లాడండి·

శ్రీ ఎన్·వి· కృష్ణయ్య (సిరిసిల్ల):- జి·వో· 288, 1986వ సంవత్సరం ప్రకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలోని ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ· 350 నుంచి రూ· 450 చొప్పున ఇంక్రిమెంట్ ఇచ్చారు· 1986 జుల్కై నుంచి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో అమలు జరగాలని ఇచ్చారు· కానీ ఇంతవరకూ అమలు జరగడంలేదు· 1986, నవంబరు, 17వ తేదీన ఇచ్చిన జి·వో· 288 ప్రకారం ఒక్కొక్క టీచరుకు రూ· 350, రూ· 450 చొప్పున ఇంక్రిమెంట్ శాంక్షన్ అయింది· ఒక్కొక్కరికి రూ· 30 వేల చొప్పున ఇవ్వాలి· కానీ డిస్‌బర్స్ చేయలేదు· తెలుగుదేశం పార్టీ వారూ చెయ్యలేదు· కాంగ్రెస్ వారూ చెయ్యలేదు· ఇదేం అన్యాయం? సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పాలి· శ్రీకాకుళం జిల్లాలో కంచెలి గ్రామంలో ఒక టీచర్ గోడమీద 'ఆకలి రాజ్యం' అని వ్రాసినందుకు ఆకలి అంటే ఏమిటి, రాజ్యం అంటే ఏమిటి అని వ్రాసినందుకు ఆయనను సస్పెండ్ చేశారు· డిస్‌మిస్ చేశారు· అతని పేరు ఎస్· నారాయణరావు· ఈ రెండింటికీ సంబంధించి విద్యాశాఖ మంత్రిగారు చెప్పాలి·

శ్రీ కె· రోశయ్య:- ఇది నాకు సంబంధించినది కాదు· నేను ఈ సమాచారాన్ని డిపార్ట్‌మెంట్‌కి పాస్‌చేసి, ఈ విషయాన్ని పరిశీలించమని చెబుతాను· అధ్యక్షా, తమరి అనుమతితో, 304 నోటీస్ తీసుకునే ముందుగా 1979-80, 1980-81కి సంబంధించి ఎక్సెస్ ఎక్స్‌పెండిచర్ మూవ్ చేస్తాను· నేను వేరే కార్యక్రమానికి వెళ్ళాలి· తమరు అనుమతిస్తే మూవ్ చేస్తాను·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- డిమాండ్స్ మూవ్ చేయడమే కదా? సరే.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- మిగతా డిమాండ్స్ కూడా ఇప్పుడే మూవ్ చేద్దాము.

## 1979-80 మరియు 1980-81 సంవత్సరములకు అధికగ్రాంట్లకొరకు అభ్యర్థన

Minister for Finance and Power (Sri K. Rosaiah):- Sir, I beg to present the Demands for Excess Grants for the years 1979-80 and 1980-81.

Mr. Deputy Speaker:- Demands presented.

Notice: 20th April, 1990.

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**DEMANDS FOR GRANTS FOR EXCESS EXPENDITURE IN THE YEAR 1979-80**

The Public Accounts Committee (1989-90) recommended regularisation of the excess expenditure incurred during 1979-80. On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 48,00,67,487 rupees be granted for the regularisation of the excess expenditure.

| | | Rs. |
|---|---|---|
| II | Government and Council of Ministers | 3,88,459 |
| IV | Elections | 1,58,43,169 |
| V | General Administrative Services | 2,94,50,392 |
| VI | District Administration | 19,24,713 |
| VIII | Stamps and Registration | 3,74,647 |
| IX | Excise Administration | 58,534 |
| X | Commercial Tax Administration | 4,46,306 |
| XII | Treasury and Accounts Administration | 20,96,032 |
| XIII | Police Administration | 1,07,16,709 |
| XVI | Public Works | 46,81,864 |
| XVII | Fire Services | 3,29,071 |
| XX | Education | 77,66,077 |
| XXIII | Urban Development | 63,12,890 |
| XXV | Labour and Employment | 6,48,72,166 |
| XXVIII | Tribal Welfare | 1,136 |
| XXX | Relief on account of Natural Calamities | 93,01,139 |
| XXXI | Relief and Rehabilitation | 1,36,254 |
| XXXII | Administration of Reqligious Endowments | 4,96,742 |
| XXXV | Minor Irrigation | 3,34,14,730 |
| XLIV | Multipurpose River Project | 1,79,57,603 |
| XLV | Irrigation | 3,26,90,335 |
| XLVI | Power Development | 3,64,97,754 |
| XLVII | Minor Port Development | 1,01,049 |
| XLVIII | Road Development | 14,89,07,896 |
| XLIX | Tourism | 7,30,172 |

| | | Rs. |
|---|---|---|
| L | Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions | 3,11,91,158 |
| LII | Loans to Government Servants and other Miscellaneous Loans | 2,33,80,490 |
| | Total: | 48,00,67,487 |

Notice : 20th April, 1990.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## DEMANDS FOR GRANTS FOR EXCESS EXPENDITURE IN THE YEAR 1980-81

The Public Accounts Committee (1989-90) recommended regularisation of the excess expenditure incurred during 1980-81. On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 38,49,94,252 rupees be granted for the regularisation of the excess expenditure.

| | | Rs. |
|---|---|---|
| III | Administration of Justice | 22,70,732 |
| IV | Elections | 22,68,300 |
| VI | District Administration | 2,81,47,409 |
| VIII | Stamps and Registration | 14,22,520 |
| IX | Excise Administration | 27,91,909 |
| X | Commerical Tax Administration | 1,06,41,459 |
| XII | Treasury and Accounts Administration | 21,64,372 |
| XIII | Police Administration | 2,03,96,383 |
| XV | Stationary and Printing Department | 19,93,887 |
| XVI | Public Works | 1,70,31,292 |
| XVII | Fire Services | 46,35,734 |
| XX | Education | 4,66,80,035 |
| XXI | Medical and Health Services | 18,31,061 |
| XXII | Housing | 18,97,800 |
| XXIII | Urban Development | 2,21,31,168 |
| XXV | Labour and Employment | 3,29,508 |
| XXVIII | Tribal Welfare | 65,87,362 |
| XXX | Relief on account of Natural Calamities | 3,73,92,541 |
| XXXV | Minor Irrigation | 1,81,99,269 |
| XXXVI | Animal Husbandry .. | 70,76,183 |
| XXXIX | Forests | 51,30,955 |
| XLIV | Multipurpose River Project | 4,15,28,837 |
| XLV | Irrigation | 4,65,71,594 |
| XLVI | Power Development | 79,56,907 |
| XLVII | Minor Port Development | 1,45,908 |
| XLVIII | Road Development | 1,98,82,477 |
| L | Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions. | 2,78,88,650 |
| | Total: | 38,49,94,252 |

1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. XLI — పరిశ్రమలు

అభ్యర్థన నెం. XLII — గనులు, పరిశ్రమలు

అభ్యర్థన నెం. XXIII — కార్మిక, ఉపాధికల్పన

అభ్యర్థన నెం. XL — గ్రామీణ, చిన్నపరిశ్రమలు

Sri K. Rosaiah:- Sir, with your permission, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.54,60,74,000 under Demand No: XLI - Industries."

Minister for Roads and Buildings (Sri Nallapareddi Sreenivasulu Reddy):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12,50,98,000 under Demand No: XLII - Mines and Minerals."

Minister for Labour and Employment (Sri J. Chittaranjan Das):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.12,21,60,000 under Demand No. XXIII - Labour and Employment."

Minister for Revenue, Law and Legislative Affairs (Sri D.K. Samarasimha Reddy):- Sir, with your permission, on behalf of the Minister for Wakfs and Urdu Academy, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.55,26,74,000 under Demand No. XL - Village and Small Industries."

Mr. Deputy Speaker:- Demands moved. Now Cut Motions.

NOTICE DATED: 22-3-1990

BATCH - V

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

DEMAND FOR GRANTS FOR THE YEAR 1990-91

DEMAND NO. XXIII - LABOUR AND EMPLOYMENT Rs. 12,21,60,000/-

Sri P. Nageswara Rao:- Sir, I beg to move :

To reduce the allotment of Rs.12,21,60,000/- for Labour and Employment by Rs. 100/-.

వ్యవసాయ కార్మికులకు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని తెచ్చి అమలు చేయనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,21,60,000/- for Labour and Employment by Rs. 100/-.

To discuss the policy of the Government in meeting the demands of SETWIN Transport entreprenuers whose buses were taken over by A.P.S.R.T.C. in 1982.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.12,21,60,000/- for Labour and Employment by Rs. 100/-.

నిరుద్యోగులకు పని కలిగించలేనందుకు అదేవిధంగా నిరుద్యోగభృతి అయినా కలిగించలేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.12,21,60,000/- for Labour and Employment by Rs. 100/-.

ఒక పోస్టుకు 7 గురిని పంపుతూ వున్నందున మిగతా 6 గురికి కనీసం బస్‌చార్జీలన్నా ఫ్రీ కలిగించలేనందున, ఉద్యోగాలు లేకపోగా, నిరుద్యోగభృతి యివ్వక తుదికి తిరగడానికి బస్ కిరాయిలకు యింట్లో పూసపోగు అమ్ముకొని అవస్థలపాలు చేయుచున్నందుకు నిరసనగా·

Sri Paturi Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs.12,21,60,000/- for Labour and Employment by Rs. 100/-.

రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలు అమలుజరుపుటకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనందుకు నిరసనగా·

## DEMAND NO. XL - VILLAGE AND SMALL INDUSTRIES Rs. 55,26,74,000/-

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 55,26,74,000/- for Village and Small Industries by Re. 1/-.

To discuss the demands of Saw Mill Owners Association, Kakinada for withdrawal of storage and Depot rules and amendment thereto issued in G.O.Ms.No. 272, Dated 1-8-89 and G.O. Ms.No. 448, Dated 28-12-1989.

## DEMAND NO. XLI - INDUSTRIES Rs. 54,60,74,000/-

To reduce the allotment of Rs.54,60,74,000/- for Industries by Re. 1/-.

To discuss the prospects of revival of Rayalaseema Paper Mills, Kurnool.

To reduce the allotment of Rs.54,60,74,000/- for Industries by Re. 1/-.

To discuss the prospects of revival of Sirsilk Factory, Sirpur.

To reduce the allotment of Rs.54,60,74,000/- for Industries by Re. 1/-.

To discuss the prospects of reopening of Electric Meters Factory, Sanathnagar.

To reduce the allotment of Rs.54,60,74,000/- for Industries by Re. 1/-.

To discuss the demands of Hyderabad Public Sector Mazdoor Sangh presented to the State Governor.

To reduce the allotment of Rs.54,60,74,000/- for Industries by Re. 1/-.

To discuss about providing an Industrial Estate in Maheswaram Mandal in Rangareddy District.

DEMAND NO. XLII - MINES AND MINERALS Rs. 12,50,98,000/-

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,50,98,000/- for Mines and Minerals by Re. 1/-.

ఖమ్మంజిల్లా కొణిజర్ల మండలం కొన్నిగ్రామాలలో కోరండం అనే విలువైన ఖనిజాలను ఏ రకమైన ప్రభుత్వ అనుమతిలేకుండా భూమిలోనుండి తీసి పెద్దఎత్తున అక్రమ వ్యాపారం సాగిస్తున్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చినా చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 12,50,98,000/- for Mines and Minerals by Re. 1/-.

To discuss illegal mining of Corandum stones in Konijerla Mandalam in Khammam District.

Mr. Deputy Speaker:- Cut-Motions moved.

## సభాసమక్షములో వుంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the papers to be laid are deemed to have been laid. The Report is also deemed to have been laid.

## PAPERS LAID

1. Report of the Commission of Inquiry on the death of Srinivasulu at Kalyandurg Police Station, Anantapur District and opening of fire by Police on 18-6-89.

2. Copy of 2nd Annual Report for 1980-81 and 3rd Annual Report for 1981-82 of Andhra Pradesh State Housing Corporation Limited.

3. Copy of the Report of the Comptroller and Auditor General of India for year ending 31-3-88 of Government of Andhra Pradesh No: 5 of 1989 (Autonomous Bodies and Development Programmes)

4. Copy of the Report of Comptroller and Auditor General of India for the year ended 31-3-88 of Government of Andhra Pradesh No. 6 of 1989 (Selected Departments).

5. Copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31-3-88 of Government of Andhra Pradesh No. 7 of 1989 (Commercial).

6. Copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31-3-88 of Government of Andhra Pradesh No. 8 of 1989 (Civil).

## సభాసమక్షములో వుంచిన నివేదిక

### వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి (1989-90) యొక్క నివేదిక

Copy of the Third Report of the Committee on Welfare of Backward Classes (1989-90) of Eight Legislative Assembly (which was presented to the Deputy Speaker on 20-11-1989 under Direction No. 1 issued by the Speaker dated: 2-2-1972.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము;

### వర్తకులు అక్రమ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పుటవలన అనకాపల్లి బెల్లంమార్కెటుకు రూ. 25 కోట్ల నష్టాన్ని గూర్చి

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మనకు ఉన్నది ఒక గంట టైమే ఇవ్వాళ. హోం డిమాండ్ మధ్యలో ఆగిపోయి ఉన్నది. 304 పోస్ట్‌పోన్ చేస్తే బాగుంటుంది. సి.ఎం.గారు స్టేట్‌మెంట్ చేయవలసి ఉంది ఇంపార్టెంట్ సబ్జెక్టు మీద.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, మళ్లీ టైం లేదు. ఎక్సాస్ట్ అయితే అయిపోతుంది.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- హోం డిమాండ్‌కు సమయం ఇవ్వలేకపోతే ఎలా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వెరీ సింపుల్ సర్. నేను త్వరగా ముగిస్తాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆల్ రైట్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో చాలా మార్కెట్ యార్డులలో సేల్స్ టాక్స్ ఎవేజన్ అవుతోంది. సేల్స్ టాక్స్ ఎవేజనే కాకుండా చట్టంలో ఉన్నటువంటి లూప్ హోల్స్ ప్లగ్ చేయడం ద్వారా పకడ్బందీగా సేల్స్ టాక్స్ వసూలు చేయడంద్వారా మన రాష్ట్ర ఆదాయం పెంచుకొనే అవకాశం కలుగుతుంది. దానిలోనే ఈ అనకాపల్లిలో జాగరీ మార్కెట్. ఆ మార్కెట్ పరిస్థితి నానాటికీ ప్రజలకు అనుమానం వస్తున్నది. అసలు జాగరీ మార్కెట్ అనకాపల్లిలో ఉంటుందా, మూత పడుతుందా? అని అనుమానాలు కలుగుతున్నాయి. ఈ మార్కెటువల్ల దాదాపు సంవత్సరానికి రూ. 50 కోట్ల బిజినెస్ టర్నోవర్ ఉంది. గ్రాడ్యుయల్‌గా తగ్గిపోతోంది. అన్నట్లు ఈ సంవత్సరం లెక్కలలో చాలా స్పష్టం అవుతోంది. ఈ మార్కెటు యార్డ్‌లో ఈనాడు లెక్కలూ, గత సంవత్సరానివీ పోల్చి చేస్తే ఎస్.టి., మార్కెట్ సెస్, ఇన్‌కం టాక్స్ ఎవేజన్‌తోబాటు వేలమంది వర్కర్స్ ఉన్నారు. ఆ వర్కర్స్ ఎవరికీ ఖచ్చితమయిన సాలరీస్ ఇవ్వలేని పరిస్థితి ఉంది. నేను చెప్పిన పై మూడు రంగాలలో టాక్స్ ఎవేజన్ అవుతోంది. దీనివల్ల రాష్ట్రానికి కోట్లకొద్దీ రూపాయలు నష్టం అవుతోంది. వ్యాపారంలో కొన్ని జాగరీ పర్చేజింగ్ పాయింట్స్ ఉన్నాయి. అదర్ దేన్ అనకాపల్లి – మార్కెట్ యార్డ్ కానటువంటి కొన్ని పర్చేజింగ్ పాయింట్స్ మంత్రిగారి జవాబులో వాటిని కూడా లీగలైజ్ చేసామని చెబుతున్నారు. కానీ పటిష్టంగా సేల్స్ టాక్స్ డిపార్టుమెంటూ, ఇతర డిపార్టుమెంటులూ పని చేయడంలేదు. అనాథరైజ్డ్ ఇల్లీగల్ పర్చేజింగ్ పాయింట్స్ నుంచి ట్రేడర్స్ నేరుగా అక్కడి నుంచే అనకాపల్లి రాకుండానే ఇతర రాష్ట్రాలకు ఈ జాగరీని తీసుకుపోవడంవల్ల రాష్ట్రానికి కోట్ల రూపాయల నష్టం జరుగుతోంది. ఈ పర్చేజింగ్ సెంటర్స్ ఏవయితే ఉన్నాయో తాడేపల్లిగూడెం, ఎర్రవరం నియర్ కిర్లంపూడి, వడవల్లి పర్చేజింగ్ పాయింట్స్ నుంచి నేరుగా ఈ జాగరీ అదర్ దేన్ అనకాపల్లి మార్కెటుకు పోతున్నాయి. దీనివల్ల ట్రేడర్స్‌కు లాభం అవుతోంది – ముఖ్యంగా పెద్ద ట్రేడర్స్. అనకాపల్లిలో గత ప్రభుత్వం కూడా ప్రపోజ్ చేసింది. రూ. 80 లక్షలు వెచ్చించి భూమి ఎక్వయిర్ చేసారు. రూ. 80 లక్షలు దీనిమీద ఖర్చు పెట్టి సక్రమంగా చేసి మార్కెటు యార్డును అతి పెద్ద మార్కెటుగా రూపు రేఖలు దిద్ది రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా చూడడంకోసం జాగ్రత్తలు తీసుకొంటున్నారు. ఈ మధ్యన ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ మార్కెటుకు సంబంధించి వాటిని అన్నిటినీ స్టే చేసి ఆ మార్కెటు యార్డు....

అధ్యక్షా, మీరు వినడంలేదు. మిమ్మలను డిస్టర్బ్ చేస్తున్నారు మీ వద్దకు వచ్చి. దయచేసి వినాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వింటున్నాను చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ముఖ్యంగా పెద్ద వ్యాపారస్తులకు టాక్స్ ఎవేజన్ చేయాలనేటువంటి క్రానిక్ థింకింగ్ ఉంది కాబట్టి వాళ్ళు ఆ మార్కెటు డెవలప్‌కాకుండా అడ్డు తగులుతున్నారు. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం కూడా ఆ మార్కెటు యార్డు

పెంచకుండా అక్కడ లోకల్ ఎం.పి.కి సంబంధించి పూల్‌బాగ్ ఏరియాలో ఉన్నదానిని ఎక్వయిర్ చేద్దామూ అనే ఆలోచన వచ్చినట్లు వినబడుతూ ఉంది. ఇది సక్రమమయిన ఆలోచనకాదని, మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రూ. 80 లక్షలు ఎక్విజిషన్‌కు ఖర్చు పెట్టారు. భూమిని సేకరించారు. మిగతా రూ. 80 లక్షలూ పెట్టి ఆ మార్కెటు యార్డు పెద్దగా తయారు చేస్తుంటే ఈ ఇల్లీగల్ అనాథరైజ్డ్ పర్చేజింగ్ పాయింట్స్ ఎక్కడెక్కడున్నాయో వాటిని తొలగించినట్లయితే నేరుగా ఈ జాగరీ అంతా మార్కెటుకు వచ్చే అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు చెప్పిన పర్చేజింగ్ పాయింట్స్ జాగరీ కొనాలీ అనుకొనేటువంటి వ్యాపారస్తులు other than Anakapalli market yard మాడుగులవద్ద చోడవరం, నర్సీపట్నం దగ్గర అనాథరైజ్డ్ పర్చేజింగ్ పాయింట్స్‌ను వాళ్లు ఎంకరేజ్ చేస్తున్నారు. ఎందుకంటే ఫార్మర్స్‌కు ఎవరికయితే వ్యాపారస్తులు అప్పుగా డబ్బు ఇస్తున్నారో వాళ్లు జాగరీని అప్పు తీరిపోతుందని మళ్లీ వాళ్లకే డబ్బు ఇచ్చిన వారికే ప్రైవేటు వారికే ఇస్తున్నారు. డబ్బు తీసుకొంటున్నారు కాబట్టి తిరిగి జాగరీ వాళ్లకే అప్పచెబుతున్నారు. దానిని మళ్లీ అనాథరైజ్డ్‌గా ఇలిసిట్‌గా వేరే రాష్ట్రాలకు ఇతర ప్రాంతాలకు వాళ్లు రవాణా చేయడంవల్ల సేల్స్ టాక్స్ కానీ మిగతా టాక్స్‌లు అన్నీ కూడా ఎవేజన్ అవుతున్నాయి. ఎవరయితే అనకాపల్లి మార్కెటులో The trader is supposed to pay 1% cess, 10% S.T. if he purchases Jaggery from the Anakapalli Market Yard. ఇవన్నీ కూడా అనకాపల్లి మార్కెటులో ఎవేజన్ అవుతున్నాయి. దీనివల్ల అన్ని రంగాలలో కూడా లాసెస్ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. అక్కడున్నటువంటి లేబర్స్‌కు వారికి చెందవలసిన లేబర్ ఛార్జీలు కూడా వారికి రావడంలేదు. ఈ రిపోర్టులో ఈనాడు స్పష్టంగా ఇక్కడ చెప్పబడింది. అనకాపల్లి మార్కెటులో గత సంవత్సరం 10.6 లక్షల క్వింటాల్స్ జాగరీ లాస్ట్ ఇయర్ వస్తే, ఈ సంవత్సరం కేవలం 6 లక్షల క్వింటాల్స్ జాగరీ మాత్రమే వచ్చింది. దీనిని బట్టి ఎంత డిస్కరేజ్ అవుతోందో ఒక్కసారి ఆలోచించండి. అంతేకాకుండా ఇన్‌కమ్ టాక్స్ వాళ్లు దాదాపు రూ. 5 కోట్ల ఇన్‌కం టాక్స్ వస్తుందని వాళ్లు గ్యారంటీ ఇస్తే ఈ సంవత్సరం రూ. 4 కోట్లు మాత్రమే వచ్చింది. అదే విధంగా మార్కెట్ కమిటీ కూడా కలక్షన్స్ దాదాపు రూ. 34 లక్షలు వస్తుందని అనుకొంటే దాని సేల్స్ ద్వారా ఈ సంవత్సరం రూ. 17 లక్షలు మాత్రమే వచ్చింది రికార్డులనుబట్టి చూస్తే. అనకాపల్లి మార్కెటు యార్డులో రోజు రోజుకూ టాక్స్ ఎవేజన్ పెరిగిపోతోంది. దానివల్ల ట్రేడర్స్‌యొక్క ఆధిపత్యం ఎక్కువ అయిపోయి ధనికులు ట్రేడర్స్‌గా ఉన్నారో వాళ్ల గుత్తాధిపత్యం ఈ అనకాపల్లి మార్కెటు యార్డుమీద ఎక్కువ అయిపోయి ఈ మార్కెటు విస్తరించబడకుండా ఈ మార్కెటు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికీ, రైతులకూ ఉపయోగకరంగా లేకుండా ఉండడానికి ప్రభుత్వంమీద వత్తిడి తెస్తున్నారు. దాని ఫలితంగా ల్యాండ్ ఎక్వయిర్ చేసిన దానిని రూ. 80 లక్షలు వెచ్చించిన దానిని మళ్లీ పునరాలోచనచేసి దానిని వదలిపెట్టి ఇంకా ఎక్కడో భూమిని తీసుకొనే ఆలోచన చేస్తుంటే ఏమిటి? మార్కెటు యార్డ్‌కు ల్యాండ్ అక్వయిర్ చేసారు. రూ. 80 లక్షలు ఖర్చు పెట్టి దానిని మిగతా మార్కెటు యార్డులతో సమానంగా చేయడానికి తిరిగి డబ్బు ఖర్చు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం స్టే ఇచ్చింది. దీని కారణాన ఇక్కడున్నటువంటి ట్రేడర్స్

అనకాపల్లిలో మార్కెటు ఉండడానికి వీలులేదని అంటున్నారు. దానివల్ల రైతులకు నష్టమే కాకుండా కోట్లాది రూపాయలు సాలీనా నష్టం వాటిల్లే ప్రమాదం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టి మీ ద్వారా మంత్రిగారికి రెండే రెండు ప్రశ్నలు వేస్తున్నాను. ఇలిసిట్‌గా ఆపరేట్ చేస్తున్న పర్చేజింగ్ పాయింట్స్ తొలగించాలి అంటే మార్కెటు యార్డుకు ఇదివరకు ప్రతిపాదించిన మార్కెటు యార్డుకు అక్వయిర్ చేసిన భూమిలోనే మార్కెటు యార్డ్ విస్తరించే విధంగా ప్రయత్నాలు చేయండి. ప్రభుత్వం ఇచ్చిన స్టే ఆర్డర్ తొలగించాలి. లోకల్‌గా ఉన్న ఎం.పి. భూమిని స్వాధీనం చేసుకోవాలన్న పునరాలోచనను వెంటనే ఆపుదల చేయండి. ఈ రాష్ట్ర బొక్కసంలో ఆదాయం వచ్చే విధంగా మీరు ప్రయత్నాలు చేయ వలసిందిగా మార్కెటింగ్ శాఖామాత్యులను కోరుతున్నాను.

సభాకార్యక్రమము

Mr. Deputy Speaker:- I would like the press to kindly note that the words exchanged between Sri Chandrababu Naidu and Hon. Minister Sri D.K. Samarasimha Reddy are deleted from the records. It is about the in-laws.

**రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము**

**వర్తకులు అక్రమ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పుటవలన అనకాపల్లి బెల్లంమార్కెటుకు రూ. 25 కోట్ల నష్టాన్ని గురించి**

శ్రీ డి. వీరభద్రరావు (అనకాపల్లి):– అనకాపల్లి రెగ్యులేటెడ్ మార్కెట్ యార్డ్‌లో కమర్షియల్ టాక్స్, మార్కెట్ సెస్, ఇన్‌కంటాక్స్, వల్చర్ అనే ధర్మటిని కొంతమంది పెద్ద వ్యాపారులవలన చాలా ఎక్కువ స్థాయిలో ఇవేజన్ జరుగుతున్న విషయంలో ఏ మాత్రం సందేహంలేదు. గతంలో వల్చర్ అనే జి.ఓ.ను ఇస్యూ చేసేప్పుడు ట్రేడర్స్ తాలూకు ఎకౌంట్స్‌ని మార్కెటింగ్ కమిటీవారు చెక్ చేయడానికి కూడా అవకాశంలేని విధంగా అందులో కొన్ని నియమాలను పొందుపరచడం జరిగింది. అందుచేత ఈ మార్కెట్ సెస్ ఏ స్థాయిలో ఎంతవరకు ఎగవేత వేయబడుతుందనేది పరిశీలించే హక్కు కూడా మార్కెట్ కమిటీకి కానీ, మార్కెట్ డిపార్ట్‌మెంట్‌కు కానీ లేకుండా పోయింది. దానిని చెక్ చేసే ఆ జి.ఓ.ను తిరిగి అమెండ్‌చేసి ట్రేడర్స్ తాలూకు ఎకౌంట్స్‌ను చెక్ చేసే అధికారాన్ని తిరిగి మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌వారు పొందేటట్లు చూడాలి. ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక సంఖ్యతో బెల్లం వ్యాపారం చేస్తున్న మార్కెట్ యార్డ్ అనకాపల్లి అయి వున్నది. ఉత్తరప్రదేశ్‌లో ఆపూర్ అనే మార్కెట్ యార్డ్ ప్రథమ స్థానంలో, అలాగే భారతదేశంలో అనకాపల్లి రెండవ స్థానంలో వున్నవి. ఈ 30 సంవత్సరాల నుంచీ ఈ మార్కెట్ యార్డ్‌కు స్థలసేకరణ జరగలేదు. నిర్దిష్టమైన స్థలం లేకపోవడంవలన రెగ్యులేటెడ్ మార్కెట్ యార్డ్ లేకపోవడం అనేది జరిగింది. మార్కెట్ యార్డ్ రెగ్యులేటెడ్ చేయడం అనేది సాధ్యంకాలేదు. కనుకనే ఈ టాక్సెస్ ఎవేజన్‌కు ఆస్కారం కలుగుతున్నది కాబట్టి మార్కెట్ యార్డ్‌ను వెంటనే నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతయినా వున్నది 1988వ సంవత్సరంలో ఎకరానికి రూ. 2 లక్షల

చొప్పున మొత్తం 30 ఎకరాలను స్వాధీనం చేసుకొని, ఆ భూమికి తగినంత నష్టపరిహారం చెల్లించి పనులు ప్రారంభించడం జరిగింది. సుమారు రూ. 88 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. మరో రూ. 82 లక్షల విలువచేసే వర్క్సకు టెండర్స్‌కూడా పిలవడం జరిగింది. టెండర్స్ ఫైనలైజ్ అయిపోయి వర్క్స ప్రారంభించడం కూడా జరిగింది. అలాంటి స్థాయిలో ప్రస్తు ప్రభుత్వం వాటిని పరిశీలన చేయకుండానే నిలుపుదల చేయడం జరిగింది. రైతుల విశ్రాంతి గృహాలు అయితేనేమిటి, ఆక్షన్ షెడ్స అయితేనేమిటి, క్యాంటీన్ బిల్డింగ్స అయితేనేమిటి, మరి రైతులకు, కార్మికులకు కావలసిన సదుపాయాలు కల్పించే నిర్మాణ కార్యక్రమాలన్నీ కూడా ఆగిపోయాయి. ప్రస్తుతం 1 కోటి 60 లక్షల రూపాయల చొప్పున కమిట్‌మెంట్ అయిన ఈ మార్కెటింగ్ యార్డ్ నిర్మాణం ఆగిపోయింది. దానివలన ఈ టాక్స ఇవేజన్‌కు చాలా ఎక్కువ ప్రాధాన్యత కలుగుతోంది. కేవలం ప్రస్తుత మార్కెట్ యార్డ్ మూడు ఎకరాల స్థలంలో వుంటోంది. ఈ మూడు ఎకరాల స్థలంలో కూడా కనీసం ఒకగేటు కూడా లేదు. ఏ గేట్ ద్వారా ఎలాంటి వెహికల్ ఎలా వెళ్ళిపోతోందో అనేది కూడా ఎవరు చెక్‌చేసే అవకాశంలేదు. అందుచేత ప్రస్తుతం ఏ స్థలాన్ని అయితే ఎక్వయిర్ చేశారో ఆ స్థలంలో వెంటనే మార్కెట్ యార్డ్ నిర్మాణం కొనసాగించవలసిన అవసరం వున్నది. కానీ ఇటీవల వచ్చిన వార్తలనుబట్టి పూల్‌బాగ్ అనే స్థలానికి ఈ మార్కెట్ యార్డ్‌ను మార్చాలనేది వినబడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలోని అయిదుగురు మంత్రులు మార్కెటింగ్ శాఖకు సంబంధించిన మంత్రులు ఆ పూల్‌బాగ్ అనే స్థలం గతంలో మార్కెట్ యార్డ్‌కు పనికిరాదని గతంలో వ్రాయడం జరిగింది. అయిదుసార్లు నిర్ణయం చేయడం జరిగింది. 1978వ సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రిగారు అయిన చెన్నారెడ్డిగారు, ఆనాడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా ఈ మార్కెట్ యార్డ్‌కు పూల్‌బాగ్ అనే స్థలం పనికిరాదని వారు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అయినప్పటికి కూడా ఈనాడు తిరిగి అదే స్థలాన్ని మార్కెట్ యార్డ్‌కు స్వీకరించే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లుగా తెలిసింది. ఎకరానికి రూ. 3 లక్షల చొప్పున యిచ్చి ఆ స్థలాన్ని సేకరిద్దామని, అంతేగాకుండా ఆ మార్కెట్ యార్డ్ మొత్తం స్థలం మధ్యలో 5 ఎకరాల స్థలాన్ని ఓనర్‌కు విడిచిపెట్టి మిగతా చుట్టూ వున్న 20 ఎకరాల స్థలాన్ని మార్కెట్ యార్డ్‌కు సేకరించి దానిని మార్కెట్ యార్డ్‌కు నిర్ణయిద్దామని ప్రభుత్వంవారు సంకల్పిస్తున్నట్లు వార్తలు రావడం జరుగుతూ వున్నది. నిజానికి పూల్‌బాగ్ ఓనర్‌షిప్ గురించి ఒకసారి ఎగ్జామిన్ చేసినట్లయితే ఎస్టేట్ అబాలిషన్ యాక్ట్ క్రింద ఆ స్థలం టెనెంట్‌కు అయినా చెందాలి, లేదా ప్రభుత్వానికి అయినా చెందాలి. కానీ అటు టెనెంట్‌కు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ చెందకుండా ఒక్క రూపాయి పెట్టుబడిలేకుండా ఒక గుత్త వ్యాపారి ఆ మొత్తం స్థలాన్నంతటిని కూడా తన పేరున వ్రాయించుకోవడం జరిగింది. ఆ మార్కెట్ యార్డ్ వచ్చిన తరువాత ఆ మధ్యలో వున్న 5 ఎకరాల స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలకు అమ్ముకొని మిలియనీర్ అవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చాలా స్పష్టంగా తెలుస్తున్నది. నిజానికి ఏప్రిల్ మాసానికి మార్కెట్ యార్డ్ నిర్మాణం పూర్తి అయిపోతుందని ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌వాళ్ళు, మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఆనాడు ఆలోచన చేశారు. అలాంటి పరిస్థితులలో

రైతులందరు ఎంతో ఆనందించారు. తెలుగుదేశ ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసి దీని తాలూకు ఫలితాలను ఈ రైతులకు అందజేస్తుందనే ఆశతో వారందరు వుండడం జరిగింది. కానీ రైతు ఆశ నిరాశ చేయడం జరిగింది. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, ఒక వ్యక్తి తాలూకు స్వార్థప్రయోజనాల కోసం ఈ స్థలాన్ని మార్పు చేయడానికి నిర్ణయం తీసుకొన్నట్లుగా కనిపిస్తున్నది. కేవలం విషయాలను పరిశీలిస్తే తప్ప నిర్ణయాలు తీసుకోనను అని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కానీ ఈ విషయాలు ఏ మాత్రం పరిశీలన చేయకుండా, ఫైల్స్ తెప్పించుకొని చూడకుండా, సంబంధిత వ్యక్తులను కూడా ఏమీ అడగకుండా స్టే ఆర్డరు ఇచ్చి మూడు నెలలు అయింది. ఈ మూడు నెలల నుంచీ ఏ విధమైన చర్య తీసుకోకుండా మార్కెట్ యార్డ్ ఆ విధంగానే వుండడం జరిగింది. స్వాధీనం చేసుకొన్న స్థలాన్ని మరొక పర్పస్‌కు ఉపయోగించడం అనేది న్యాయం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం చాలా అప్రతిష్ఠపాలు అయ్యే అవకాశాలు వున్నాయి. కానీ ప్రస్తుతం ఏ స్థలానికి అయితే ఈ మార్కెట్ యార్డ్‌ను తరలించాలని అనుకొంటున్నారో ఆ స్థలం ప్రస్తుతం కాంగ్రెస్‌కు సంబంధించిన స్థానిక పార్లమెంట్ సభ్యుడి చేతులలో వున్నది. అందుచేత స్థానిక పార్లమెంట్ సభ్యుడిన్ కోటీశ్వరుడిని చేద్దామనే తలంపుతోనే ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణాన్ని ఆపుచేసి మరొక క్రొత్త మార్కెట్ యార్డ్ స్థలానికి దీనిని మార్పు చేయడం అనేది నిర్ధారణ అవుతుందని అందరికి తెలియపరుస్తున్నాను. అంతేగాకుండా అక్కడున్న పరిస్థితులనుబట్టి ప్రభుత్వం అప్రతిష్ఠపాలు అయ్యే అవకాశం లేకుండా, రైతుల శ్రేయస్సుకోరి, కార్మికుల శ్రేయస్సు కోరి మరొకసారి పరిశీలన చేసి ప్రస్తుత చెరువు కంఠంలోనే మార్కెట్ యార్డ్ స్థలాన్ని కొనసాగించాలని క్రొత్తగా నిర్మాణానికి ఇచ్చిన స్టే ఆర్డర్‌ను తొలగించి ఆ నిర్మాణ కార్యక్రమాన్ని మూడు, నాలుగు నెలలలో పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో అనకాపల్లి ముఖ్యమైన బెల్లం మార్కెట్ కేంద్రం. 1988–89వ సంవత్సరంలో 10 కోట్ల, 60 లక్షల రూపాయల విలువ చేసే బెల్లం మార్కెట్‌కు వచ్చింది. అనకాపల్లి మార్కెట్ యార్డ్‌లో బెల్లం లావాదేవీలపై విధించిన మార్కెట్ రుసుంవలన వ్యవసాయ మార్కెట్ రంగానికి 30 లక్షల, 42 వేల రూపాయల ఆదాయం వచ్చిందని అనకాపల్లి శాసనసభ్యుడు చెప్పారు. 30 ఎకరాలకు స్టే వచ్చింది. ఆ 30 ఎకరాలు స్వాధీనం చేసుకొనేప్పుడు శాసనసభ్యుడు కూడా సహకరించారు. పాపం వారికి ఇందులో చాలా శ్రద్ధ వుంది. ఇప్పుడు ప్రజెంట్ ఎం.పి.గారి స్థలం ఎక్కడ వున్నదో అక్కడ వేయాలనే అభిప్రాయం మా దృష్టికి రాలేదు. 1975–76వ సంవత్సరంలో మార్కెట్ కమిటీ బిల్డింగ్స్ కట్టడానికి ఖర్చు పెట్టడం జరిగింది. లోకల్ రిప్రజెంటేటివ్స్ కొంతమంది వచ్చినప్పుడు స్టే యివ్వడం జరిగింది. కమీషనర్ ఆఫ్ మార్కెటింగ్‌ను పంపించి ఆ మార్కెట్ కమిటీ స్థలం ఎక్వయిర్ చేసినచోట మార్కెట్ యార్డ్‌ను వుంచేందుకు ప్రయత్నం చేస్తాము తప్ప వేరే ఎక్వయిర్‌చేసి ఇంకోచోటికి తరలించాలనే అభిప్రాయం మాకు మాత్రంలేదు. అలాంటి ప్రయత్నం ఏమీ జరగడంలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మనకు కావలసింది సేల్స్ టాక్స్ ఎవేజన్ లేకుండా మార్కెట్ సెస్ ద్వారా ప్రభుత్వానికి డబ్బులు రావాలి. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో గత సంవత్సరం గురించి లేదు. స్పష్టంగా కనపడుతున్నది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ టాక్స్ ఎవేజన్‌ద్వారా ప్రభుత్వానికి లాస్ వచ్చినట్లు స్పష్టంగా కనపడుతున్నది. నేరుగా వ్యాపారస్తులు పర్ఛేజింగ్ పాయింట్స్ నుంచి కొనుక్కొని వారికి ఇష్టం వచ్చినట్లుగా ఈ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు తీసుకు పోన్నందువలన టాక్స్ ఎవేజన్ జరుగుతున్నది. దానివలన వందలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. కాబట్టి మంత్రిగారు ఇలాంటి పాయింట్స్‌నన్నిటిని రద్దుచేసి అనకాపల్లి మార్కెట్‌లోనే ఈ బెల్లంన్ను అమ్మడానికి చర్యలు తీసుకోవాలి. అది సఫలీకృతం కావాలంటే 80 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొన్నారో దానికి విస్తరింప చేస్తారా, లేదా? ఎందుకంటే వారే స్టే ఇచ్చినారు. ఇది మార్కెట్ విస్తరణకు ఆటంకంగా వున్నది. దానిని వెకేట్ చేయించడానికి చర్య తీసుకొంటారా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, మార్కెట్ కమిటీ లైసెన్స్‌లు పొందినవారు ప్రతి మార్కెట్ కమిటీలో బెల్లం కొనుగోలు చేస్తున్నారు. 1988వ సంవత్సరంలో అనకాపల్లి బెల్లం మార్కెట్‌పై 3 లక్షల 42 రూపాయలు మార్కెట్ కమిటీకి వచ్చింది. 1989–90 సంవత్సరంలో అనకాపల్లి బెల్లంపై సెస్ 27 లక్షల రూపాయలు వచ్చింది. కొంత బెల్లం ఎర్రవం, వడపల్లి, తాడేపల్లిగూడెం మార్కెట్‌లకు అనకాపల్లి ఏరియా నుంచి వచ్చింది. అప్పుడు బెల్లంపై 7 లక్షల రూపాయల సెస్‌ను వసూలు చేయడం జరిగింది. అవి కూడా నోటిఫైడ్ మార్కెట్ కమిటీలే.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నోటిఫై అయినాయి కానీ మిగతా పర్ఛేజింగ్ పాయింట్స్‌లో సేల్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌వారు పోయి చూసే అవకాశం వున్నది. మార్కెట్ ద్వారా వారు తీసుకొంటూ వుండవచ్చు. కానీ ఒక రెగ్యులర్ పాయింట్‌లోనే సేల్స్‌టాక్స్ ఆఫీసులు రాష్ట్రంలో ఎన్నో మార్కెట్ యార్డులలో లేవు. మార్కెటు యార్డుకు సేల్స్‌టాక్స్ విభాగానికి మధ్యన డిస్ప్యూట్స్ కూడ వున్నవి. కోటి రూపాయలు అమ్మితే కేవలం పది 50 లక్షలు అమ్మినట్లు చూపెడుతున్నారు మార్కెటు యార్డ్‌లో. అందులో టాక్స్ ఎవేజన్ వుంది. ఎందుకంటే సేల్స్‌టాక్స్ విభాగమువారు అక్కడ వారి ఆఫీసు పెట్టలేకపోతున్నారు. మీరు గత సంవత్సరానికి యిప్పటి సంవత్సరానికి పోల్చుకుంటే –గత సంవత్సరము 50 కోట్ల బిజినెస్ వుంటే యిప్పుడు కాలేదని స్పష్టం అవుతుంది. ఇది అధికారుల తృప్తి కొరకో లేకపోతే అక్కడ ఎవరో చెప్పినది కాదు, మీకే స్పష్టంగా కనబడుతున్నది. అక్కడ మార్కెటు దెబ్బ తిన్నది. రికార్డ్సు స్పష్టం చేస్తున్నవి. మీరు యిచ్చిన రికార్డ్సు వున్నవి. మీరు ఏదో కొంత వసూలు చేస్తున్నారంటే చేస్తున్నారు. పెద్ద వ్యాపారస్థులను యిష్టము వచ్చినట్లు వాడుకుంటున్నారు. దానిలోకి పోకండి. ప్రభుత్వపరంగా మీరు ఏదైతే స్టే ఆర్డరు యిచ్చారో దానిని తొలగించి, అక్కడ మార్కెటు యార్డు పెద్దగా కావడానికి ఏదైతే లాండు ఎక్వయిరు చేశారో, దానిని ఆ మార్కెటు యార్డుకు వుపయోగించే విధంగా స్టెప్స్ [illegible]

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– అనకాపల్లి మార్కెటు యార్డులో గాని మరొక మార్కెటు యార్డులో గాని మా యిష్టం వచ్చినట్లు ఎక్కడా వాడుకోలేదు యీ నాలుగు మాసాలలో. రెండవ దానికి సమాధానం చెప్పాను, అదే రిపీట్ చేస్తే ఎట్లా, వారు సీనియర్ మెంబరు. మీకు ఎస్యూరెన్సు యిచ్చాను – 75 లక్షలు దానికి ఖర్చు పెట్టామని. మీరు కంగారుపడవలసిన అవసరం లేదు. స్థానిక శాసనసభ్యుడికి దానిమీద ఎంత యింటరెస్టు వుందో నాకు తెలుసు. ఆ రికార్డు అంతా నా వద్ద వుంది. కావాలంటే స్పీకరుగారి రూమ్‌లో మాట్లాడుకుందాము, నాకు అభ్యంతరంలేదు. అనకాపల్లి శాసనసభ్యుడు, యిప్పుడు కూడ శాసనసభ్యుడు, మాజీ మంత్రివర్యులు, వారికి దానిమీద ఎంత యింటరెస్టు వుందో మీకు తెలియని విషయాలు నాకు తెలుసు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీటింగు ఏర్పాటు చేయండి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– చేస్తాము. ఇప్పుడు మార్కెటు కమిటీకి వచ్చిన నష్టం లేదు. 88–89లో ఒక సమ్మె జరిగింది – 14, 15 రోజులు – ఈ సమ్మెవల్ల యిందాక చెప్పినటువంటి మూడు నాలుగు మార్కెటు కమిటీస్ – లైసెన్సు పొందినవి – వారు కొనడానికి అర్హులు. అక్కడికి డైవర్టు చేసినందువల్ల లాస్టు యియర్‌కు, బిఫోర్ లాస్టు యియర్‌కు, ప్రజెంట్ యియర్‌కు కొంత డిఫరెన్సు కానవస్తున్నది. యాక్చువల్‌గా యీ మార్కెటుకు వచ్చేది. ప్రక్క మార్కెట్లకు కూడ – యిక్కడికి కావాలంటే యిక్కడికి తీసుకు వచ్చే రైతులు – అక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువచ్చే రైతులు వున్నారు. దానిమీద వచ్చే యిన్కం ప్రభుత్వానికి వస్తుంది. ఆ ప్రాంతానికి దగ్గిర వున్న రైతులు వారికి అమ్ముకోడానికి అధికారం వుంది, అనకాపల్లి రావాలని లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆల్ పార్టీస్‌తో మీటింగు పెట్టండి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– అనకాపల్లికి రావాలని లేదు, ఆ ప్రక్క మార్కెట్లకు తీసుకుపోవచ్చు. ఇన్కం టాక్సుకు సంబంధించినంతవరకు మేము మాట్లాడి ఒక నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ టి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, దేశముమొత్తం మీద అనకాపల్లి రెండవ మార్కెటు యార్డు అని మంత్రిగారు ఒప్పుకున్నారు, శాసనసభ్యులు ఒప్పుకున్నారు. దానిపట్ల మీకు ఏమీ దురాశ లేకపోతే – ఆ మార్కెటు యార్డుకు 30 ఎకరాలు కొన్నారు, ఎక్వయిర్ చేశారు, 80 లక్షల రూపాయలు కట్టారు, టెండర్లు వేశారు. టెండర్లు వేసినప్పుడు దానిని యుద్ధప్రాతిపదికమీద కట్టాలి, కాని గేట్లు కూడ లేవని స్థానిక శాసనసభ్యులు చెబుతున్నారు. 30, 40 సంవత్సరాల నుండి రైతులకు గిట్టుబాటు ధరలులేకుండా అన్యాయం జరుగుతూ వుంటే, ప్రభుత్వానికి రావలసిన డబ్బు రాకుండా మధ్యదళారీలు దోచుకుంటూ వుంటే దానిని కట్టుదిట్టం చేయవలసిన బాధ్యత మార్కెటు యార్డు కమిటీకి వుందా లేదా? ఉన్నప్పుడు, టెండర్లు కాల్‌ఫర్ అయిన విషయము వాస్తవమా కాదా? ఆ పనులు ఎందుకు ఆపవలసి వచ్చింది? పని ఆపడమే కాదు, మేరు స్టే అర్డరు ఎందుకు

యిచ్చారు? మార్కెటు యార్డులో సమ్మె చేశారు. సమ్మె ఎందుకు చేశారు? వారికి లాభాలు ఎక్కువ వచ్చి చేశారా? వారికి జరిగిన అన్యాయాల గురించి సమ్మె చేశారు. మీరు చుట్ట ప్రక్కల ఎక్కడెక్కడో పంపించారు – ఎర్రవరం, వాడెపల్లి, తాడెపల్లిగూడెం, మిగతా స్థలాలకు పంపారు; అంటే దానిలో రెగ్యులేట్ కావడంలేదు. టాక్స్ కలక్షను ప్రభుత్వానికి రావలసిందిగాని రైతులకు గిట్టుబాటు ధర రావలసిందిగాని ఎవరికి రావడం లేదు. దానివల్ల ఎవరు లాభపడుతున్నారు? మధ్యదళారీలు లాభపడుతున్నారు. దానిని రెగ్యులరైజ్ చేస్తారా? ముఖ్యమంత్రిగారు స్టే యిచ్చారు. ఆ స్టేను వెకెట్ చేయాలి. స్థానిక యం.పి.గారు దానిలో లాలూచీ పడడం ఎందుకు? అతని భూమిని కొనాలని వత్తిడి ఎందుకు తీసుకురావాలి? తెలుగుదేశమువారు 30 ఎకరాల భూమికొంటే యివాళ యం.పి.గారు వచ్చి 25 ఎకరాలు కొనాలి, 5 ఎకరాలు నాకు వదిలి వేయాలి, ఆ 25 ఎకరాలనే డెవలప్ చేయాలని మీ పైన ఎందుకు వత్తిడి తెస్తున్నారు?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– 13–11–88 నుండి 30–11–88 వరకు అనకాపల్లి మార్కెటు యార్డులో సమ్మె జరిగింది. అప్పుడు మా ప్రభుత్వం లేదు. బాల్‌రెడ్డిగారికికల వచ్చిందేమో యం.పి.గారి ల్యాండు కొనాలని మేము అభిప్రాయం పడుతున్నట్లు. అలాంటి అభిప్రాయము ప్రస్తుతం మాకు లేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– స్టే యిచ్చి మూడు నెలలు అయింది, తెలుగుదేశము యివ్వ లేదు, మీరు ఎందుకు యిచ్చారో చెప్పండి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– వెయిట్ అండ్ సీ. బాల్‌రెడ్డిగారి లాంటి పీపుల్స్ రిప్రజంటేటివ్స్, లోకల్‌వారు వచ్చి అడిగితే – అన్ని మేము తిరిగి చూడాలంటే చూడలేము, అనకాపల్లి మార్కెటుకు వెళ్లి చూశాము – ఆరు, ఏడు లక్షల ప్రజలచేత ఎలక్ట్ అయినవారు యిద్దరు యం.పి.లు వచ్చి కావాలంటే – యివ్వడం జరిగింది. స్టే అంటే నాట్ పనిష్‌మెంట్. స్టే వెకెట్ చేయాలని మీరు చెప్పింది కరక్ట్ అయితే ఆలోచన చేస్తాము. స్టే యిచ్చినంత మాత్రాన అక్కడ కట్టకూడదని కాదు. స్టే అంటే ప్రస్తుతం ఆపడం, బాల్‌రెడ్డిగారు అర్థం చేసుకోవాలి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– మేము అనకాపల్లి పోయి వచ్చాము. స్టే యివ్వాలనే దురాలోచన ఎందుకు వచ్చింది?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– బాల్‌రెడ్డిగారు కన్‌ఫ్యూజ్ అవుతున్నారు, కన్‌ఫ్యూజ్ కావలసిన అవసరం లేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అనకాపల్లి రెగ్యులేటెడ్ మార్కెటు యార్డు అనే వుద్దేశముతో గత ప్రభుత్వం 30 ఎకరాలు ఎక్వయిర్‌చేసి 80 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా

అదనంగా 80 లక్షలకొరకు టెండర్సు కూడ పిలవడం జరిగింది. ఈ సందర్భములో ఇద్దరు యం.పి.లు. వెళ్ళితే, మేము స్టే ఇచ్చామంటే ఏమైనా అర్థం వుందా? ఇందులో దురుద్దేశం వుందా లేదా అనేది ఆలోచించాలి. అందుకని స్పెసిఫిక్‌గా మంత్రిగారికి క్వశ్చన్ వేస్తున్నాను, స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పండి – ఆ స్టేను వెంటనే వెకేట్ చేస్తారా? ఇద్దరు కాంగ్రెస్ యం.పి.లు స్టే తీసుకున్నారంటే ప్రజలు ఏమి అనుకుంటారు? అక్కడ రెగ్యులేటెడ్ మార్కెట్ యార్డువస్తున్న సందర్భములో అక్కడ జరుగుతున్న అభివృద్ధిని ఆటంకపరచడానికి యీ స్టే యివ్వడం జరిగిందని అక్కడి రైతులు అనుకుంటున్నారు. వెంటనే స్టే వెకేట్ చేయండి. రెండవది, రాయలసీమ ప్రాంతములో అక్కడ వున్న జాయింటు డైరక్టరు వేరుసెనగ కొనడములో మూడు నాలుగుసార్లు టాక్సు వేయడంవల్ల అక్కడి రైతులకు ఎంతో యిబ్బంది అవుతున్నది. ఈ విషయములో సంబంధిత జాయింటు డైరక్టరుకు డైరక్షన్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను..

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– ఇది ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం. ఎవరు వచ్చి రిప్రజంటేషను యిచ్చినా అది ఆలోచించవలసి వుంటుంది. స్టే యివ్వవలసివచ్చి యిచ్చాము. టి.డి.పి.వారు గాని కమ్యూనిస్టు పార్టీవారు గాని వచ్చినా కూడ స్టేలు యిచ్చాము. ఇది వన్ మ్యాన్ ప్రభుత్వం కాదు, యిది ప్రజా ప్రభుత్వము. మీరు చెప్పింది కరక్టు అయితే, స్టే వెకేట్ చేయవలసి వస్తే పెద్ద టైము అక్కరలేదు. రాయలసీమ జిల్లాలగురించి వారు చెప్పారు, లోగడ దానికి సంబంధించి క్వశ్చన్ వచ్చింది. దాని ఎంక్వయిరీకి జాయింటు డైరక్టరును పంపించాము. ఆ రిపోర్టు వచ్చిన తరువాత సభ ముందు పెడుతాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– స్టే యిచ్చామంటే ఏమీ ఆలోచించకుండా స్టే యిస్తారా? కనీసం ఏమి వున్నది ఏమి లేదు అనేది చూడకుండా వూరకనే స్టే యిస్తారా? మంత్రిగారి పొలంమీద ఏదో పిటీషను పెట్టుకుంటే స్టే యిస్తారా? ఫైల్సు చూడకుండా స్టే ఎట్లా ఇస్తారు?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– స్టే యివ్వడానికి ప్రభుత్వానికి అధికారం వుంది. యం.పి.లు, ఎం.ఎల్.ఎ.లు, కొన్ని వందల మంది రిప్రజంటేషన్సు యిచ్చారు. అన్ని తిరిగి చూడడం అయితే కష్టం. స్టే యివ్వడం జరిగింది. స్టే అంటే పూర్తిగా నిలుపుదల చేయడం కాదు. అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వములో ఎన్ని స్టేలు యిచ్చారో ఒకసారి పరిశీలన చేయండి. రెడ్డిగారికి కల వచ్చిందేమో. డోంట్ వరీ. మీరు కంగారు పడవలసిన అవసరం లేదు. ఈ రాష్ట్రములోని అన్ని మార్కెటు యార్డులను డెవలప్ చేసి రైతులకు సేవ చేయడానికే యీ ప్రభుత్వం వుంది. 18 గంటలు పని చేస్తున్నాము. మళ్ళీ మార్కెటు కమిటీ గురించి విచారణ చేయించి స్టేను గురించి ఆలోచన చేస్తాము. స్టే అంటే టెంపరరీ—

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా...

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– విద్యాసాగరరావుగారు అనకాపల్లి వెళ్లి చూడలేదు పాపం – మీరు దయచేసి ఒకసారి వెళ్లి చూడండి.

శ్రీ డి. వీరభద్రరావు:– అధ్యక్షా, రైతులకు అక్కడ ఏ మాత్రము సదరుపాయాలు వుండడంలేదు. దాని అర్జన్సీగురించి తమ దృష్టికి తెస్తున్నాను. రైతులు అక్కడ చాలా యిబ్బంది పడుతున్నారు. అక్కడ వున్నటువంటి రైతులుగాని కార్మికులుగాని సీజనులో 24 గంటలు పనిచేసే పరిస్థితి వుంటుంది. అక్కడ వున్నటువంటి కేవలం మూడు ఎకరాల స్థలంలో ఏ సదుపాయాలు లేనటువంటి పరిస్థితిలో వారు బాధపడుతున్నారు. మొత్తం రాష్ట్రంలో వున్న ప్రజలుగాని, రైతులు, వ్యాపారస్తులుగాని అక్కడికి రావడం జరుగుతుంది. ఇతర రాష్ట్రాలనుండి కూడ రావడం జరుగుతుంది. రేపు పొద్దున దాని కాస్ట్ ఆఫ్ కనస్ట్రక్షను పెరిగిపోతుంది. ఈ స్టే యింకా కొన్ని రోజులు వుంటే, కాస్ట్ ఆఫ్ కనస్ట్రక్షను పెరిగి ఆ కాంట్రాక్టరు వెనక్కు పోయే పరిస్థితి వుంది. దాని కాస్ట్ పెరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది. మళ్లీ డబ్బు దుర్వినియోగము అయ్యే పరిస్థితి మార్కెటు కమిటీలో వుంటుంది గాబట్టి వెంటనే మీరు యిచ్చినటువంటి ఎస్యూరెన్సును ఆధారం చేసుకొని యీ స్టేను తొలగించి కనస్ట్రక్షను వెంటనే ప్రారంభించే అవకాశము కల్పించాలని కోరుతున్నాను. భారతదేశంలో రైల్వే ట్రాక్ మార్కెట్ యార్డు లోపలకు వచ్చి లోడింగు, అన్‌లోడింగు ఫెసలిటీస్ కలుగజేసేటటువంటి సదుపాయం ఒకే ఒక మార్కెట్‌కు ఉంది. అది ఉత్తరప్రదేశ్‌లోని అపూర్ మార్కెట్. అపూరు మార్కెట్ ఎలాగైతే ఉందో అలాగ దానిని కూడా తయారుచేయడానికి అవకాశాలు ఉన్నాయి. కనుక రైల్వే స్లైడింగ్సు కూడా ఈ స్థలంలో ఏర్పాటు చేయాలని గతంలో మార్కెట్ కమిటీవారు రైల్వే డిపార్టుమెంటును కోరి ఉన్నారు. దానిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపునుంచి కేంద్ర ప్రభుత్వాన్ని పర్సూ చేయించి రైల్వే స్లైడింగ్సు ఆ మార్కెట్ యార్డులోపలకు వచ్చేటటు వంటి ఏర్పాట్లు చేయిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తాడేపల్లిగూడెం పర్చేజింగు పాయింటులో, ఇరవరంలో ఉన్నటువంటి పర్చేజింగు పాయింటులో టాక్సు ఎవేజను కావడంలేదని అంటున్నారు. మార్కెట్ యార్డులో చట్టబద్ధంగా ఉన్నాయి కనుక మార్కెటింగు సెస్ ఎవేజను కావడంలేదని అంటున్నారు. సేల్సు టాక్సు ఎవేజను అవుతున్నది. అనకాపల్లిలో ఉన్నటువంటి మార్కెట్‌లాగ వస్తేనే సేల్సుటాక్సు తీసుకొనడానికి అవకాశం ఉంటుంది. మిగిలిన ఏ పర్చేజి పాయింట్సులో కొన్నామీకు మార్కెట్‌సెస్ రావచ్చు కాని సేల్సు టాక్సు రాదు. అక్కడున్నటువంటి కార్మికులకు నష్టం అవుతుంది. వారు స్టే ఇచ్చారు. వీల్నైతే అది వెకేట్ చేస్తామని అంటున్నారు. ఇప్పుడు గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు వచ్చారు. ఇది మన రాష్ట్ర ఆదాయానికి సంబంధించిన విషయం. మనం ఆదాయం ఎక్కువ తీసుకోవాలి. కనుక అనకాపల్లి మార్కెట్ యార్డును అభివృద్ధి చేయడానికి స్టే వెకేట్ చేస్తామని ఎస్యూరెన్సు ఇస్తే సరిపోతుంది. In the interest of the State I am requesting the Hon'ble Chief Minister to make a statement.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- దీనికి మా నాయకులు అక్కరలేదు. శ్రీ విద్యాసాగర రావుగారి ఆదుర్దా, ఆవేదన మేము అర్థం చేసుకున్నాము. ఇది ప్రజా ప్రభుత్వం. స్థానిక శాసనసభ్యులు చెప్పినట్లుగా ప్రతి మార్కెట్ యార్డులో 100 మంది విశ్రాంతి తీసుకొనడానికి సకలచర్యలు తీసుకొంటున్నాము. గొడౌన్సు నిర్మాణం కూడా ఏర్పాటు చేస్తున్నాము. కొన్నిచోట్ల ఇప్పుడు కట్టడం జరిగింది. కొన్నిచోట్ల ప్రపోజల్సు ఉన్నాయి. ఇప్పుడు టెండర్లు పిలిచారు. సేల్సుటాక్సుకు సంబంధించినంతవరకు - శ్రీ విద్యాసాగరరావుగారు చెప్పింది మేము కన్సిడర్‌చేసి వీల్నైనంతవరకు ప్రయత్నం చేస్తాము. స్థానిక శాసనసభ్యులు రైల్వే ట్రాక్ గురించి చెప్పారు. అది గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో మాట్లాడి అది కూడా త్వరగా జరిగేలాగ ప్రయత్నం చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్టే ఆర్డరు వెకేట్ చేయాలి.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:- అది పరిశీలన చేస్తామని చెప్పాను. అది రీవిజిట్ చేస్తే ఎలాగ విద్యాసాగరరావుగారూ.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కోట్ల రూపాయల నష్టం అవుతున్నది. ముఖ్య మంత్రిగారు వచ్చారు కనుక, అక్కడ ముఖ్యమంత్రిగారు స్టే ఇచ్చారు కనుక ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారి రిప్లయిలో థరోగా చెప్పారు.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:- ఆ టైములో నేను లేను. వారు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళారు, వారు స్టే ఇచ్చారు - న్యాయం అనుకొని. దానిని పరిశీలన చేస్తామని చెప్పాను కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని మేము వేడు కొంటున్నాము. వారు దీనిని గురించి చెబితే క్లియర్ అవుతుంది. సేల్సుటాక్సు ఎవేజన్ కాకుండా చూస్తే కొన్ని కోట్లు వస్తుంది. స్టే వెకేట్ చేయవలసిందిగా, మార్కెట్ యార్డును అభివృద్ధి చేయవలసిందిగా వేడుకొంటున్నాను.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- అధ్యక్షా, నాకు సరిగా దాని సందర్భం తెలియదు కనుక గౌరవసభ్యులు, ప్రతిపక్ష నాయకులు చెప్పిన మాటలను దృష్టిలో పెట్టుకొని తిరిగి రీఎగ్జామిన్ చేస్తాము.

Mr. Deputy Speaker:- Now, we shall pass on to....

(Interruptions)

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: వర్తకులు అక్రమ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పుటవలన అనకాపల్లి బెల్లం మార్కెటుకు రూ. 25 కోట్ల నష్టాన్ని గూర్చి.

We will consider it later. I have given time to the Hon'ble Chief Minister to make a statement at 1-00 P.M. He will make a statement now.

Dr.M. Channa Reddy:- As the Hon'ble Members are aware, the Krishna Waters Dispute Tribunal made an award making an allotment of 560 TMC to Maharashtra, 700 TMC to Karnataka and 800 TMC to Andhra Pradesh. It has also stipulated that they would review the situation only in 2000 A.D. The Tribunal, however, maintained that meanwhile the remaining water may be utilised by Andhra Pradesh Government.

Attempts have been made to review the situation and settle the pending matters during the last three or four years, but unfortunately, it was a deadlock, as the then Chief Minister considered it unnecessary to attend the meetings convened by the Central Government. Further, the matter could not be resolved in the discussions he had with the then Prime Minister of India.

Soonafter the present Government tookover, the Karnataka Chief Minister, who was on his way to his home constituency, discussed with me about this matter. He felt that, perhaps, instead of waiting till 2000 AD for the review of the surplus waters, we could as well decide this matter and agree upon the apportinonment of the surplus water between the three States right now. I told him that it is better to wait till 2000 AD as stipulated by the Tribunal. I place on the Table of the House a copy of my letter sent to him in this regard.

After that, I also wrote to the Maharashtra Chief Minister and suggested abou the meeting of the three States. Both of them were good enough to respond to the invitation for the meeting at Tirupati on 21st April and, if necessary, to continue it on 22nd April, 1990.

I am happy to note that as scheduled, we met at Tirupati, after three of us had Lord Venkateswara's darshan. In the morning, the officials of the three States met for about two hours and later we met along with the officials for 1½ hours. All the points arising out of the Award were discussed at length. Later, we three met without any aides and further pursued the decisions.

The talks on all occasions were held in a cordial atmosphere and we appreciated each other's points of view and the implications involved. The very fact that the Chief Ministers of the 3 concerned States were able to meet for the first time after the Award was in itself a great achievement and the Chief Ministers of Maharashtra and Karnataka felt

very happy that in a matter which is pending for long time, I was able to take the initiative and convene this meeting at the Holy place like Tirupati. They considered this a great breakthrough.

The three Chief Ministers finally decided to convene the next meeting sometime in June, for which the Chief Minister of Karnataka has extended the invitation to hold it at Mysore. As at this juncture, when we are attempting to arrive at the points of agreement and have decided to pursue the talks. I feel mentioning details relating to the points would not be proper. Meanwhile, we can further consult our officials, colleagues and the Opposition parties in this regard. I hope and trust we will have the co-operation and understanding from all sides and we will be able to find a solution to this problem.

Dr. M. Channa Reddy, Chief Minister of Andhra Pradesh, Hyderabad, February, 17, 1990.

DO Lr.No.86/Irr.X/90-

My dear Shri Veerendra Patilji,

I thank you for your suggestion that we should discuss the issues of surplus waters in Krishna river. I firmly believe that, in a federal set up like ours, issues should be sorted out by mutual understanding and goodwill. You would agree that any fruitful discussion on the subject should be preceded by collection and exchange of hydrological data on the flow and utilisation of waters of Krishna in the three States.

2. It would be appropriate to mention here that the first agreement regarding the sharing of waters in Krishna basin between the then States of Bombay, Mysore, Hyderabad and Madras took place in 1951. Since Mysore State did not ratify this agreement, the discussions among the successor States went on for years culminating in the appointment of Krishna Water Disputes Tribunal in 1969 and publication of its Report in 1973 and 1976. Thus, there was a gap of 25 years between 1951 Agreement and the Bachawat Tribunal Report in 1976. Significantly, the Krishna Water Disputes Tribunal suggested that its findings be reviewed after about 25 years in 2000 A.D. The reason given by Krishna Water Disputes Tribunal in suggesting a review in 2000 A.D. is that more useful data will be available during the intervening period. Thus, both the events happened after a gap of 25 years which suggests that such interval is reasonable and useful.

3. I understand that the Central Water Commission has just started the work of collection and exchange of hydrological data among the three States.

4. You are aware that Maharashtra State is a necessary third party for any discussion regarding waters of Krishna river. It may be difficult for the Chief Minister of Maharashtra State to be available for any discussion at this point of time in view of the impending elections to the State Assembly.

5. In view of this background, I feel that it would be advisable to await the results of the useful exercise started by the Central Water Commission.

6. In this context I would also like to refer to the execution of Telugu Ganga Project. When this project was takenup, Maharashtra and Karnataka States had some apprehensions about the availability of water. These were discussed in the meeting convened by the Ministry of Water Resources on 28th April, 1986. During the discussions a list of questions was prepared to be answered by us. Our State Government representatives gave elaborate replies. Our Government has sent further clarifications on the objections raised by Karnataka and Maharashtra Governments. I enclose copies of these references for your kind perusal.

7. You will appreciate that the Telugu Ganga Project is only to utilise 29 TMC of water for irrigation in Andhra Pradesh which is a fraction of the estimated excess availability of water in the Krishna river over and above 2060 TMC. While our waiting till 2000 AD to consider distribution of the surplus water over and above 2060 TMC among the three riparian States will enable us to have a scientifically and technically comprehensive base, the share of Andhra Pradesh in the surplus water will certainly be not less than 29 TMC. Against this background, the execution of the project which is a life-saver for the people of Tamilnadu from the point of view of supply of drinking water to them besides being an irrigation project for the Rayalaseema districts of Andhra Pradesh, is one to be executed expeditiously and without any impedements.

8. I take this opportunity to assure you once again that Andhra Pradesh will never look to utilisation of more water than what is entitled to under the Award of the Krishna Water Disputes Tribunal upto 2000 AD and beyond.

9. Clearance from environmental forest angle was given by Government of India during September and October 1988 respectively, which also indicates the validity of our case in taking up this project.

10. I and Tamilnadu Chief Minister are anxious to expedite completion of this scheme. I would be glad to furnish any further information or clarifications in regard

to this Project in case you have any further reservations. I I am also willing to have further discussions with you, the Chief Minister for Maharashtra and the Union Government in case you Feel such a discussion is necessary.

11. I hope to hear from you soon in this regard.

With best regards,

Yours sincerely,

(M. CHANNA REDDY)

Shri Veerendra Patil,
Chief Minister,
Government of Karnataka,
BANGALORE.

(The Hon'ble Members from the Treasury Benches were thumping the desks)

## సభాకార్యక్రమము

Mr. Deputy Speaker:- What about the second item under 304?

Sri D.K. Samarsimha Reddy:- Sir, about the second item under 304 I have got one submission to make. This pertains to four Departments viz., Municipal, Housing, Marketing and Revenue. The matter has been with the supreme Court and some papers have been there. It is now 1.10 P.M. I appeal to the Hon'ble Members to take it up tomorrow because by this evening I will be getting some papers. I will be able to give the information to the House with regard to the subject. It is only in the best interests of the subject that I would appeal to the Hon'ble Members to take it up tomorrow.

Sri Ch. Vidyasagar Rao:- Okay.

శ్రీ కె· విద్యాధరరావు:- ఈ సామరస్యం మొదటినుంచి ఉంటే ఎంతో సంతోషించే వారం-పత్రికలలో మీ కాంప్రమైజ్ ఫార్ములా గురించి వచ్చింది - Cabinet has taken a decision unanimously and agreed to a compromise formula అని అన్నారు· మీ దగ్గర అన్ని రికార్డ్సు లేకపోతే వివరాలు లేకపోతే మీరు ఏ బేసిస్‌మీద కాంప్రమైజ్ చేయడానికి మీ క్యాబినేట్‌లో ఏక్సెప్ట్ చేశారు? You give us a clarification.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవాళ కొంత టైమ్ దీనికి డివోట్ చేయడం ఎందుకు? Let him get the further documents.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, మీరు అంటున్న మాట నిజమే - I am not denying it. కాని నేను అంటున్నది ఏమిటంటే - వారు క్యాబినెట్‌లో దీని విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నారు - Without having a recourse of the

necessary morals, how did the Cabinet unanimously approve a settlement? How did they patch up? Did they patch up with ulterior motives or not? అనే విషయం క్లారిఫయ్ చేయమనండి.

Sri D.K. Samarasimha Reddy:- Sir, it is common knowledge to everybody that whenever a matter comes before the Cabinet, the relevant papers will be placed before the Cabinet. That, nobody can deny. Under exceptional circumstances, there is something we have to say wherever it is appropriate. Now, these papers have been sent to Delhi. It is pertaining to four Departments. I am getting it by this evening. If you want me to have that insufficient information, I have no objection; but, after all, no heavens are going to fall down within hours. I do not find anything wrong in it.

Sri K. Vidyadhara Rao:- They have taken a decision; they have accepted the compromise.

Sri D.K. Samarasimha Reddy:- Is it an issue? It is not even 24 hours and it is hardly 20 hours time that will take.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు డెసిషన్ తీసుకున్నారా లేదా అనేది చెప్పండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- వివిధ డిపార్టుమెంటులనుంచి సమాచారం సేకరించాలని చెపుతున్నారు.

Sri D.K. Samarasimha Reddy:- I am not in the habit of asking for the postponement, Even this, I would not have asked. It is only in the best interests of the subject which they have raised and in the interests of the fair discussions alone, I have asked and nothing else.

Sri K. Vidyadhara Rao:- You have to come to our rescue. వారిని నిర్ణయం తీసుకున్నారా లేదా చెప్పమనండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ఫర్దర్ డిస్కషన్ వద్దు.

శ్రీ కె. విద్యాధరరావు:- యూనానిమస్ డెసిషన్ క్యాబినెట్‌లో చేశాము, లేదు - ఆ ఒక్క విషయం చెప్పమనండి.

Sri D.K. Samarasimha Reddy:- I am not supposed to reveal as to what all happened in the Cabinet. I am on the oath of secrecy. I am not supposed to reveal.

Sri K. Vidyadhara Rao:- Policy cannot be.....

Mr. Deputy Sepaker:- Finally, the decision will be made known to you.

శ్రీ కె. విద్యాధరరావు:- కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం గురించి హౌసుకు చెప్పక పోవడం ఏమిటి? అడిగినప్పుడు - What co-operation he expects from us? What sort of coordination or relationship he wants?

Sri D.K. Samarasimha Reddy:- I must break the oath of secrecy which I will not.

Sri K. Vidyadhara Rao:- If the Hon'ble Minister is not aware what is secrecy, I cannot help. I am asking on a policy decision. Has this Government taken a decision on the policy?

Mr. Deputy Speaker:- Tomorrow only we are going to have it.

Sri K. Vidyadhara Rao:- Since the Government has not answered, please get rid of it, I have no objection.

Sri P. Ashoka Gajapathi Raju:- My submission to the Chair is this. Now, nobody is asking for discussions in the Cabinet. I also happened to be, once upon a time, a Cabinet Minister. If the Cabinet takes a decision, it becomes the Government's decision. The Government has a duty to let this House know as to what decision has been taken. If this thing is not done, then this House will always be misled.

Mr. Deputy Speaker:- Final decisions have to be placed

Sri P. Ashoka Gajapathi Raju:- Otherwise, the whole process of democracy is meaningless.

శ్రీ కె. విద్యాధరరావు:- మేము అదే అడుగుతున్నాము - మౌనం అంగీకార సూచన అన్నారు. వారు బయట పెట్టడానికి భయపడుతుంటే....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎవరూ భయపడటంలేదు - భయపడే అవసరం లేదు. At the outset, I made it abundantly clear to them that it is only in the best interests of the discussions. Already it is 1.15; I want it to be closed.

శ్రీ డి. శివరామరాజు:- వితవుట్ రికార్డ్స్ డెసిషన్ తీసుకున్నారా?

Sri D.K. Samarasimha Reddy:- I am unable to understand. I made it very clear it is the common knowledge when a decision is taken by the Cabinet, Cabinet will have the full information with it. I do not require further reiteration on the subject. What I said was that later most of the papers have been sent to Delhi.

Mr. Deputy Speaker:- We shall go to the discussion on the Home Demand. రజబలీగారు మాట్లాడుతారు.

1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

1. అభ్యర్థన నెం. XII - పోలీసు పరిపాలన
2. అభ్యర్థన నెం. XIII - జైళ్ళ పరిపాలన
3. అభ్యర్థన నెం. XVI - అగ్నిమాపక సేవలు
4. అభ్యర్థన నెం. XIV - స్టేషనరీ, ముద్రణ శాఖ

5. అభ్యర్థన నెం. X – ట్రెజరీ లెక్కల మరియు ఇతరకోశ సంబంధ సేవలు
6. అభ్యర్థన నెం XVII – పింఛనులు
7. అభ్యర్థన నెం. L – ప్రభుత్వోద్యోగులకు రుణములు మరియు ఇతర వివిధ రుణములు
8. అభ్యర్థన నెం. III – న్యాయపాలనపై చర్చ

1.20 మ. శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా, యివి రూ. 241 కోట్లు మించిన పద్దులు. దీనిలో వివిధ రకాలైన పద్దులు ఉన్నాయి. నిర్దేశిక నిర్వహణలు, విద్యా శిక్షణ, నేర పరిశోధన, నిఘా, ప్రత్యేక పోలీసు, రాష్ట్ర ప్రధాన కార్యస్థానం, జిల్లా పోలీసు, గ్రామ పోలీసు, రైల్వే పోలీసు, హార్బర్ పోలీసు, పోలీసు సిబ్బంది సంక్షేమం, పోలీసు దళం, ఆధునీకరణ, న్యాయ విజ్ఞాన శాస్త్రం, యితర వ్యయాలు అదే రకంగా పోలీసు గృహ నిర్మాణం, రుణాలు, శాంతిభద్రతలు యివన్నీ పేర్కొన్నారు. నేను యీ పద్దులపైన మాట్లాడేటప్పుడు నేను యిచ్చే వివరణలు ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న పార్టీకి కొంతకోపం రావచ్చును. నా విమర్శను సద్విమర్శగా స్వీకరించి గుణపాఠంగా నేర్చుకోవాలనే కాని అంతకన్నా వేరే కాదు. అయితే బాహు బలాన్ని చూపించుకోవడానికి నాకు శక్తి లేదు. శక్తి ఉన్న వారు బాహుబలాన్ని ప్రదర్శించుకుంటున్నారు. ఇదే కాంపోజిట్ హైదరాబాదు స్టేటు అసెంబ్లీలో ఒకప్పుడు మా కమ్యూనిస్టుపార్టీకూడా 40, 50 స్థానాలు ఉన్నప్పుడు మేము కూడా మిమ్ములను నిలబెట్టి అడిగి సమాధానాలు చెప్పించుకున్నవి కూడా ఉన్నాయి. మాకు తెలుసు. ఇప్పుడు యేదో కొద్దిమంది కదా, లిమిటెడ్‌గా ఉన్నటువంటి వారి విమర్శలను మనము చూసి చూడనట్లు చూద్దాము అనే పద్ధతి యిది ప్రజాస్వామ్యానికి యే రకంగాను ఉపకరించే విషయం కాదు. అందువల్ల యిప్పుడు మీరు పెట్టిన యీ రూ. 241 కోట్లు ప్రజలకు – ప్రజలు మీకు ఎలక్షన్‌లో ఓట్లు వేశారు. ప్రజాస్వామ్యంలో గెలిచిన పార్టీ యింతకు ముందు స్ట్రగుల్‌చేసినవి అన్నీ కూడా ఆ ఎలక్షన్ లెక్కలలో ఎకౌంట్ చూస్తే అయిపోతుంది. తర్వాత మీరు వేశారు, వారు వేశారు అనే మాటలకు తావు యివ్వకూడదు. ఎలక్షన్ కూడా అయిపోయింది. కుర్చీలో మిమ్ములను కూర్చోపెట్టినారు. మీరు పరిపాలన చేస్తున్నారు. ఈ దండకం అంతా ప్రీవియస్ ప్రభుత్వం మీద నేను చదవవలసిన అవసరం లేదు అనుకుంటున్నాను. ప్రజలు నా కన్నా ముందే పరిష్కారం చేసినారు. ఎవరు యెక్కడ కూర్చోవాలో, ఎవరు అపోజిషన్‌లో కూర్చోవాలో, యెవరు పవర్‌లో ఉండాలో ప్రజలే నిర్ణయం చేసినారు. పవర్‌లో ఉన్న వారు యీ 6 కోట్ల ప్రజానీకం ధన మాన ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత మీమీద ఉంది. శాంతిభద్రతల విషయంలో చాలామంది చెప్పినారు. నేను కొన్ని విషయాలు మనవిచేస్తాను. ఈ రాష్ట్రంలో యెన్నికలు జరిగినప్పుడు శాంతి భద్రతలకు విఘాతం కల్గిందనేది మనకు తెలుసు. 30 మంది చనిపోవడం, 500 పోలింగు బూతులలో రీపోలింగు జరగడం మజిల్ పవర్స శక్తి నిరూపించు సమయం జరిగింది. ఆనాడు పోలీసులు కళ్లు అప్పగించి చూసినారు. ఇది మనము గమనించాలి. మన స్టేటుకు ఉన్న మంచిపేరు మట్టిలో కలిసిపోయింది. 30 మంది చనిపోవడం చిన్న విషయం కాదు. 500 బూతులలో రీపోలింగు జరపడం చిన్న విషయం కాదు. ఏదో మీ మాటలతో చేతులు దులుపేసుకున్నారు. మాటలకు, చేతలకు తేడా ఉంది. 1980లో రాష్ట్రంలో ఉద్రేక పరిస్థితులు నెలకొని ఉన్నప్పటికీ శాంతిభద్రతలు పరిస్థితి మొత్తం మీద ప్రశాంతంగా ఉంది. 1989 నవంబరులో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు జరిగిన సార్వత్రిక యెన్నికలలో

కొన్ని హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నప్పటి ప్రశాంతంగా ముగిసిపోయింది. మీరు ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం ఉండేది. మీరు యిచ్చిన వివరణలోనే చెప్పినారు. 30 మంది చనిపోయారని, 500 పోలింగు బూతులలో రిపోలింగ్ అయిందని. ఇది మీరు సెల్ఫ్ కాంట్రాడిక్టరీ విషయాన్ని చెప్పి మమ్ములను నమ్మమంటే నమ్మడం చాలా కష్టం. అదేవిధంగా హత్యలు విషయంలో కూడా చూసినాము. ప్రీవియస్ వారు చేసినారని నన్ను యింటర్‌ఫియర్ కానివ్వకండి. ప్రీవియస్ చుక్కా అయిపోయింది. లెక్కలు అయిపోయినాయి యీ ఎన్నికలతో. మీరు అధికారంలోకి వచ్చిన యీ షార్ట్ పీరియడ్‌లో జరిగిన విషయాలకు వస్తాను. దీనికి వచ్చినప్పుడు యీ రాష్ట్రంలో 13 రకాలయిన దొంగ తనాలు, నేరాలు జరుగుతూ వచ్చినాయి. హత్యలు, బందిపోటు దొంగతనాలు, కన్నం దొంగతనాలు, పశువులు దొంగతనాలు, దొమ్మీలు, వ్యక్తుల అపహరణ, మానభంగాలు, నమ్మకద్రోహం, మోసాలు, దొంగనోట్ల కేసులు, గాయపరచిన కేసులు, ఐ.పి.సి. కేసు వగైరా అన్ని అన్ని కేటగిరీల క్రైమ్స్ 13 ఉన్నాయి. మీరు యీ కొద్ది కాలంలోనే మీరు యిచ్చిన డేటాను బట్టి చూస్తే యిది మిమ్ములను అడగవలసింది. మీకు బొట్టుపెట్టి శుభ్రంగా అడగవలసిన పాయింట్స్ ఉన్నాయని చెబుతున్నాను. అందువల్ల యీ హత్యలు యెట్లా జరుగుతూ వచ్చినాయి, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించినందువల్ల ఆందోళన కల్గుతున్న పరిస్థితులను కొన్ని మనవి చేయాలి. శాంతిభద్రతలు చేతులు జారిపోయినాయి. మన చేతిలో లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పిందని సామాన్య ప్రజలు భయాందోళనతో ఉన్నారు. ఇది చిన్నవిషయం కాదు. మేము ఒక పార్టీని నిందించి, విమర్శించి యేదో చేస్తే మాకు ఒరికేది యేమీ లేదు. శాంతిభద్రతలు సమకూర్చడానికి మీరు నేర్చుకోవలసినది చాలా ఉంది. ఒక మార్చి నెలలోనే దోపిడీలు, రాజకీయ దాడులు, కిడ్‌నేప్‌లు చాలా కొనసాగినాయి. ఇది ముఖ్యంగా కృష్ణాజిల్లా ఉయ్యూరులో, గుంటూరులో అనేక హింసాయుతమైన సంఘటనలు జరిగినాయి. విచక్షణారహితంగా కాల్పులు జరిపినారు. ఈ కాల్పులలో అమాయకులైన ప్రజలు మరణించినారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన సంఘటన యావత్తు రాష్ట్రాన్నే కుదిపివేసింది. హైదరాబాదు నగరంలో ఒక స్టేటుబ్యాంకు, అదిలాబాదు జిల్లా వేములవాడలో ఒక బ్యాంకు, యిదే జిల్లాలో గ్రామీణ బ్యాంకులో దోపిడీ జరిగింది. ఎందుకు జరిగింది, ఎవరు చేశారు, అనే ఆచూకీకి వెళ్ళాలంటే సమయంలేదు. గుంటూరు జిల్లాలో యిద్దరు మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులను, ఒంగోలులో పేర్ని కృష్ణమూర్తి అనే గ్రామ సర్పంచ్‌ను హత్య చేయడం జరిగింది. నాలుగు చోట్ల బాంబులు వేశారు. విజయవాడలో పట్టపగలు హత్యలు చేశారు. ఈ రోజే సుధాకర్ అనే వ్యక్తి విషయం తెలిసినది. అతి దారుణంగా చంపాక అది హత్య కాదంటారా? కృష్ణ, గుంటూరు జిల్లాల పరిసర ప్రాంతాలలో అతిదారుణంగా హత్యలు జరుగుతున్నాయి. పోలీసులు ఎక్కడ ఉన్నారు. ఏమి చేస్తున్నారు. ఉయ్యూరులో ఒకాయనను కిడ్నాప్‌చేసి, తలకాయ నరికి పట్టుకుని వెళ్ళి పోయారు. 30కి పైగా జరిగాయి. 17 కిడ్నాప్‌లు, 5 పోలీసు కాల్పులు, 5 బస్ దోపిడీలు. 15 రాజకీయ హత్యలు. నిన్న మొన్న 20 రాజకీయ హత్యలు చూస్తూ ఉంటే అందుకు ఏడవాలో, లేక నవ్వాలో తెలియడంలేదు. ఏ రకంగా విచక్షణారహితంగా సమయాన్ని యిక్కడ ఖర్చు పెడుతున్నాము అనే విషయాన్ని మనం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. ఏడు జిల్లాలలో పోటీ ప్రభుత్వాలు నిర్వహించబడుతున్నాయి. పేరలేల్ గవర్నమెంట్లు ఉన్నాయి. రెండు జిల్లాలను

అదనంగా చేర్చవచ్చు. మెదక్‌జిల్లాలో వి.డి.ఎస్.యు. వారికి అన్నముపెడితే యింకొకపార్టీ వారు వచ్చి వీరి కాళ్ళుచేతులు వేరుచేస్తే పోలీసులు మాట్లాడడం లేదు. దానిలో అంతరార్థం ఏమిటి? ఎందుకని ఈ రకంగా జరుగుతున్నది. మీరు సమాధానం చెప్పాలి. మీకు ఎందుకు భయంలేదు. ప్రజలకు ఎందుకు భయం ఉంటుంది? కాబట్టి ఈ ప్రభుత్వము ఈ విషయం చెప్పవలసిన అవసరం ఉందని నొక్కి చెబుతున్నాను. యిదే రకంగా కాంగ్రెసు ప్రభుత్వం పూర్తిగా శాంతిభద్రతలు కాపాడలేక పోయిందని విఫలమైందని మనవి చేస్తున్నాను. దీని విషయంలో ఉన్నతస్థాయిలో చర్చలు జరపాలి. అది ఏదో ప్రభుత్వ డి.యస్.పి.గారితో నడుములు విరిగిన వారితో ఆలోచన చేస్తు కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదలేరు. శాంతి భద్రతలు కాపాడడములో ఉన్నతస్థాయి చర్చలు జరపాలి. రాష్ట్రములో శాంతిభద్రతలు లేకుండాపోయాయనే విషయాన్ని నేను మనవిచేస్తున్నాను. కాంగ్రెసు–ఐ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత కాంగ్రెసు అనుయాయులు రాజకీయ ప్రత్యర్థులపైన దాడులకు, గృహదహనాలకు, హత్యలకు పూనుకుంటున్నారు. ఆ మాట అంటే మీరు తప్పు పట్టవచ్చు. వారు కూడా చేశారని మీరు మాకు చెప్పవచ్చు. ఎన్నికలతో అక్కడ ఫుల్‌స్టాప్ అయినది. కొత్త రంగప్రవేశము జరిగింది. రంగ ప్రవేశములో మాట్లాడాలి. యిటీవల విషయాలలోకి మీరు వెళ్ళదామంటే మీరు అక్కడ లేరు–యిక్కడ ఉన్నారు. అదిలాబాదు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి కామ్రేడ్ బద్దం రంగారెడ్డిని హత్య చేశారు. కర్నూలు జిల్లా సి.పి.ఐ. కార్యకర్త మద్దిరెడ్డిని మహబూబునగరు జిల్లా కల్వకుర్తి సి.పి.ఐ. కామ్రేడ్ బుడ్డన్నను హత్య చేశారు. జరిగింది ఏమిటి? నాలుగు హత్యలు ఎందుకు జరిగినవి? ముఖ్యంగా హత్యలు ఎందుకు జరిగినవనే విషయాన్ని ప్రేరేపించినవారు ఎవరు, దాన్ జాడ, దాని ఆచూకి తీసుకోవడంలో పోలీసు ఫెయిల్యూర్ అయినది. నల్లగొండ జిల్లా శివన్నగూడెం స్థానిక సి.పి.ఐ. సభ్యుడు కామ్రేడ్ యాదగిరి రెడ్డిని దారుణంగా హత్యచేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎన్నికలలో ఎ.యస్.యఫ్. గెలిచినందుకు కక్షతో విద్యార్థులపై దాడులు చేశారు. తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ హాస్టలు విద్యార్థులపై యూనియన్ గెలిచినందుకు వారిని చంపడానికి నీళ్ళలో విషము కలిపారు. హుస్నాబాదు హత్యపై నిరసనగా ఆందోళన చేస్తున్న ప్రజలపై పోలీసులు కాల్పులు జరిపి యిద్దరిని చంపి పారవేశారు. చిత్తూరు జిల్లాలో నగరిలో నాగమ్మ, శకుంతల, నటరాజన్ అనే వ్యక్తులను దారుణంగా కాల్చి చంపి పడేశారు. ఈ విషయం యిక్కడ అసెంబ్లీలో ప్రస్తావనకు వచ్చింది. వీరంతా హరిజనులే. గుంటూరు జిల్లాలో ఆత్మకూరులో అనంతపురం జిల్లాలో కుంటిమద్దిలో తెలుగుదేశానికి చెందిన బలహీన వర్గాలకు చెందినవారి యిండ్లు దగ్ధము చేశారు. అదే విధంగా నెల్లూరు జిల్లాలో జలదండిలో ఒక స్త్రీని, నల్లగొండ జిల్లాలో బడాయిగడ్డలో ముగ్గురు స్త్రీలను రాజకీయ కక్షలతో మానభంగాలు చేశారు. దేశం కోడై కూస్తున్నది. అదే రకంగా అవనిగడ్డలో టి.డి.పి.కి చెందిన లాయరును దారుణంగా హత్య చేశారు. అనంతపురం జిల్లా టి.డి.పి. అభ్యర్థిగా పోటీచేసిన శ్రీ నాగిరెడ్డిగారి ఆస్థిపాస్థులు ఒక పథకం ప్రకారం ధ్వంసం చేశారు. అదే రకంగా బుచ్చిబాబును సబ్ ఇన్‌స్పెక్టరు కొట్టాడు. గుంటూరు, విజయవాడ పరిసర ప్రాంతాలలో లోపల వెలుపల క్రిమినల్ శక్తుల చేతుల్లో హత్యలు కావింపబడు తున్నారు. ఈ క్రిమినల్ శక్తులను కాంగ్రెసు, టి.డి.పి.వారు దూరము చేయకపోతే దాడులుచేసి మేము ఏదో పాముకుందామనకుంటే చివరకు మిగిలేది బొచ్చె. ఆ బొచ్చెలో ఏమీ ఉండదు. అది ఫకీరు చిప్ప. భౌతికదాడులు పథకం ప్రకారం చేయించడానికి

పూనుకున్నా సర్వనాశనము కాని పొలిటికల్‌గా మీరు ఏమీ లాభపడలేరనే విషయాన్ని నేను యీ సభముఖంగా తెలియచేస్తున్నాను. అదే రకంగా ఈ విషయాలలో కాంగ్రెసుపై బాధ్యత ఉంది. యింకా మీరు నాలుగు సంవత్సరాల అయిదు మాసాలు పని చేయవలసిన అవసరం ఉంది. గవర్నమెంటుకు యిది పెద్దగా పరీక్షా సమయం. దక్షణాదిన ఆంధ్రప్రదేశ్ క్వశ్చన్ మార్కుగా ఉంది. కాంగ్రెసును ఎక్కువగా నివారించవలసిన బాధ్యత మీపైన ఉందని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు ఆదర్శప్రాయంగా ఉండాలని శాంతి భద్రతలు వైఫల్యము చెందకుండా ఉంటే దానిని ఆదర్శంగా ఒప్పుకుని కేంద్రప్రభుత్వములో మరల పాత వైభవాన్ని చూడడానికి వీలు ఉంటుంది. లేకపోతే బొప్పె, ఆ బొప్పెలో మూడు చెక్కలు, అంతకన్నా ఏమి మిగులుతుంది? దారిదోపిడీలు, దొంగతనాలు, హత్యలు, వరకట్న చావులు అధికంగా ఉన్నాయి. వీటి గురించి మొన్న జరిగిన స్త్రీలమీద అత్యాచారాలు అనే విషయంమీద అసెంబ్లీలో జరిగిన చర్చలో వారు మాట్లాడినారు. అందులో గుణపాఠము ఏమిటో మన అందరికి తెలుసు. వారి విమర్శలు, ఉపన్యాసాలు నేను మొదటి నుంచీ వింటూనే ఉన్నాను. శాసనసభ్యులే కాదు, ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ముఖ్య మంత్రులతో సహా వరకట్నం యివ్వకుండా పెళ్లిళ్లు చేయడంలేదు. ప్రోత్సాహము ఎక్కడ జరుగుతున్నది? దాని గురించి తగ్గించడానికి, వరకట్న చావులు నష్టాలు గాని, దానిలో చనిపోయిన వారిని కాపాడడానికి గాని అదర్శమైన పాత్ర మనము తీసుకోవడంలేదనే విషయాన్ని సోదరీమణులు చెప్పడం జరిగింది. యిది చురుకుగా స్వీకరించిందో లేదో ప్రభుత్వం నాకు తెలియదు గాని – ఎట్లాగు పరిష్కరించాలి, మార్గాలు ఏమిటి? వరకట్న చావులు నుంచి ఎట్లాగు రక్షించాలి అనే దాని గురించి రెండు మాటలు చెప్పవచ్చు. మంత్రిగారు అది ఏమీ లేకుండా రెండు మూడు మాటలతో పరిష్కారం చేశారు. వరకట్న చావులు గురించి ఏమీ పరిష్కార మార్గాలు చెప్పలేదు. ఖమ్మం జిల్లాలో రాజకీయ ప్రత్యర్థులైన సి.పి.ఐ. కార్యకర్తలను నకిలీ నక్సలైట్లు హత్య చేయాలని చూశారు. వారు సంచరించుతూ ఉంటే నకిలీ నక్సలైట్లను అశ్వాపురం మండలం కృష్ణసాగరం రోడ్డులో మారణాయుధాలతో ఆ గాంగును పోలీసులు పట్టుకున్నారు. పట్టుకొని, వారిపైన ఏ రకమైన చర్యలు తీసుకొంటున్నారో తెలియదు. కానీ పత్రికలు కోడయి కూశాయి.

అదేవిధంగా నగరములో బాహాటంగా మట్కా జూదాలు జరుగుచున్నట్లు ఇదివరకే దండకం చెప్పారు. విజయవాడ, గుంటూరు పట్టణాలలో శాంతిభద్రతలు కాపాడలేని పరిస్థితి ఏమిటంటే, అక్కడ విచ్చలవిడిగా ఈ మట్కా జూదం – ఇవి లేకుండా, దొంగ నోట్ల వ్యాపారంలేకుండాపోతే పోలీసులకు ఆదాయంలేదు. లంచాలు వాటివి తీసుకొని బ్రతకడం జరుగుచున్నది. మొత్తం పోలీసువారి నడుము విరగగొట్టి, నైరాశ్యంపాలుచేసి, ఏమి చేయలేని శుంఠలుగా తయారు చేశారు. ఈ చెడ్డ సాంప్రదాయాలు వారిలో వచ్చిన తరువాతనే, పోలీసు మెకానిజం వారిని కంప్లీట్‌గా అదుపుఆజ్ఞలో ఉంచలేని దుర్దశలో పడ్డది. చెన్నారెడ్డిగారి హయాంలో ఇప్పటికే జక్కం మల్లేష్, గోదావరి ఖని, శ్రీనివాసరావు, చేపురుపల్లి, ఉప్పలపాటి చంద్ర, ఉస్మానాబాదు పోలీసు కాల్పులో వేళ్ళు చంపబడ్డారు. కొందరు చట్టానికి దొరకకుండా – చింతలపూడి సమీపంలో హరిజన వ్యవసాయ కూలీ, కొండా రాములు అనే 20 సంవత్సరాల కుర్రాణ్ణి కిడ్నాప్ చేశారు. అతనికోసము పోలీసు స్టేషన్ చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగినా అమాకి దొరకలేదు. బెల్లంపల్లిలో

పాలంపల్లి సారయ్య, ఫల్గుణ అనే ఇరువురు బొగ్గుగనుల కార్మికులను పోలీసులు కిడ్నాప్‌చేసి చంపారు. పోలీసులు కూడా కిడ్నాప్ చేస్తున్నారు. పార్టీలవారేకాదు. ఖమ్మం పట్టణంలో మయూర్ సెంటరులోగల ఒక మెడికల్‌షాపులో మందులు కొనేవారిపైన విచక్షణా రహితంగా బొమ్మ వెంకన్న, ఏడుకొండలు అనేవారిని బాగా చితుకకొట్టారు. పశుబలాన్ని ఉపయోగించారు. అదేవిధంగా అక్కడున్న బుచ్చిబాబును, కొట్టినారు. ఒక చిన్న విషయం. ఇప్పుడే ఖమ్మం జిల్లాలో వెంకటాపురం చాలా దూరంలో వుంది. అది భద్రాచలం డివిజన్‌లో వుంది. అక్కడ లా గ్రాడ్యుయేషన్ చేస్తున్న శ్రీనివాసరెడ్డి వున్నారు. అక్కడ రామబ్రహ్మం అనే ఒక కిరాతకుడు సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా వున్నారు. అతను ఆ కుర్రాణ్ణి తీసుకొనిపోయి ఎంతో నానా చిత్రహింసలుచేసి కొట్టారు. కారణాలు ఏమీ లేవు. నేను దానిమీద 304 క్రింద ఇచ్చాను. తమరు అడ్మిట్ చేయలేదు. ఇట్లాంటివి మీరు వచ్చిన తరువాతనే ఇవి జరుగుచున్నాయి. వెంకటాపురం అక్కడ కమ్యూనికేషన్ సౌకర్యములేదు. ఎవరూ అందుబాటులో లేని పరిస్థితి వుంది. ఎవరు ఏ పార్టీ నాయకుడు వచ్చినా వాళ్లనందరిని ఈ విధంగా తంతానని అంటున్నాడు. ఇటీవల అతను సస్పెండ్ అయ్యాడు, అనేక దుర్గుణాలతో అతను ఉద్యోగము నుండి పోయినవారు. ఈ రకమైన దానిలో పడ్డాడు. ఈ రాష్ట్రములో నేరాలు సంఖ్య పెరుగుతున్నది. గత మూడు సంవత్సరాల నుండి నేరాల సంఖ్య గణనీయంగా పెరిగింది. 1981 నుండి 1771 హత్యలు జరిగితే, 1988లో 1981 హత్యలు జరిగాయి. 1989లో 2,231 హత్యలు నమోదయ్యాయని మీ లెక్కలే తెలుపుతున్నాయి. దీనికి పరిష్కారమార్గం చెప్పండి. ఇది మరింత పెరగకుండా, ఏ విధంగా కర్బ్ చేస్తారు? పోలీసు అధికారులను మంచి వారిని అదుపులోకి తీసుకోండి. మంచివారిని పెట్టుకుంటే, శాంతిభద్రతలు ఎట్లా కాపాడాలో సులభతరం అవుతుంది. వారికి అన్నీ తెలుసు. న్యాయపరిపాలన, న్యాయ పరిపాలన అని చెబుతూ వున్నాము. నాకొకటి దృష్టికి వచ్చింది. గోపి శేషయ్య అనే కుర్రాడు 15 సంవత్సరాల వయస్సు. ఒక హత్య కేసులో అతన్ని ఇన్వాల్వు చేశారు. జడ్జిగారు 15 సంవత్సరాలు అయినప్పటికీ అన్ని రికార్డ్సు ప్రొడ్యూస్ చేసినప్పటికీ, ఆయనకు శిక్ష విధించిన తరువాత, అతన్ని స్కూలుకు పంపే బదులు, సెంట్రల్ జైలుకు పంపించినందువల్ల, శాశ్వతంగా – ఇది ఖమ్మం జడ్జి చేసినటువంటి పని. శాశ్వతంగా ఆ పిల్లవాడి భవిష్యత్తే సర్వనాశనం అయిపోయింది. న్యాయ స్థానాలలో ఎప్పుడయినా పిల్లలు నేరస్తులయి వచ్చినప్పుడు, వాళ్ళు భావితరాల వాళ్ళు, కాన్సు, కూస్సు, – ఎన్‌లైట్ – వాళ్లకు బుద్ధి జ్ఞానము వచ్చిన తరువాత, బయటికి వచ్చిన తరువాత, అట్లాంటి అపరాధాలు చేయకుండా వుండడానికి మినహాయించడానికి బదులు, ఈ యొక్క తప్పుడు కేసుగా నమోదు చేసినందువల్ల, అతనికి వచ్చిన నష్టము అపారము. 4-5 సంవత్సరాల నుండి జైలులో మగ్గుతున్నాడు. పెరోల్ విషయంలో చాలామంది ముఖ్యమంత్రులు ఈ యొక్క శాఖను చూచారు. పెరోల్ విషయంలో చూశారు. ఆ విషయంలో స్వంత పార్టీవారికి ఒక రకంగా, పరపార్టీవారికి మరొకరకంగా పెరోల్ ఇస్తున్నారు. ఇది మాత్రం సమర్థనీయం కాదు. పెరోల్‌ను సరళం చేయాలి. గతములో మన స్టేట్ గవర్నమెంటు సరళంగానే వుంది. కాంగ్రెసు రెజీంలో కూడా సరళమే చేసింది. ఇక్కడ ఎందుకో 'మా వాళ్ళు, మంది వాళ్ళు' అని పెట్టుకొంటున్నారు. ఆ విధంగా అయితే న్యాయం ఎవరికీ చేయలేరు. పెరోల్ ఇవ్వలేరు. అందువల్ల దాన్ని సరళం చేయండి. ఎవరయినా జెన్యూన్‌గా ఒక శాసనసభ్యుడు అట్లాంటివాటి మీద సంతకంచేసి, మేముందు పెడితే వెంటనే 15రోజులలోనో, 20 రోజులలోనో ఎలాటి లిటిగేషన్ లేకుండా

స్క్రుటినీ అవగానే వారికిచ్చిన తక్షణమే, వారు బయటకు వచ్చి, వారి కుటుంబాన్ని చూచుకొని, వారి ఆర్థిక పరిస్థితులను చూచుకొని, వారి పిల్లాజెల్లను చూచుకొని, మరల జైలులోపల వెళ్ళే అవకాశం కలిగించాలి. అది ఇప్పుడు జరగడంలేదు. దాన్ని సెటిల్మెంట్ చేయాలి. లైఫ్ కన్విక్ట్స్ మన రాష్ట్రములో చాలా మంది వున్నారు. వాళ్ళందరికి అప్పుడప్పుడు మహాత్మాగాంధీగారి జయంతి నాడో, నెహ్రూ జయంతి నాడో లేదా రాష్ట్రావతరణ సందర్భములలోనో వారికి క్షమా భిక్ష పెట్టేవారు. దాన్ని 2–3 సార్లు మనం అట్లా న్యాయం కల్పించడం జరిగింది. ఇప్పుడు దాన్ని మరచి పోయారు. దానివల్ల అనేకమంది ఖైదీలు మదనపడి పోతున్నారు. 7–8 సంవత్సరాలు చేసినవారున్నారు.

ఈ మధ్య మన పోలీసుశాఖ మంత్రిగారు, మా రాష్ట్రపార్టీ కార్యదర్శిగారు వ్రాసిన లేఖ వచ్చిందా అంటే రాజేశ్వరరావుగారి లేఖ వచ్చిందని అన్నారు. దానికి సమాధానము నా దగ్గర ఒక ఆధారం వుంది. వారు హోం డిపార్టుమెంటు చూసుకుండేవారు. గిరిప్రసాద రావుగారి నుండి తీసుకున్న లేఖకు ఎక్నాలెడ్జిమెంట్ వుంది. అందువల్ల, ఈ విషయంలో ఈ ఖైదీలకు క్షమా భిక్ష పెట్టకపోయినా, కనీసం బోర్డును డే టు డే ఫంక్షన్ చేయించి, 433 సెక్షన్‌నీ కేంద్రమువారు, దీని విషయంలో పరిపాలన చేయవలసిన హక్కు, అధికారాలు మాకు లేవని, రాష్ట్ర ప్రభుత్వానికే వుందని, కనుక రాష్ట్ర ప్రభుత్వమే దానిమీద ఆలోచన చేయవచ్చునని అన్నారు. 6–7 సంవత్సరాలు చేస్తే, 14 సంవత్సరాలు చేయకుండా బయటికి వచ్చే అవకాశం వుంది. ఇది స్టేట్‌గవర్నమెంటు యొక్క పర్వ్యూలోనే వుంది. దీన్ని పరిశీలనచేసి, ఇప్పుడయినా ఆ ఖైదీలను 7 సంవత్సరములు తరువాత, బయటికి పంపించ డానికి అవకాశం ఇప్పించడం ఎంతయినా అవసరం ఎక్కడయినా వృత్తిగా పెట్టుకొని హత్యలు చేసే వారిని చూడక్కరలేదు. ఇనెవిటబుల్‌గా జరిగిపోయిన కేసులలో అట్లాంటి ఖైదీలలో చేయాలి.

జైలులో వున్న ఖైదీలపొట్ట కొడుతున్నారు. వాళ్ళకు జైల్ మ్యాన్యువల్ ప్రకారం తిండి పెట్టడంలేదు. నేను 3–4 జైళ్ళకు అప్పుడప్పుడు వెళ్ళుతూ వుంటాను. నాకు జైలు పరిచయాలు వున్నాయి. నేను 5 సంవత్సరాలు జైలులో వున్నారు ఖైదీల పేరు చెప్పుకొని, తిండి తినేవారు. వారికిచ్చే పప్పులు, నూనెలు, వారికిచ్చే తిండిపదార్థాలు జైలు అధికారులు, సిబ్బంది కొట్టుకొని తింటున్నారు. అక్కడ జరుగుచున్న అధికార దుర్వినియోగం, అవినీతిని అరికట్టి, ఖైదీలకిచ్చే నిత్యనైవేద్యము వారికి చిక్కేట్లు చూడాలి. స్థానిక ఎం.ఎల్.ఎ.లను పెట్టాలి; తనిఖీ చేయుటకు, నిఘా సంఘాలను పెట్టాలి. అవసరమయితే జైలు సూపరిన్‌టెండెంటుతో మాట్లాడి, సీనియర్ ఖైదీలతో మాట్లాడి, ఖైదీల వార్డన్స్‌తో మాట్లాడి, వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకొని, వాటిని పరిష్కరించే అవకాశం ఆ లోకల్ ఎం.ఎల్.ఎ.లకు గాని, నిఘా విభాగానికి గాని కల్పించాలి. జీవిత ఖైదీల విడుదలకు రాష్ట్రాలకు అధికారాలున్నాయని కేంద్ర హోంమంత్రి కార్యదర్శి అక్కడ నుండి ఉత్తరం వ్రాశారు. ఆ ఉత్తరాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం హోం డిపార్టుమెంటు కాస్త చదివి ఎన్‌లైట్‌చేసి, ఖైదీలకు అన్యాయం తలపెట్టకుండా చూడవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఈ విషయాలు ఎవరిమీదనో మేము పెట్టాలి అనే కోపముతో పెట్టేవి కావు. 1·50
ఇవి అన్ని వచ్చినవి కాబట్టి ఇవి సెటిల్మెంటు చేసి ప్రభుత్వాన్ని మంచిగా పరిపాలనచేసి, మంచి మ·

పరిపాలన ఇస్తున్నాము అనేటటువంటి గుర్తింపు ప్రజలలో రావడానికి వీలు ఉంది. ఈవేళ ఏ ఊరిలో చూసినా కూడ చాల గందరగోళముగా ఉంది. ఎక్కడ చూసిన కూడ మరి ప్రజలకు ఏమిటంటే ధన మాన ప్రాణాలకు రక్షణ ఇవ్వలేదు ఈ ప్రభుత్వం. ఈ అసెంబ్లీ అంతా చూస్తూ ఉంటే అధ్యక్షా, అసెంబ్లీగురించి ప్రజలు అనుకుంటున్నారు, ఈవేళ చిల్లర మల్లర తగాదాలతోటి కాలం గడుపుతున్నారు. నిర్దుష్టమైనటువంటి ఆలోచనలతో లేకపోతే అధ్యక్షా, ఈ దేశాన్ని వారు ఏమి బాగు చేస్తారు; ఇప్పుడు వీరి పని అయిపోయింది ఇప్పుడు వారి పని, ఇప్పుడు ఏమి చేస్తున్నారు అంటే అనవసరమైనటువంటి 24 డిమాండ్సుకు న్యాయం కలిగించి ఈవేళ రోశయ్యగారు చదివినటువంటి దండకము ఒకటి ఉంది. అవి ఒక 7, 8 ఉన్నాయి. ఈ మొత్తం 31 డిమాండ్సుతో మనం గిలెటిన్‌చేసి మీరు మానుండి నేర్చుకునే గుణపాఠము ఏమిటి? మీరు పరిష్కారం చేసేది ఏమిటి? దీనికోసం న్యాయానికి కాలహరణం జరుగుతున్నది. ఈ అన్ని విషయాలు కూడ చరిత్రలో మరచి పోకుండా, చెరిగి పోకుండా లిఖంచబడి ఉంటాయి. నేను చెప్పినటువంటి ఈ నాలుగు మాటలను తమరు చిత్తశుద్ధితో సానుభూతితో పరిశీలించి పరిష్కార మార్గం చెప్పవలసిందిగా నేను మీ ద్వారా మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, చిన్న ఎనౌన్సుమెంటు ఉన్నది. మామూలుగా గౌరవనీయులు అయినటువంటి సభ్యులు ఒకమాట చెప్పారు. సర్ ఈ గెలిటిన్ చేస్తే ఎట్లా అని మేము చాల ఆతృతతో కూడ ఉన్నాము. గెలిటిన్ అనేది ఫరవాలేదు అని ఎప్పుడూ నిర్లక్ష్యంగా లేము. గెలిటిన్ కాకూడదు అనే మేము మాకు చేతనైనంతవరకు విశ్వప్రయత్నం చేస్తున్నాము. ఆ సలహా అడ్డు వచ్చేవారికి ఎవరికైనాచెప్పి ఉంటే బాగుండేది. డిస్కషన్ కావాలి అని మేము అంటే మాకు సలహా చెబితే ఎట్లా?

అధ్యక్షా, గం. 4-30కి వరంగల్లు జిల్లా వారిది, 6-00 గంటలకు ప్రకాశం జిల్లా శాసనసభ్యులతో ముఖ్యమంత్రిగారు సమావేశము ఇక్కడ రూం నంబరు 1లో ఉన్నది. దానికి ఎవరికైనా ఇన్‌ఫర్మేషన్ లేకపోతే దయచేసి గుర్తుంచుకోండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నల్గొండ జిల్లా సమావేశము ఎప్పుడు?

శ్రీ కె. రోశయ్య:- డేటు తరువాత ఇన్‌ఫారమ్ చేస్తాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- సభను రేపు ఉదయం 8-30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1-52 p.m. to meet again at 8-30 a.m. on Tuesday, the 24th April, 1990)